RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..


4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 296 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జనవరి, 30, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


మహాకుంభమేళాలో

## భారీ విషాదం

తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత - మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన - భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం - అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు



ప్రయాగ్‌రాజ్,జనవరి29 : గత పక్షం రోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అప శృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు.

ఇస్రో వందో ప్రయోగం

## విజయవంతం..


నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

## జీఎస్ఎల్‌వీ-ఎస్15

- నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15) తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు. కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం....



పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్

## విడుదల..

ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు...

హైదరాబాద్, జనవరి,29, తెలంగాణ పత్రిక : తెలంగాణ లో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించను న్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.



- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

31 నుంచి పార్లమెంట్

## బడ్జెట్..

న్యూఢిల్లీ,జనవరి29: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిల పక్ష సమావేశం ఈ నెల 30న జరగ నుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభు త్వం అఖిలపక్ష సమావేశం నిర్వ హించనుంది. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశిం చి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగి స్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి..



మహాకుంభ్ దుర్ఘటనపై

ప్రధాని మోదీ

## దిగ్భ్రాంతి

- ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ తక్షణ స్పందన
- సహాయక చర్యలపై సిఎంతో ప్రధాని పలుమార్లు సమీక్ష
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా..

న్యూఢిల్లీ/ప్రయాగ్‌రాజ్,జనవరి29 : మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ము ఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోడీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయ క చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు.



ఆందోళన కలిగిస్తున్న..

## ట్రంప్ నిర్ణయాలు..!

ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల

వాషింగ్టన్,జనవరి29 : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా తీసుకు ంటున్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మె ంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉ ద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని ఆగిపోయిన వారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు.

నివాస ఆధారిత వైద్య సీట్ల కేటాయింపును కొట్టివేసిన

## సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత సీట్ల కేటాయింపును సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్14ని ఉల్లంఘించడమే నని తీర్పునిచ్చింది. భారతదేశ పౌరులుగా,నివాసితులుగా ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు మనకి ఉందని, అదేవిధంగా భారతదేశంలోని విద్యాసంస్థల్లో ఎక్కడైనా అడ్మిషన్‌ను ఎంచుకునే హక్కునురాజ్యాంగం కల్పించిందని జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సుదాన్షు ధౌలియా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "మనమంతా భారత దేశ నివాసులం. భారతదేశం ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. దేశంలో ఎక్కడైనావ్యాపారం,వృత్తిని నిర్వహించే హక్కుమనకు ఉంది " అని కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలను ఎంచుకునే హక్కుని కూడా రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారికి రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని కోర్టు అంగీకరించింది. వైద్యుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే నివాస ప్రాతిపదికన ఉన్నత స్థాయిలలో రిజర్వేషన్లు ఆర్టికల్ 14ని ఉల్లంఘించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. అయితే నేటి తీర్పు ఇప్పటికే మంజూరు చేసిన నివాస ఆధారిత రిజర్వేషన్లపై ప్రభావంచూపదని, అలాగేఈ కేటాయింపుల ఆధారంగా పిజి పూర్తి చేసిన విద్యార్థులు కూడా ప్రభావితం కారని కోర్టు పేర్కొంది.

## హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి మరో షాక్

హైదరాబాద్, జనవరి,29, తెలంగాణ పత్రిక : హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి మరో భారీ షాక్ తగిలింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుకుటుంబ సభ్యులకు సంబంధించిన స్థలాల క్రమబద్ధీకరణపై బుధవారం తెలంగాణ హైకోర్టు) లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. రఘువీరా రెడ్డి అనే వ్యక్తి ఈ పిల్ ను దాఖలు చేశారు. బంజారాహిల్స్ లోని ఎన్బీటీ నగర్లో ఉన్న విలువైన భూములను జీవో నెం.56 ద్వారా కేటాయించారని పిటిషనర్ తన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ కేసులో కేశవరావు కూతురు, జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీపీఏ హోల్డర్ కవిత, రెవెన్యూ అధికారులను ప్రతివాదులుగా చేర్చారు.వారికి కేటాయిస్తూజారీ చేసిన జీవోను రద్దు చేస్తూ,ఆ భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని పిటిషనర్ కోరారు.ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై



హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ విచారణ చేపట్టారు. అయితే కౌంటర్ దాఖలు చేయడానికి ప్రతివాదుల తరపున న్యాయవాదులు కొంత గడువు కోరారు. దీంతో తదుపరి విచారణను వచ్చేనెల 27కు వాయిదా వేసింది హైకోర్

## మండలి ఎన్నికలకు.. గులాబీ.. దూరం..?

హైదరాబాద్, జనవరి,29, తెలంగాణ పత్రిక : తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు మార్చిలో జరిగే అవకాశం ఉంది. బీజేపీ ఇప్పటికే అభ్యర్థుల్ని ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల కసరత్తు చేస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితిలో మాత్రం సందడి కనిపించడం లేదు. మూడు స్థానాల్లో ఒకటి ఉత్తర తెలంగాణలోని కీలక జిల్లాలు కలిపి ఉండే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం. మిగతా రెండు టీచర్స్ నియోజకవర్గాలు. ఒకప్పుడు అన్ని చోట్లా తిరుగులేని విజయాలు సాధించిన బీఆర్ఎస్ ఇప్పుడు పోటీకే ముందుకు రావడం లేదు.

# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి..

### పీఎం కూసుమ్ పథకం లో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి

### జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 29 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు మరియు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరు లో 7 మరియు బూర్గంపాడు లో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు.కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరా లో సమస్యలను గుర్తించి పది



రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెం లను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.హరితహారం లో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు మరియు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప, ముష్టి గింజలు, తంగేడు, మునగ, సుబాబులు, సిస్సు ,టకొమో మరియు మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

### టి జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)బుధవారం 29తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో టీజేయూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రెషియో ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు పొందిన మాన్యశ్రీ మందకృష్ణ

# మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ



**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 29** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ. అవార్డు పొందడం చాలా సంతోషకరమని 30 ఏళ్ల ప్రజా జీవితం -ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత..ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త...వికలాంగుల పెన్షన్ల ప్రదాత...వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై..తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై..ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగ గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు. తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే వేయి గొంతులు లక్ష డబ్బుల గుండె సప్పుడులుగా దళితుల ఆకాంక్షను దళితుల ఆవేదనను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తానని ఆగస్టు ఫస్ట్ తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిండు అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్న వర్గీకరణ చేయలేదని దళితుల ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దళితులు ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 7వ.తారీఖున హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వేల గొంతుల మహోత్తరమైన సాంస్కృతిక మహాసభకు ప్రతి ఒక్కరూ ఇంటికో డప్పు కొనుక్కొని లక్షలాదిగా తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కోగిల మల్లికార్జున్, యాస మహేష్, వేల్పుల మనోజ్, కోకిల ఆనంద్, గుద్దేటి చంటి , వేల్పుల బాబురావు, లేగల రవి,వంకాయల కృష్ణ అడ్డూరి నరసింహారావు, గుగ్గిళ్ళ కళ్యాణ్, చెన్నం వంశీ, అభి,తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ ఎల్లమ్మ తల్లి దీవెనలు

# గ్రామ ప్రజలందరిపై ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్

### ఉమ్మడి చెన్నాయపాలెం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ ఎల్లమ్మ వార్షికోత్సవం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నై పాలెం గ్రామంలో 13వ బొడ్రాయి ముత్యాలమ్మ ఎల్లమ్మ వార్షికోత్సవం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పండుగ సందర్భంలో మండల అధ్యక్షులు మంజు నాయక్ మాట్లాడుతూ ముత్యాలమ్మ ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. గ్రామంలోని మహిళలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తులసి రామ్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాలోతు ప్రేమ్ కుమార్ మాజీ సర్పంచులు భూక్య నాగు నాయక్ బానోతు నాగు నాయక్ మాలోతు నాగు నాయక్ భూక్య భరత్ సిరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బానోతు నాగు నాయక్ మాలోతు జ్యోతి శ్రీను నాయక్ భూక్య సీతా రవీందర్ నాయక్ పున్నా నాయక్ వీరన్న నాయక్ నాగేశ్వరరావు భూక్య లోకనాథం నాయక్ భూక్య గోవర్ధన్ నాయక్ కుక్కడపు హనుమాన్ సింగ్ భూక్య రాహుల్ నాయక్ మాలోతు చింటూ నాయక్ మాలోతు రవీందర్ నాయక్ మాలోతూ దశరథశంకర్ నాయక్ సక్రు నాయక్ మాంగు నాయక్ బానోతు లచ్చిరాం బాణోతు ఆలీ మలోతు భజ్జు రామచంద్రు యూత్ అధ్యక్షులు బానోతు సతీష్ నాయక్ స్వామి ఈశ్వర్ అభిరామ్ భూక్యా సత్యనారాయణ నంద తదితరులు పాల్గొన్నారు



## భారతరత్న కర్పూరి ఠాకూర్ శత జయంతి వేడుకలు

**కొత్తగూడెం ఆర్ సి జనవరి 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీసీ కార్యాలయంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న జన నాయక్ కర్పూరి ఠాకూర్ శతజయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు, తూముల సదానందం, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రాద్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్,మరియు కేటీపీఎస్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కొమరవెల్లి రవీందర్,నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు ఉబ్బనపల్లి కాశయ్య,నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్,వెంకన్న,ప్రసంగిస్తూ నాయి బ్రాహ్మణ కులంలో పుట్టిన ఆణిముత్యం బిహార్ రాష్ట్రంలోని సమస్తాపూర్ జిల్లాలో పుట్టిన కర్పూరి ఠాగూర్,మొదటగా ఎన్ఎస్యుఐ యూనియన్ లో పోరాటాలు సాగిస్తూ 1952లో ఎమ్మెల్యేగా గెలుపొంది,అనేక పోరాటాలు చేసి జైలు జీవితాలు విద్యా శాఖ మంత్రిగా ఉపముఖ్యమంత్రిగా ముఖ్యమంత్రిగా సేవలందించి, నిరాడంబర జీవితాన్ని గడిపి ప్రపంచానికి ఆదర్శవంతమైన నాయకుడిగా గుర్తింపు



తెచ్చుకున్నారని, అతను పేద ప్రజలకు అతి తక్కువ కాలంలో ఎక్కువ సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రిగా పేరుగాంచినారు, అని తెలియజేయడం జరిగింది , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మాధవరావు, గోరంట్ల వెంకటేశ్వర్లు, రమణ నాయకులు కురివెళ్ళదుర్గయ్య వెంకన్న,పాల్వంచ పట్టణ అధ్యక్షులు పుల్లారావు,మరియు కమిటీ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

## వేల గొంతులు లక్ష డప్పుకుల సభ విజయవంతం చేయండి

### తెలంగాణ జర్నలిస్టుల పోరం ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ



**కొత్తగూడెం ఆర్ సి జనవరి 29 (తెలంగాణ పత్రిక)**ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో నిర్వహిస్తున్నలక్ష డప్పులు-వెయ్యిల గొంతుల సభను విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ (మాదిగ జర్నలిస్టుల ఫోరం) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు కోరారు.బుధవారం కొత్తగూడెం టౌన్ ట్రాన్సిస్ గెస్ట్ హౌస్ లో కొత్తగూడెం నియోజకవర్గం సాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునందుకుని,గూడేల నుంచి కదిలే ప్రతి ఒక్కరు డప్పు చేతబట్టి కదలాలన్నారు.మాదిగ జాతి బిడ్డలు వేలాదిగా తరలి వచ్చి లక్ష డప్పులు-వెయ్యిల గొంతుల కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి గుణ సురేష్, ట్రెజరర్ వాసాల సంపత్, జిల్లా నాయకులు దాట్ల రవీందర్ ,ఇల్లందుల దుర్గయ్య, సాక్షి శేఖర్, ప్రతాప్ ,రాజ్ కుమార్ ,మురళి ,సురేందర్ , తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర నాయకులు, కొప్పుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన డాక్టర్ లక్ష్మీప్రసన్నకు సన్మానం..

**చిగురుమామిడి,జనవరి29(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ పల్లె దావఖాన డాక్టర్ కే లక్ష్మీప్రసన్నకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ విధుల్లో ప్రజల మన్ననలను పొందినప్పుడే తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కొండి సప్త ఋషి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, ఠాకూర్ దిలీప్ సింగ్, ఏఎన్ఎం రాణి,ఆశ వర్కర్లు సుంకే కల్పన, గొట్టే కవిత,పిల్లి స్వరూప, తదితరులు ఉన్నారు.



## పెద్దమ్మ గుడి వద్ద శివలింగ విగ్రహా ప్రతిష్ఠ

### సందర్భంగా నిర్మాణ పనులను పర్యవేక్షించిన రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జనవరి 29 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండల పరిధిలోని, జగన్నదపురంలోని ప్రసిద్ధి చెందిన కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మ గుడి) ప్రాంగణం లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయమందు శ్రీ శివలింగం జీవ ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవములను ఫిబ్రవరి 10వ తేదీన జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. బుధవారం పెద్దమ్మ తల్లిని



కొత్వాల దర్శించుకుని అనంతరం నిర్మాణంలో ఉన్న శివాలయం,కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, గోషాల,కోనేరు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ పనులను దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఎన్. రజనీ కుమారిని,అడిగి తెలుసుకున్నారు.శివలింగ ప్రతిష్ఠ హాజరై శివుని, పెదమ్మతల్లి ఆశీస్సులు పొందండి – కొత్వాల.ఫిబ్రవరి 10వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో జరిగే ప్రతిష్ఠ మరియు అభివృద్ధి కార్యక్రమాలలో భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఇఒ రజనీ కుమారి,కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బాదర్ల జోషి, మాలోత్ నందా నాయక్, సందు ప్రభాకర్, కాపా శ్రీను,బాణోత్ బాలాజీ,కుమార్,వెంకటరెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అఘాయిత్యాల పరంపర...!

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు మిక్కిలి గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. ఒక ఘాతుకం మర్చిపోకముందే మరొకటి చోటు చేసుకొని స్త్రీలను బెంబేలెస్తున్నాయి. ఒక్కో ఘటన చూస్తుంటే వింటుంటే మనం ఉన్నది నాగరిక సమాజంలోనా మధ్య యుగాల్లోనా అనేంత పాశవికంగా జరుగుతున్నాయి. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు ముంచుకొచ్చాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని ప్రాథమికంగా పోలీస్ దర్యాప్తు చేపట్టారు. ఇవి లోకానికి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఉదాహరణకు జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. కేంద్రంలో మోడీ పాలన వచ్చాక దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అఘాయిత్యాలు ఒక ధోరణిగా మారిపోయాయి. నయా-ఉదారవాదం, మతోన్మాదాలే మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నాయన్నది వాస్తవం. మణిపూర్‌లో కొన్ని నెలలపాటు కీచకపర్వం నడిచింది. ఇంకా నడుస్తోంది. అందుకు బాధ్యుడైన తమ సి.ఎం ను మార్చకుండా బిజెపి, మోడీ వెనకేసుకొచ్చారు. గుజరాత్‌లో ఆరేళ్ల బాలికపై స్కూలు హెడ్ మాస్టర్ లైంగికంగా హింసించి హత్య చేశాడు. మహారాష్ట్రలో ఇద్దరు విద్యార్థినులపై లైంగిక దాడి జరిగింది. 'బేటీ పఢావ్ బేటీ బచావ్' అంటే ఇదేనా? స్త్రీలకు ఎటువంటి విలువ లేదని చెప్పే సనాతన, మనువాదుల ఏలుబడిలో మహిళలకు రక్షణ ఉంటుందా? వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని బాధపడ్డ జనసేనాని, తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోవడానికి, ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం బిజెపి సనాతన ధర్మాన్ని భుజానేసుకున్నందుకేనేమో! ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు చరిస్తారన్నది ఒక శ్లోకం. పూజించటం మాటేమోగాని స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వాలకు ఆ బాధ్యత తెలియజెప్పేందుకు ఉద్యమాలే శరణ్యం. 'బేటీ బచావో' అనే నినాదాన్ని అపహాస్యం చేసేలా దేశంలో మహిళలు, బాలికల మీద అత్యాచారాలు, హత్యలు వేగంగా పెరిగి పోతున్నాయి. చాలా సందర్భాల్లో బాధితులు ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారినే వేధించడం, బలాత్కరించటం, హత్య చేయడం కూడా జరుగుతున్నది. భారత దేశంలో ఇప్పుడు రోజుకు 86 అత్యాచారాలు, గంటకు 49కి పైగా నేరాలు జరుగుతున్నాయి. ఇవి ప్రధానంగా బిజెపి పాలనలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నాయి. టి.ఎం.సి పాలనలోని బెంగాల్‌లో కూడా మహిళల పైన, పిల్లలపైన భయంకరమైన అత్యాచారాలు సంభవించాయి. కర్ణాటకలో బిజెపి కూటమికి చెందిన బలమైన ఒక రాజకీయ పార్టీ ఎంపీ (తర్వాత లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోయాడు) వందలాది మంది మహిళల పైన అత్యాచారాలు చేయడమే కాక వాటిని చిత్రీకరించి వేధిస్తున్నట్లు బయటపడింది. బలైన వారిలో అనేకమంది ఆయన పార్టీకి చెందిన వారే. ఇలాంటి ఘటనలపైన అక్కడక్కడ నిరసనలు కొనసాగుతున్నాయి కానీ వాటి ప్రభావం పెద్దగా వుండటం లేదు. పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్‌పై అమానుష అత్యాచారం, హత్యకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన నిరసన ఉద్యమం ఒక్కటే ఇందుకు మినహాయింపుగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రారంభించిన నిరసనకు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో వేలాది మంది స్త్రీ,పురుషుల మద్దతు లభించింది. దారుణాన్ని అడ్డుకోవడంలోనూ విఫలమవటమే కాక తర్వాత నేరస్తులను కాపాడడానికి కూడా సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వ పాత్రను ఈ నిరసన ఉద్యమం ఎండగట్టింది. పశ్చిమ బెంగాల్‌లో ప్రజ్వరిల్లిన ఈ మహా నిరసన నుంచి మన కామ్రేడ్లు నేర్చుకోదగిన అనేక పాఠాలు ఉన్నాయి. అన్ని చోట్లా కూడా కొన్ని ఉమ్మడి అంశాలు కనిపిస్తాయి. అత్యధిక చోట్ల ఇలాంటి ఘటనలలో పోలీసులు చేయవలసింది చేయకపోగా బాధితురాలు, కుటుంబ సభ్యుల ఫిర్యాదులను పూర్తిగా పెడచెవిన పెడుతున్నారు. దాంతో దుండగులు మరింత చెలరేగిపోయి వేధింపులకు దిగడం అత్యాచారాలకు తెగబడడం కూడా జరుగుతున్నది. ఇలాంటి సందర్భాల్లో మరో ఉమ్మడి లక్షణం ఏమంటే నేరస్థులు పాలక పార్టీకి చెందిన వారైతే రక్షణ కల్పించడం, చర్య తీసుకోకుండా వదిలివేయటం జరుగుతుంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇది సర్వసాధారణ వ్యవహారంగా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బిజెపి ఎమ్మెల్యేని అరెస్ట్ చేయడానికి హైకోర్టు, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పదేపదే బెయిల్ ఇప్పించడమే కాక శిక్ష నుండి మినహాయింపు కల్పించి విడుదల చేయటం చూశాం. అనేకమంది అమ్మాయిలపై అత్యాచారానికి, హత్యలకు పాల్పడిన బాబా రామ్ రహీంను హర్యానా ప్రభుత్వం పదేపదే బెయిల్‌పై విడుదల చేస్తూ హిందీ రాష్ట్రాల ఎన్నికలలో బిజెపికి ప్రచారం చేసేందుకు ఉపయోగించు కుంటున్నది. చాలా సందర్భాల్లో ఇలాంటి ఘటనలను బయటకి తీసుకు రావడంలో ముఖ్య పాత్ర వహించే మీడియా కూడా తప్పు చేస్తుంటుంది.

## పోక్సో కేసు లో నేరస్తునికి 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 10 వేల జరిమానా

### - జిల్లా ఎస్పీ సింధు శర్మ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29. :పోక్సో కేసు లో నేరస్తునికి 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , 10 వేల జరిమానాను కోర్టు విధించిందని జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుమాట్లాడుతూ బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో) లో నేరస్తుడు అయిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా, 54 సం,, గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు ఆమె తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం దేవనిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 10 ఏళ్ల మైనర్ బాలిక 2020 సెప్టెంబర్ 27 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై కామారెడ్డి మండలం, రాజీవ్ గృహ కల్ప వద్లూరు చెందిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి మాదిరిగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు బీడీ కారుకనకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2020 సెప్టెంబర్ 27న స్థానిక దేవనిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించడం జరిగిందన్నారు. ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి లక్ష్మీనారాయణ, సోమనాథం,ఎస్ఐ జ్యోతి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్, ప్రస్తుత ఎస్ఐరాజు , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ దేవి చంద్ లను అభినందించడం జరిగిందన్నారు.

## 11 మంది నకిలీ వైద్యులపై కేసు నమోదు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రభుత్వం జనవరి 29:ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 11 మంది నకిలీ వైద్యులపై టీజీఎంసీ కేసు నమోదు చేసింది. నిజామాబాద్, కామారెడ్డిలో గత నెల తెలంగాణ వైద్య మండలి అధికారులు తనిఖీలు నిర్వహించారు. వైద్యులుగా చలామణి అవుతున్న 11 మంది ఆర్ఎంపీలను గుర్తించి 319(2), 318(4), బిఎన్ ఎస్, 20(ii), ఆర్ / డబ్ల్యూ 22 టీఎంపీఆర్, ఎన్ఎంసీ చట్టం 34, 54 ప్రకారం కేసు నమోదు చేశారు. డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు నకిలీ వైద్యులను రిమాండ్ చేశారు.

ఎంబీబీఎస్ ఉండాల్సిందే..

అల్లోపతి వైద్యం చేయాలంటే కనీస విద్యార్హత ఎంబీబీఎస్ చేసి ఉండాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ డా: శ్రీనివాస్ స్పష్టం చేశారు చేశారు. అలా కాకుండా ఎవరు అల్లోపతి/మోడర్న్ మెడిసిన్ ప్రాక్టీస్ చేసినా ఎన్ఎంసీ చట్ట ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానాకు శిక్షార్హులని పేర్కొన్నారు.

కేసు నమోదు అయిన నకిలీ వైద్యుల వివరాలు..

బాన్సువాడ పోలీస్ స్టేషన్ :బొడ్డు వెంకట్ రెడ్డి -శ్రీ సాయి శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్-వి.సురేష్ -గౌరీ శంకర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్-ఎం.ప్రకాష్ -వెంకట సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్-డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ :-ఆర్.రాజశేఖర్ -మానస హాస్పిటల్-ఎం.వెంకటేశ్వర్ -మణికంఠ ఫస్ట్ ఎయిడ్ సెంటర్-ఎస్.దత్తాద్రి - ప్రశాంత్ క్లినిక్-గోలి సందీప్ - శ్రీ లక్ష్మి నరసింహ క్లినిక్

(రిమాండ్ చేయబడ్డారు) ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ : కానుల గంగాధర్ -శ్రీ సాయి గంగ క్లినిక్- ముక్పాల్ పోలీస్ స్టేషన్ :

(మంచిప్ప గ్రామం)-సూర మహేష్ కుమార్ -సూర ఫస్ట్ ఎయిడ్ సెంటర్-ఎం. విట్టల్ సింగ్ -ప్రగతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్.

ఏ. మల్లేశం-చందన ప్రథమ చికిత్స కేంద్రం షాప్ నంబర్ 3 నాల్కల్ రోడ్-నిజామాబాద్ -పై వారందరిపై కఠిన చర్యలు కొనబడును అని తెలిపారుఎల్. రాజా వెంకట్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ డివిజన్ డివిజన్ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా బొడ్డు ప్రదీప్ కుమార్ మహమ్మద్ సాబేర యాసిన్లు నియామకం



ధర్మసాగర్ జనవరి 29 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు ప్రదీప్ కుమార్ మహ్మద్ సాబెర యాసిన్ లను వరంగల్ ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పార్టీకి వీరు చేసిన సేవలకు గాను గుర్తింపుగా నామినేటెడ్ పదవుల విస్తరణలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన బొడ్డు ప్రదీప్ కుమార్ సాబేర యాసీన్లు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలో మమ్మల్ని గుర్తించి డైరెక్టర్లుగా నియమించినందుకు శక్తి వంచన లేకుండా మా సేవలు అందిస్తామని తెలిపారు. బుధవారం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కనకదుర్గ కాలనీలోని తమ నివాసంలో కలిసి డైరెక్టర్ల నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామికి రుద్ర హెూమం... మొక్తాల వెంకటయ్య దంపతులు

### అయ్యప్ప కొండ శివాలయంలో నారాయణ సేవ (అన్నదాత)





ఆమనగల్లు జనవరి 29తెలంగాణ పత్రిక :రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం అయ్యప్ప కొండ భవాని రామలింగేశ్వర స్వామి శివాలయంలో బుధవారం మొక్తాల బాలమణి వెంకటయ్య దంపతులు, సాయి రేవతి ఎర్రవోలు రాజు మానస శివ స్వాములకు అన్నదానం చేశారు. శివ స్వాములు అందరూ దంపతులను ఆశీర్వదించారు. శివ స్వాములు మొక్తాల వెంకటయ్య బాలమణి దంపతులను ఆశీర్వదించిశాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ శివ స్వాములకు శివయ్య ఇచ్చిన దాంట్లో శివ స్వాములకు అన్నదానం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి సేవ దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నో జన్మల పుణ్యఫలం వల్ల ఈ స్వాములకు నారాయణ సేవ చేయడం స్వామి మా కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో గురు స్వాములు బిట్టి సాయిలు, శీను అశోక్, రాజశేఖర్, వెంకటేష్ , గణేష్ , శ్రీనివాస్ రెడ్డి, రాజు వెంకటేష్ స్వాములు, కన్నె స్వాములు, స్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో కుంకుమ అర్చన,అన్న ప్రసాద వితరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మెన్ శ్రీ లాలుకోట వెంకటచారీ,ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,శమిర్ పేట హనుమంతు రెడ్డి,ఎసురి యాదగిరి, బజార్ జగన్నాథ్ గౌడ్,పిట్టెల రాం చందర్,శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ గౌడ్, మందుముల అంజిరెడ్డి, మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్,మహేష్, సంతోష్,సాయి,శివ,ఉపేందర్, మరియు బింగి దశరథ్ గౌడ్,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్, మల్లేశ్, ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మోహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై వివరించిన ఏఎస్పి




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29: కామారెడ్డి పట్టణంలో ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమా లకు సంబంధించి పలు సూచనలు, రోడ్డుపై వెళ్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, మొదలగు విషయాలపై, మన జిల్లాలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల వీడియోలను విద్యార్థిని విద్యార్థులకు చూపిస్తూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించడం జరుగుతుందని సూచించరు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు, సిబ్బంది , కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం



గరిడేపల్లి,జనవరి 29(తెలంగాణ పత్రిక):మండల కేంద్రమైన గరిడేపల్లిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. దళిత జాతి అభ్యున్నతికి కృషిచేసిన మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమపంగు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద భిక్షం మాదిగ, జిల్లా నాయకులు కడప దేవదానం, ఎడవెల్లి బాటసారి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పిట్ట పిచ్చయ్య మాదిగ, టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, లల్లి, అమరపు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ దళిత కళ్ళల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే కౌశిక్





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 29)హుజురాబాద్ నియోజకవర్గం లోని దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దళిత బందు లబ్ధిదారుల అకౌంట్లో ఉన్నటువంటి అమౌంట్ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తే ఆనాడు అసెంబ్లీలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల తరఫున అసెంబ్లీలో తన గళాన్ని వినిపించి హుజురాబాద్ దళితుల తరఫున నిలబడ్డ వ్యక్తి కౌశిక్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలు కౌశిక్ రెడ్డిని మెచ్చుకుంటున్నారు. తమ అకౌంట్లో ఫ్రీజ్ అయినటువంటి అమౌంట్ ని మళ్లీ తిరిగి తీసుకుంటామో లేదోనన్న సందిగ్ధంలో ఉన్నటువంటి దళితులకు ఒక తీపి కబురు అందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం దళితులు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యార్థులు నిబంధనలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలి

### -సీఐ వెంకటేశ్వరరావు

పినపాక ఆర్ సి,, జనవరి 29,,తెలంగాణ పత్రిక :విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన ఉండాలని ఈ.బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుదవారం రాధిక హై స్కూల్, శ్రీ విద్యా జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ విద్యార్థులు నిబంధనలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, నిబంధనలు పాటించకపోవడమే అందుకు కారణమని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, నాలుగు చక్రాల వాహనం నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాధిక హై స్కూల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాల్మన్, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిరోషా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను అమలు చేసేంతవరకు వదిలిపెట్టం

**- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్**



**ఊరుకొండ జనవరి 29 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ శివారులో గల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ దర్శించుకోవడం జరిగింది. తదనంతరం ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు డా.వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా మరియు మండల నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం గడిచినా కూడా కాంగ్రెస్ పార్టీ యొక్క వాగ్దానాలు వాగ్దానాలు గానే ఉన్నాయని. మొదటి సంతకం డీఎస్సీ అనడం, కానీ ఇంతవరకు అలాంటివి ఏమీ లేవని, రైతు భరోసా కూడా నిమిష నిమిషానికి మాట మారుస్తూ సెలవు ఉంది కాబట్టి 12 గంటలకు వేస్తామని మరి కాసేపటికి 31 తారీకు వరకు వేస్తామని అనడం జరిగిందని, ఇవన్నీ చూస్తుంటే అమలు చేసే చిత్తశుద్ధి లేదని, అలాగే సీఎం మాటలు వింటుంటే సమస్యలన్నింటిని ప్రజలు మరిచిపోయే విధంగా కేటీఆర్ మీదనో లేదా కేసీఆర్ మీదనో అసెంబ్లీకి రావట్లేదని ప్రతిపక్ష నాయకుని హోదా ఎందుకు తీసుకున్నారు, రానప్పుడు ఎందుకు తీసుకోవాలి ఇలాంటి మాటలు తప్ప ఇంకేమీ లేదని అన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని రాబోయే రోజుల్లో రైతుల సమస్యల మీద విద్యార్థుల సమస్యల మీద ఉద్యమాలు చేపడుతుందని, తప్పకుండా ఈ ప్రభుత్వం మెడలు వంచి వాళ్ల వాగ్దానాలు అమలు చేసే విధంగా చేస్తుందని, అలాగే టిఆర్ఎస్ విషయానికొస్తే జైల్లో వేస్తే సింపతి వస్తుంది వేయండి అనడం జరుగుతుంది అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కూడా పాజిటివ్గా మాట్లాడుతుందని సానుకూల అంశాలు గురించి మాట్లాడుతుందని వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించదని ముఖ్యంగా ప్రజా సమస్యల గురించి మాట్లాడుతుందని ప్రజల సంక్షేమమే దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని జాతీయ భావం గురించి మాట్లాడుతుందని అన్నారు. వీళ్ల పరిపాలనకు ఎందుకు వచ్చారని మానవులను మభ్యపెట్టడానికి వచ్చారా లేదా మానవత్వాన్ని నిలబెట్టడానికి వచ్చారా అని ఈ పార్టీలను ప్రశ్నిస్తే వారు మానవులను మభ్యపెట్టడానికి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడానికి తప్ప మానవత్వాన్ని నిలబెట్టడానికి కాదు అని అన్నారు. ఈ కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి నిరంతరంగా భారతీయ జనతా పార్టీ ఉద్యమాలు చేపడుతుందని, ఏ ఏ వాగ్దానాలు అమలు చేయించగలము అవన్నీ చేయిస్తామని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి సడక్ యోజన అలాగే రేషన్ యోజన కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ ఇందిరమ్మ పేరు పెట్టుకొని చలామణి చేద్దామని చూస్తుందని.మంత్రి బండి సంజయ్ ఇంతకుముందే చాలా నిజంగా ఇక్కర్నా చెప్పారని ప్రధానమంత్రి సడక్ యోజనను ప్రధానమంత్రి సడక్ యోజన అని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అని పెడితేనే కేంద్రం నుండి నిధులు ఇస్తామని అన్నారని అన్నారు.ప్రజలను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తుందని భారతీయ జనతా పార్టీ వాళ్ల మాటలు వినరని వాళ్ళకు అలాంటి అవకాశం ఇవ్వరని అన్నారు, ఈ యొక్క ప్రెస్ మీట్ ద్వారా బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని. ఎవరు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎవరు తమ పబ్బం గడపడానికి పనిచేస్తున్నారని, ప్రజలకు తెలియజేయాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఊరుకొండ మండలంలో బిజెపి పార్టీ వర్గాల గురించి ఆయన మాట్లాడుతూ ఏ పార్టీలోనైనా వర్గాలు ఏర్పడుతున్నాయి అంటే ఆ పార్టీ బలపడుతుందని అర్థమని, చివరి వరసలో చిట్టచివరి వ్యక్తికి ప్రజాస్వామ్య పదవులు అందించడమే బిజెపి లక్ష్యం అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా కమిటీలు వేస్తారని ఈ సమస్య త్వరలోనే తీరిపోతుందని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ కి పద్మశ్రీ ఎందుకు ఇవ్వలేదని అడిగారని, హోమ్ మినిస్టర్ బండి సంజయ్ ఈ విషయంపై స్పందిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ కర్త అలాంటి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవం ఇవ్వని వ్యక్తులకు పద్మశ్రీ భారత ప్రభుత్వం ఇవ్వదని అన్నారని, పార్లమెంట్ కులగొట్టాలనే వ్యక్తులకు పేర్లు ఉన్న వారు ఇవ్వరని, హిందువులంటే భారతీయులని అలాంటి హిందువులను వ్యతిరేకంగా మాట్లాడే వాళ్లకు పద్మశ్రీ అవార్డు ఇచ్చే సంస్కృతి ఏ దేశంలో అయినా ఉందా అని అన్నారు. సమాజానికి సానుకూలంగా, అవగాహన పెంపొందించే వాళ్లు సమాజానికి ఏమైనా కాంట్రిబ్యూట్ చేసేవారికి ఇస్తారని సమాజానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించే వారికి పద్మశ్రీ ఇవ్వరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల ప్రతాపరెడ్డి సామల నాగరాజు అవినాష్ శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ నర్స్ టి అరవింద్ గౌడ్ తిరుపతి రెడ్డి నారాయణ రెడ్డి తాడెం చిన్న కొమ్మగోని వెంకటయ్య గౌడ్ ఆనంద్ గౌడ్ వివిధ గ్రామాల బిజెపి మరియు బీజేవైఎం ముక్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.జె.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా కాంపాటి సందీప్



**మఠంపల్లి, జనవరి 29,(తెలంగాణ పత్రిక)**మాదిగ జర్నలిస్టులఫోరమ్ జిల్లా సహాయ కార్యదర్శి గా హుజుర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలానికి చెందిన కంపాటి సందీప్ ను నియమిస్తూ రాష్ట్ర నాయకులు బంకా వెంకట రత్నం, పడిశాల రఘు బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకుడు పడిశాల రఘు మాట్లాడుతూ ఎం జె ఫ్ బలోపేతంకోసం కృషి చేస్తూ లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంపాటి సందీప్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంజీఎఫ్ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన శ్రీకాంత్ రావు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గాంధీభవన్ లో కలిశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, వివిధ వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కొన్ని సూచనలు అందజేసినట్లు వివరించారు. త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజలతో నేరుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ సంక్షేమ పథకాలపై వివరించనున్నట్లు తెలిపారు.



# మాలల ఆత్మీయ సమేళనన్ని విజయవంతం చేద్దాం కదలిరండి!!

**(తెలంగాణా పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 29):-**31/01/2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం నగర మందు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి.మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం.ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులకు కార్యకర్తలకు ముఖ్యులకు అభిమానులకు ఆత్మీయ కుల బంధువులందరికీ తెలియజేయునది మిత్రులారా 31/1/2025 నా జరుగు మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమైక్య తెలంగాణ ఆవిర్భావ సభ కు విద్యార్థులతో పాటు యువకులు సంఘ నాయకులు అందరు కూడా పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ మాలల యొక్క సత్తా ఏంటో తెలియజేయాలని ఈ సందర్భంగా మాల మహానాడు ఏసి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే వివిధ మండలాలలో ఉండబడినటువంటి మండల కమిటీలు గ్రామ కమిటీలు ప్రతి ఒక్కరు కూడా శక్తియుక్తులను ఓడిపి ఖచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేయాలని గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ జి చెన్నయ్య వర్ధన్నపేట శాసనసభ్యులు శ్రీ



కె.ఆర్ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ జూపూడి ప్రభాకర్ రావు, గౌరవ ఐఏఎస్ ఆఫీసర్ శ్రీ పి ఎస్ ఎన్ మూర్తి, మరో ఐ ఆర్ ఎస్ అధికారి శ్రీ ఉప్పలేటి దేవి ప్రసాద్, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారి శ్రీ పిల్లి బాలరాజు, బహుజన ప్రజా గాయకులు శ్రీ రేంజర్ల రాజేష్, సమతా సైనిక్ దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ డిగాంబర్ కాంబ్లి, మహాసేన అధ్యక్షులు శ్రీ మహాసేన రాజేష్, ఏ ఎం ఎస్ ఏ శ్రీ ,మందాల భాస్కర్, మరియు మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాలలాత్మీయ బంధువులందరికీ గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ తెలియజేసినారు.

# కులదురంహకార హంతకుల ను కఠినంగా శిక్షించాలి

**- ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ కు డిబిఎఫ్ పిర్యాదు**

**దుబ్బాక ప్రతినిధి, జనవరి29(తెలంగాణ పత్రిక):**సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32)కులదురంహకార(పరువు)హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు బుధవారం డిబిఎఫ్ పిర్యాదు చేసింది. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని తన నివాసంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వివక్షతను, కుల దురంహకర హత్యలను ఆరికట్టాలని, కులాంతర వివాహ జంటలకు రక్షణ కల్పించా లని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మామిండ్ల గడ్డ ప్రాంతంలో నివసిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి(32)సూర్యపేట తాళ్ళగడ్డకు చెందిన గౌడ కులానికి చెందిన భార్గవి ని గత 5 నెలల కింద నకిరేకల్ లో ప్రేమ వివాహం చెసుకున్నాడన్నారు. వీరి ప్రేమ వివాహం చేసుకుంటారనె సమాచారంతో భార్గవి తండ్రి సైదులు, సొదరులు నవిన్ లు కులాంతర వివాహన్ని అడ్డుకోవ డానికి ఒ కానిస్టేబుల్ తో పెండ్లి నిశ్చయానికి యత్నించగా బార్గవి తన ఇంటి నుండి వచ్చి కృష్ణను పెండ్లి చెసుకున్నదని, నాటి నుండి కృష్ణను హత్య చేయడానికి ప్రయత్నం చేసి 2025 జనవరి 26గణతంత్ర దినోత్సవం నాడు సాయంత్రం పథకం ప్రకారం తన స్నేహితుడైన బర్ల మహేష్ తో ఫోన్ చేయించడంతో నమ్మి వెళ్ళిన కృష్ణను బార్గవి సొదరుడు నవిన్ తన మిత్రులతో కలిసి ఒ ఇంట్లో బంధించి కండ్లలలో పొడిచి హింసించి ఉరి వేసి హత్య చెశారన్నారు. మృత దేహాన్ని సూర్యాపేట రూరల్ పొలీస్ స్టేషన్ పరిధిలోని



పిల్లలమర్రి గ్రామ కెసి కెనాల్ కట్ట పై పడెశారని మృతుడు తండ్రి పిర్యాదు మేరకు పొలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 30/2025, బిఎన్ఎస్, ఎస్సీ, ఎస్టీ అత్యాచా రాల నిరొధక చట్టం కింద కేసులు నమోదు చేసినందున నిందితు లందరిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఇటివలే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపొల్ గ్రామంలో దళిత యువకుడు శ్రీకాంత్ ను కులాంతర వివాహం చేసుకున్న మహిళ కానిస్టేబుల్ నే తన తమ్ముడు అత్యంత దారుణంగా హత్య చేశాడని గుర్తు చేశారు. వరుసగా జరుగుతున్న కులదురంహకార హత్యలను ఆరికట్టాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో కుల వివక్షతను నిర్మూ లించెందకు ప్రణాళిక బద్దంగా ప్రతినెల చివరన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించాలని కోరారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి నిందితు లపై చర్య తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, జిల్లా నాయకులు పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 29) ఖమ్మం :** పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు ఖమ్మం రూరల్ మండల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 70మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోటి రమణ, పీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంతులు నాయక్, చిన్న కృష్ణారావు, వంగూరి రవి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, కేతినేని వేణు, అజ్మీర అశోక్ నాయక్, వీరెల్లి అప్పారావు, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, రంజిత్ నాయక్, తోట వీరభద్రం, కుర్మారావు, గుడిచుట్లా వెంకన్న, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, వీర్ల వెంకటేష్, తోట చిన్న



వెంకటరెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, యాకుబ్, ప్రద్యుమ్న చారి, గునిగంటి సురేష్, బాణోతు రాములు, మలాది మల్లయ్య, కుర్రి హస్సేన్, సత్తి యాకయ్య, గోపి, వీరబాబు, రానేరు మురళి, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్, ఉపేందర్, బాణోతు పాపా నాయక్, డీవీఆర్ బాబు, కాటయ్య, మోసిన్, సైదులు, ఇబ్రహీం, నూకరపు వెంకటేశ్వర్లు, గుడవర్తి సురేష్, వెంకన్న, చందా, మాలోతు భోజ్య నాయక్, లింగా శ్రీనివాస్, వెంకట్రావ్, హరి, కోట వెంకటేశ్వర్లు, వినోద్, యర్రం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.లి

# నెల 31న హైదరాబాద్ లో గద్దరన్న జయంతోత్సవం

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి**
**- పి.శంకర్**

**దుబ్బాక ప్రతినిధి, జనవరి29(తెలంగాణ పత్రిక):**ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న 77వ జయంతోత్సవాన్ని ఈనెల 31నహైదరాబాద్ లో జయంతోత్స వాన్ని రాష్ట్ర ప్రభుత్వం, గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యదర్శి పి శంకర్ తెలిపారు. బుధవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి అంబేద్కర్ విగ్రహం ముందు గద్దరన్న జయంతోత్సవ పొస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ ఈ నెల 31 శుక్రవారం నాడు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో గద్దరన్న జయంతోత్సవం జరుగుతుందని జయంతోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ప్రజా స్వామ్యవాదులు, గద్దర్ అన్న అభిమానులు తరలిరావాలని శంకర్ కోరారు. ఈ జయంతి వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కెయస్.రత్నం, మేధావులు, ప్రజా, దళిత సంఘాల ప్రతినిధులు ప్రసంగిస్తారని తెలిపారు. కళాకారుల ఆట పాటలు వుంటాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం గద్దర్ పౌండేషన్ కు ఎకర స్థలం వేంటనే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు జె.బాల్ నర్సు, బడుగు భూషణం, కె.రవి, పి.బిక్షపతి, పి.కిరణ్ స్వామి, కట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ వేగంగా పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 29 (తెలంగాణ పత్రిక)'జిల్లాలోని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ సంభందించిన డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ గూర్చి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజర్వాయర్ కెనాల్ గురించి పూర్తి వివరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ ప్రక్రియ కు సంబంధించిన మెజర్ కెనాల్ పనులు దాదాపు పూర్తయిన మైనర్ మరియు సబ్ మైనర్ కెనాల్ యొక్క భూసేకరణ ప్రక్రియ పూర్తి అయుతే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే ఆస్కారం ఉందని తెలిపారు. భూసేకరణ అనేది



ఆయా గ్రామాల్లో ఒక్కో కారణం చేత అడ్డంకులు ఎదురవుతున్నందున్న అన్ని విషయాలను నోట్ చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పీల్డులో ఒక ప్రక్కా ప్రణాలికతో వెళ్లాలని తెలిపారు.
డిస్ట్రిబ్యూషన్ కెనాన్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ వివిధ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ ఒక టీం గా ఏర్పడి ఆయా గ్రామాల్లో కాలువల భూసేకరణ వేగవంతంగా జరపాలి. కాలువలో వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ల్యాండ్ ఆక్యువెషన్) గీత, ఆర్డిఓ సదానందం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బడి గుట్ట జాతరకు పోటెత్తిన భక్తులు

**-అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**



**నంగునూరు, జనవరి 29 (తెలంగాణ పత్రిక):**మాఘ అమావాస్య పురస్కరించుకొని బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో కొలువైన దత్తాత్రేయుని ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉదయం ఆలయ నిర్మాణ కర్తలు చీకోటి వంశస్తులు స్వామివారికి అర్చన, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని నివేదించారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. పాలమాకుల, రాజగోపాల్ పేట, వెంకటాపూర్, ముంద్రాయి గ్రామాల సరిహద్దులో జరిగిన గుబ్బడి గుట్ట జాతరకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పవిత్ర గుండంలో పుణ్య స్నానాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



ఈసందర్భంగా ఆలయ నిర్మాణ కర్తలు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# ప్రజలకోసం పనిచేస్తున్న తహసీల్దార్ కి స్థాన చలనం

**- అర్ధ రాత్రి ప్రభుత్వ ఉత్తర్వుల వెనక ఉన్న మతలేబంటి..!?**
**- ప్రజల నుండి ప్రశంసలు పొందిన అధికారి..!?**
**- ఆ చెరువు వ్యవహారంలో అంచనాలు తలక్రిందులు..!?**
**- ఆర్డీవో, తహసీల్దార్ మధ్య కోల్డ్ వార్ బదిలీకి కారణమా..!?**

**కుకునూరుపల్లి, జనవరి 29,(తెలంగాణ పత్రిక):**సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కుకునూరుపల్లి మండల తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి స్థాన చలనం ఇప్పుడు నియోజకవర్గం పరిధిలో హాట్ టాపిక్ గా మారింది. స్థాన చలనంపట్ల ఓవైపు అధికారవర్గాల్లో, మరోవైపు ప్రజల్లో కూడా తీవ్ర చర్చ జరుగుతోంది. అర్ధరాత్రి ఆర్డర్స్ రావడం వెనక మతలబేంటి..!? తహసీల్దార్ మల్లికార్జునరెడ్డిని కుకునూరుపల్లి మండలం నుండి దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలానికి బదిలీ చేస్తూ అర్ధరాత్రి ఆర్డర్స్ రావడం పట్ల అంతా చర్చించు కుంటున్నారు. అంత ఆదరబాదరగా ఆర్డర్స్ రావడం పట్ల ఇప్పుడు ఈ బదిలీ అంతటా చర్చనియాంశంగా మారింది. ఇలా ప్రభుత్వం అధికారులను బదిలీ చేయడం, ఒకరిద్దరు తహసీల్దార్ లను మాత్రమే మార్చడం వెనక ఉన్న మంత్రాంగం ఏమిటో ఎవరికి అంతుచిక్కక పోవడం గమనార్హం. ప్రజల చేత ప్రశంసలు పొందిన అధికారిగా మల్లికార్జున రెడ్డికి గుర్తింపుకుకునూరుపల్లి మండల తహసీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జునరెడ్డి వివాద రహితుడుగా పేరొందారు. బయట ప్రజలకు నవ్వుతూ కనిపించే ఈ


GOVERNMENT OF TELANGANA

అధికారి అందరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు సంబందించిన సమస్యలను పరిష్కారం చేస్తూ, ఓపికగా ఉంటూ రైతుల సమస్యలకు పరిష్కారం చూపుతూ మృధుస్వభావిగా ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు అలాంటి అధికారి బదిలీ కావడం పట్ల ప్రజలు చర్చికుంటున్నారు. ఇది అధికారుల బలిదిలియా..!? లేక ఆ అధికారి చేపించిన బదిలీయా..!? అర్ధంకాని విషయం. ఆ చెరువు వ్యవహారంలో అంచనాలను తలక్రిందులుకుకునూరుపల్లి మండల పరిధిలో బొబ్బాయిపల్లి గ్రామంలో ధర్మ చెరువు వ్యవహారం చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉంది. కొన్ని రోజులు కింద వచ్చిన వార్త కథనాలు, ఫిర్యాదులకు స్పందించిన తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సర్వే జరిపి 1.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడంలో సఫలీకృతులు అయ్యారు. విశేషం ఏమిటంటే కబ్జాకు గురైన భూమి వేల కోట్లకు అధిపతులైన వారి చేతులలో ఉండడం, గ్రామంలో ప్రజలు అడిగే పరిస్థితి లేకపోవడం. గతంలో సర్వే జరిపిన అధికారులు సర్వే జరిపిన ప్రభుత్వ భూమిని పరిరక్షించ లేకపోవడం, ఆ జటిలమైన సమస్యను తహసీల్దార్ పరిష్కారం చూపెడతారా అన్న ప్రశ్న ఉత్పన్నం అయినప్పుడు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ బొబ్బాయిపల్లి గ్రామ ప్రజల ప్రశంసలు పొందారు. మేదినీపూర్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన



గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడంతో అనతి కాలంలోనే మంచి అధికారిగా గుర్తింపు పొందారు. ఆర్డివో, తహసీల్దార్ కి మధ్య కోల్డ్ వార్ నడిచిందా..!? కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి బదిలీ వెనుక పెద్ద తంతగమే నడిచిందని ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ బదిలీ వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉందా అని ఆరా తీస్తే లేదనే సమాధానం వినిపిస్తుంది. ఈ బదిలీ వెనుక గజ్వేల్ ఆర్డివో ఉన్నారా అనే గుస గుస బాగానే వినిపిస్తుంది. ఏదో భూ వ్యవహారం విషయంలో ఆర్డివో, తహసీల్దార్ కి మధ్య పొరపచ్చాలు వచ్చాయని, ఆ విషయంలో నిబంధనలు అతిక్రమించి పనిచేయనని తహసీల్దార్ ఆర్డివోకి తేల్చి చెప్పారని అందుకే ఈ బదిలీ జరిగి ఉండవచ్చునని, ఇది అధికార పార్టీ నాయకుల చేసిన బదిలీ కాదని, ఆ అధికారి చేసిన బదిలీయేనని మండల కార్యాలయానికి వచ్చి పోయే రైతులు చర్చించుకోవడం గమనార్హం.

# పిడిఎస్ యు రాష్ట్రఅధ్యక్షుడు ఎస్.వి. శ్రీకాంత్ కుప్రజా సంఘాల సన్మానం



**సిద్ధిపేట, జనవరి29(తెలంగాణ పత్రిక):**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యు) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎస్.వి.శ్రీ కాంత్ ను ప్రజా సంఘాలు ఘనంగా సన్మానం చేసాయి. బుధవారం నాడు డిబిఎఫ్ అధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శ్రీకాంత్ ను ఘనంగా సన్మానం చేశారు. 50 ఏళ్ళ పిడిఎస్యు ఉద్యమ చరిత్రలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్ర అధ్యక్షుడు గా మొదటిసారి సిద్దిపేటకు చెందిన శ్రీకాంత్ ఎన్నిక కావడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిఆర్టియు రాష్ట్ర నాయకులు ఆస లక్ష్మణ్, సామాజిక వేత్త శ్రీహరి యాదవ్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**- ములుగు ఎస్సై విజయ్ కుమార్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు, భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా ప్రయానించి గమ్యస్థానాలను చేరుకోవాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి ములుగు మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, అతివేగం, హెల్మెట్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు ఇండ్లు ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**- అర్హులకు రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలకు దిగడం దారుణం**
**- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ కరువు**
**- కేసీఆర్ ఇలాఖాలో డబుల్ బెడ్రూంల కేటాయింపులో అర్హులకు మొండిచేయి**
**- కాంగ్రెస్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):**పదేళ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు ఇండ్లు ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలకు దిగడం దారుణంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల తీరుపై మండిపడ్డారు. బుధవారం ఆమె గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభల నిర్వహణ దేవుడెరుగని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజకు స్వేచ్ఛ కరువైందని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ కు దక్కిందని, ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేసిందని, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్రను బిఆర్ఎస్ ప్రభుత్వం మూట కట్టుకుందని సారిక శ్రీనివాస్ రెడ్డి విమర్శలు చేశారు. ప్రజపాలనలో రేవంత్ సర్కారు ప్రజల వద్దకే పాలనను చేరువ చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయుకులు దానిని అడ్డుకుంటున్నారని సారికరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరడం బిఆర్ఎస్ నాయుకులకు ఇష్టం లేనట్టుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికి వర్తిస్తుందని అన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేయడం ద్వారా అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధిని అడ్డుకొని



బిఆర్ఎస్ నాయుకులు అభివృద్ధి నిరోధకులుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేదలకు 12000 వేల రూపాయల ఆర్థిక సహాయ%శీ%, ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం, రైతులకు రైతు భరోసా, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని సారిక శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇలాఖాలో డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించడంలో అర్హులకు మొండి చేయి చూపారని ఆరోపించారు. బిఆర్ఎస్ చిల్లర చేష్టలు మానుకోకపోతే రానున్న రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతయన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ప్రజలు రాజకీయంగా బొందపెట్టే రోజు కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

# అవకాశవాద రాజకీయాలకు చిరునామాగా కాంగ్రెస్

**బి జె పి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 29.రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది మరణాలకు కారణమైన నక్సల్ భావజలమైన గద్దర్ కు పద్మశ్రీ ఎలా ఇస్తామని ప్రశ్నించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైనది కాదని, పద్మశ్రీ పురస్కారాలు ఎవరికి ఇవ్వాలో చెప్తేహొహొతెలుసుకునే పరిస్థితుల్లో బిజెపి లేదని,హొగద్దర్ ప్రజల శ్రేయస్సు కోసమో లేదా ఏ రంగంలో సేవలు అందించారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకనైనా



కాంగ్రెస్ నాయకులు ఇలాంటి పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, నాయకులు బత్తినీ ప్రశాంత్, మంచికట్ల మల్లేశ్, చల్ల అనూష్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు.. ప్రమాదాల బారిన పడవద్దు..

**- వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు పాటించాలి**
**- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**
**- గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తాలో అవగాహన**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):**మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడవద్దని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ చౌరస్తాలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా



పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగదానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. అతివేగము, రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, యువకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ.ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం




**కొడిమ్యాల జనవరి 28.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం, బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రధానమంత్రి మోది చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదానంతరం మాజీ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ మాట్లాడుతూ.. 30 సంవత్సరాలుగా మాదిగ జాతి సంక్షేమం కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ, కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం మాదిగ జాతికి గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్. 1994 లో స్థాపించిన, నాటినుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం అగ్రకుల పేదల, బ్రాహ్మణుల అన్ని వర్గాల. వికలాంగుల పింఛన్ ఆరోగ్య శ్రీ.సమస్యల పైన పోరాటాలు చేసి, వారికి రావలసినటువంటి వాటా కోసం మాట్లాడిన చరిత్ర మందకృష్ణ మాదిగది అన్నారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కులం అనే పదం నుండి నల్ల కండువా సూర్యుడు మందకృష్ణ మాదిగ. చట్ట రిత్యా లో పోతేనేమందకృష్ణ మాదిగది 30 ఏళ్ల పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం, పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషం వ్యక్తం చేస్తూ. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ అవార్డుకు సహకరించిన పెద్దలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతే జీవితానికి రక్షణ

**-ఎం వి ఐ వరప్రసాద్**

**తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 29)**వైరా నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా వాహనదారులు ఓనర్స్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు అవగాహన సదస్సులో వైరా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,రవిచంద్ర, పాల్గొని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు టు వీలర్ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని కోరారు ఫోర్ వీలర్ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని కోరారు డ్రైవర్లు మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోని ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు రోడ్ భద్రత మహోత్సవాలను జనవరి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేచర్ల రామారావు వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ కోశాధికారి భాష ప్రధాన కార్యదర్శులు రెడ్డి బోయిన శ్రీనివాసరావు బండారు శ్రీను రేసర్ల విశ్వనాథ్ డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# కుకునూరుపల్లి మండల తహసీల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సుజాత

**- బదిలీపై వెళ్లిన మల్లికార్జునరెడ్డి**

**కుకునూరుపల్లి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల తహసీల్దార్ గా సుజాత బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మల్లికార్జునరెడ్డి దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట -భూంపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు తూమ్ శ్రీకాంత్ రెడ్డి ఇరువురికి శాలువాతో సత్కరించారు.



# ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 29**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది ఏపీవో,టి ఏ లు,ఈసీ,సి ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వేతనాలు వెంటనే మంజూరు చేయాలని ఈ జి ఎస్ సిబ్బంది మోటకొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అరుణకుమారి, ఈసి గోవర్ధన్ ,టి ఏ లు మంగ, చంద్రమోహన్ ,స్వామి,కంప్యూటర్ ఆపరేటర్లు సిద్ది మల్లేష్ ,అలివేలు,ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్ ,యాకూబ్ ,సిద్దిరాజ్ పుష్ప ,పద్మ ,ఉపేంద్ర,శ్రీశైలం ,శేఖర్ రెడ్డి ఆనంద్ తదితరులు పాల్గోన్నారు.



# మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై కళాశాల విద్యార్థినులకు అవగాహన

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఎడ్యుకేషన్ విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం బృందం ఏఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతాని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్




వాడడం వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని, దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకమని, కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని, మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డైల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, హైస్కూల్, ఎడ్యుకేషన్ హబ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటగిరిలో కెనాల్ కబ్జా స్థలాన్ని పరిశీలించుటకు

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం రాక..

**కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 29.** కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... గత 20 రోజుల నుంచి కెనాల్ బోండీ సమస్యపై రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తున్నామన్నారు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో పోరాటానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకత్వం హాజరవుతున్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య నాయకులు రాజేశ్వర్ రాజి రెడ్డి రాష్ట్ర బృందం నేడు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు కబ్జాకు గురైన స్థలాన్ని కెనాల్ బౌండ్రి పరిశీలన చేయనున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంకు కోటగిరి ఆయకట్ట రైతులు గ్రామ పెద్దలు మాజీ ప్రజాప్రతినిధులు కాబోయే ప్రజాప్రతినిధులు అఖిలపక్ష నాయకులు ప్రజా సంఘాలు



హాజరుకావాలని రాబోయే భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వ స్థలాలు కెనాల్ బోండ్రి స్థలాలు పరిరక్షణకై ఉద్యమానికి పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోటగిరి సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు రాజు దత్తు గంగాధర్ రాములు రవి తదితరులు పాల్గొన్నారు....

# త్రివేణిసంఘామం లో పుణ్య స్నానాలు ఆచరించిన ధన్ పాల్ పరివారం

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి జనవరి 29ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్నా మహాకుంభమేళకు నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా వెళ్లడం జరిగింది. మౌని అమావాస్య రోజున ప్రయాగ్ రాజ్ లోని గంగ, యమున, సరస్వతి నదుల పవిత్ర కలయిక అయిన త్రివేణి సంఘామంలోని కుటుంబ సమేతంగా పవిత్ర స్నానాలు ఆచరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ మహాకుంభమేళా అన్నిటికంటే అతి పవిత్రమైనది అని అతి పెద్ద సాధు, సన్యాసుల కలయిక ఈ మహా కుంభమేళా అన్నారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంఘామంలో స్నానం ఆచరించడం వల్ల పాపాలు తొలగిపోయి పుణ్యం, మోక్షం లభిస్తుందని భక్తులందరి నమ్మకం అన్నారు. ఈ కుంభమేళాకు దేశ నలుమూలల నుండే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు కోట్ల



సంఖ్యలో రావడం ప్రపంచ వ్యాప్తంగా మన సనాతన హిందూ ధర్మాన్ని ప్రతిబింభించేల ఉందన్నారు. సామాన్య భక్తులకు సైతం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి తెలంగాణ భక్తులందరి తరపున ధన్యవాదములు తెలిపారు.

# లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## మాదిగ ఉద్యోగుల సమైక్య

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30**హైదరాబాద్ మహా నగరంలో ఫిబ్రవరి 7వ తారీఖున పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ వారి నాయకత్వంలో నిర్వహించబోవు "లక్ష డప్పులు - వేలు గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో మఠంపల్లి మండలం మాదిగ ఉద్యోగ సమైక్య సన్నాహక సమావేశం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ నందిపాటి సైదులు డివిజనల్ కో-కన్వీనర్లు రెమిడాల సైదులు నందిపాటి జ్యోతి బాబు నెమ్మది సతీష్ మఠంపల్లి మండల కన్వీనర్ చిన్నపంగు విజయ్ మండల కో



కన్వీనర్లు సిహెచ్ గురవయ్య మేడి గోవింద్ మార్కపూడి సుధాకర్ మేడి బుంగయ్య నూకపంగు గోపయ్య దేవబిక్షం మహిళా కన్వీనర్ శ్రీమతి మంగళపల్లి పున్నమ్మ నాగయ్యగౌరవ సలహాదారులు కలకొండ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ వార్తలతో సమాజాన్ని మేల్కొల్పాలి: కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్





**ఏటూరునాగారం(ములుగు)జనవరి29 తెలంగాణ పత్రిక** ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లా కేంద్రంలోని వారి వారి కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ, సమాజం పట్ల జర్నలిస్టులు బాధ్యతగా ఉండి వాస్తవ వార్తలతో ప్రజల్లో మేలుకొలుపాలని వారు అన్నారు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులను ఇరువురు అభినందించారు, ఈ కార్యక్రమంలో, ఏ ఓ రాజ్ కుమార్, డి.ఎస్.పి రవీందర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఉపాధ్యక్షుడు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మా నాయక్ ను సన్మానించిన

## కాంగ్రెస్ పార్టీ నాయకులు
## ధరావత్ నవీన్ నాయక్
## బానోతు లక్ష్మీ భరత్ నాయక్

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మామిడి చెట్టు తండాకు చెందిన ముఠా మేస్త్రి దారావత్ లక్మ నాయక్ ను పెనిగంచిప్రోలులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారావత్ నవీన్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోతు లక్ష్మి భరత్ నాయక్ మరియు గ్రామ నాయకులు శౌరి నాయక్ నరసింహా. రవి. నాయక్ బాల్య. రమేష్. ఉమ్ల. బోడక. మరియు తదితరులు పాల్గొన్నారు



# బండి సంజయ్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

## - ప్రజా సంఘాల డిమాండ్

**సిద్ధిపేట, జనవరి29(తెలంగాణ పత్రిక):**ప్రజా యుద్ధనౌక గద్దరన్న పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అసంబద్ధమైన వాఖ్యాలను ఉపసంహరించుకోవాలని వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం నాడు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ఆస లక్ష్మణ్, ఎస్వి శ్రీకాంత్, మెట్ల శంకర్, పి.శంకర్, భీమ్ శేఖర్, తుక్కొజిగూడ సతీష్ మాట్లాడుతు ప్రజల విముక్తి కోసం, నవ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం గద్దరన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. గద్దరన్న ఏనాడూ కూడా అవార్డుల కోసం పని చెయ్యలేదని, లెక్కచేయ లేదని, ప్రజలకు మౌళిక వసతులు మానవ విలువలు అందే వరకు గద్దరన్న ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిపోతాడన్నారు. కేంద్ర మంత్రి హోదాలో రాజ్యాంగ బద్ధ పదవిలో ఉండి రాజ్యాంగానికి ప్రజా స్వామ్యానికి వ్యతిరేకంగా



గద్దరన్న పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం తగదన్నారు. బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని హెచ్చరించారు. ఈనెల 31 న హైదరాబాద్ లో గద్దరన్న జయంతోత్సవం ఈనెల31న శుక్రవారం నాడు రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న 77 జయంతోత్స వాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే జయంతోత్సవానికి తరలి రావాలని కోరారు. గద్దరన్న జయంతిని అధికారికంగా జరపాలని ప్రభుత్వం జిఓ జారి చేసినందున అధికారికంగా జరపాలని కోరారు.

# కాంగ్రెస్ పాలనా చూసి ఓర్వలేని వాళ్లే విమర్శలు చేస్తారు

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం
## పదేళ్లలో రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ పార్టీ ఆపార్టీ నాయకులకు మాట్లాడే అర్హతలేదు.

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 29.**కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే సహించేది లేదు, యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం. ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామస భలు చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారని, పాలనపై అవగాహన లేని కొందరు నాయ కులు పిచ్చి పట్టినట్లు వ్యాఖ్యలుచేయడం సరికాదు అన్నారు. గత పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని సిగ్గు మాలిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు నీతి కబుర్లు చెప్పడం సరికాదని ఎద్దేవా చేశారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం రాజకీయాలకు అతీతంగా పథకాలు కేటాయించ డం వల్ల బిఆర్ఎస్ కార్యకర్తలకు కూడా లబ్ది చేకూరడం సహించలేక పోతున్నా రని ఆరో పించారు. గతంలో కమిషన్లు, దోపిడీలు కబ్జాలు చేసిన నాయకులు నేడు నీతులు చెవుతున్నారని



ఆరోపించారు బీఆర్ఎస్ నాయకుల మాయల బారిన పడకుండా ప్రజలను కాపాడుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఈ ఉన్నారని తెలిపారు.

# బీటీ రోడ్ల మరమ్మత్తులకు రూ.5.13కోట్లు

## - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**నంగునూరు/ సిద్దిపేట, జనవరి 29 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పలు బీటీ రోడ్ల మరమ్మత్తులకు రూ.5.13కొట్లు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ఇటీవల పలు రోడ్లు పాడయి ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు. నియోజకవర్గంలోని చిన్న కోడూరు మండలంలోని చిన్న కోడూరు చౌడారం వెళ్లే రహదారిలో చిన్న కోడూరు పీడబ్ల్యూడీ నుండి చౌడారం వరకు ముడున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కు రూ.1.58కొట్లు, నారాయణ రావుపేట మండలంలోని కోదండరావు



పల్లి గ్రామం నుండి లక్ష్మి దేవిపల్లి ఎస్సి కాలనీ వరకు కిలోమీటరన్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.66.30లక్షలు, నంగునూర్ మండలం లోని అక్కెనపల్లి నుండి బస్వాపూర్ వరకు కిలోమీటరున్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.59 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలం లోని బూరుగుపల్లి వడ్డెర కాలనీ నుండి ఎన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తిప్పర వేణి కాలనీ వరకు కిలో మీటరన్నరకు రూ.66.74 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవా పూర్ నుండి హాసన్ మీరాపూర్ వరకు నాలుగు కిలోమీటర్లకు రూ.1.63 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను హరీశ్ రావు ఆదేశించారు.

# రైతులు భూమి పట్టా జనవరి ఒకటి 2025 సంవత్సరంలోపు రైతు భరోసాకు అప్లై చేసుకోగలరు

కొడిమ్యాల జనవరి 29.తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో రైతులు కొత్తగా భూమి పట్టాదారు పాస్ బుక్కులు వచ్చిన రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులు కొడిమ్యాల గ్రామపంచాయతీలో స్వీకరించడం జరిగింది. ఈ రైతు భరోసాకు జనవరి ఒకటి 2025 వ.సంవత్సరం లోపు కొత్తగా పట్టా చేసుకున్న రైతులు రైతు భరోసాకు అప్లైచేసుకొని రైతులు వారి యొక్క పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, జత చేసి అందజేయగలరు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల, కొండాపూర్, రామకిష్టాపూర్, చింతలపల్లి, నాచుపల్లి గ్రామాల ఎఈవో ప్రశాంత్,



రైతులు మల్లయ్య, లక్ష్మణ్ నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, రాద్ధాంతం చేయడం ఇకనైనా మానుకోవాలి

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దయ్యాల శ్రీశైలం

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 29.**మీడియా ద్వారా మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంఅని ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందిస్తుందని,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం. అన్నారు. వలిగొండ మండల కేంద్రంలో మాట్లాడుతూ .ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా డబ్బులను ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతిక లోపం వల్ల డబ్బులు ఖాతాలలో జమ కావడం కొంచం ఆలస్యం అయినంత మాత్రాన బీ ఆర్ ఎస్ నాయకులు రాద్ధాంతం చెయ్యడం ఇకనైనా మానుకోవాలని . చిల్లర రాజకీయాలు మానుకొని మంచిని స్వాగతించాలని అదే నిజమైన రాజకీయ నాయకుడి లక్షణం అని హితవు పలికారు.



# మఠంపల్లి ఎం ఇ ఫ్ కమిటీ ఎన్నిక

**మఠంపల్లి, జనవరి 29,(తెలంగాణ పత్రిక )**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల మాదిగ ఉద్యోగుల సమాక్య కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనది. మఠంపల్లి మండల కన్వీనర్ గ చిన్నపంగు విజయ్ మండల కో కన్వీనర్లు సిహెచ్ గురవయ్య మేడి గోవింద్, మార్కపూడి సుధాకర్, మేడి బుంగయ్య,చెడపంగు గోపయ్య,అమరారపు దేవబిక్షం మహిళా కన్వీనర్ మంగళపల్లి పున్నమ్మ గౌరవ సలహాదారులు కలకొండ బ్రహ్మం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు గారు పాల్గొన్నారు.



# చీకుర్తి ఉన్నత పాఠశాలలో తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలంగాణ పత్రిక జనవరి 29**న్యాల్ కల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో ప్రధానోపాధ్యాయులు రేష్మా యాస్మిన్ చేతుల మీదుగా తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి హంస రాజేశ్వరి సురేఖ నీలకంఠయ్య సుధాకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఉపాధ్యాయులు స్వప్న సి ఆర్ పి రాజు తదితరులు పాల్గొన్నారు



# ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

జనవరి 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఅనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74 హాట్ స్పాట్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.యాక్సిడెంట్ అయిన తరువాత చాలా మంది భయపడతారని కానీ ఆ సమయంలో ధైర్యంతో ముందుకు వెళ్ళి ఒక ప్రాణం కాపాడితే వాళ్లు జీవితాంతం మిమ్మల్ని మర్చిపోరని తెలియజేశారు. మనిషి ప్రాణం చాలా విలువైనదని ఆపద సమయంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ తీసుకొని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలని కార్యక్రమానికి వచ్చిన సోషల్ సర్వీస్ రెస్పాండ్ సభ్యులకు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఏర్పాటు చేసిన సిపిఆర్ బొమ్మపై స్వయంగా సిపిఆర్ చేశారు.అలాగే




ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డాక్టర్స్ పోలీస్ అధికారులు , సోషల్ రెస్పాండ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుగా సాగుతున్న విదేశీ అమ్మాయిలతో సెక్స్ రాకెట్ గుట్టురట్టు చేసిన మాదాపూర్ ఎస్ఓటి .

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 29 (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలిలో బాబు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టురట్టయింది, పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో వ్యభిచార కేంద్రంపై మాదాపూర్ ఎస్ఓటి, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పోలీసులు దాడి చేసిన 9 మంది విదేశీ యువతులను అదుపులోకి తీసుకుని స్టేట్ హెూమ్ కు తరలించారు, వీరంతా కెన్యా, టాంజానియా, బ్యాంకాక్ కు చెందిన యువతులుగా గుర్తించారు,గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచార గృహాన్ని నడుపుతున్న నిర్వాహకులు ఇతర దేశాలకు చెందిన యువతులతో ఆన్లైన్ వెబ్ ద్వారా ఆర్గనైజ్డ్ గా వ్యభిచారం చేయిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు,గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌలిదొడ్డి టీఎన్జీవో కాలనీలో ఓ ఇండిపెండెంట్ హౌస్లో ఈ సెక్స్ రాకెట్ నడిపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు,పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు



సదరు ఇంటిపై దాడి చేసి,సెక్స్ రాకెట్ గుట్టును రట్టు చేశారు,ఈ దాడిలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి,ఆ నివాసంలో ఎక్కువ సంఖ్యలో విదేశీ యువతులే ఉండటం గమనార్హం,అయితే వ్యభిచార గృహ నిర్వాహకుడు పరారీలో ఉన్నాడు,ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి...

కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజా డిమాండ్. చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 29. చంద్రుగొండ మండల పత్రిక సమావేశంలో రాయి రాజా మాట్లాడుతూ. ప్రజా వాగ్గేయకారుడు అంబేద్కర్ వాది గద్దర్ పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా, కార్మికులు కష్టజీవులు విద్యార్థులు, దోపిడీ శక్తులు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పాట అల్లి పాడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాట మాటలతో సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా చరిత్రలో మిగిలి పోతారని. బిజెపి అవార్డులు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వం




ఇస్తుందని మీ పార్టీతో ఎవరైతే లాయల్ గా వ్యవహరిస్తారో వారికి అవార్డులు గద్దర్ యూనివర్సల్ పర్సన్ ఆయన పేరని అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతుంది. ఇలాంటి వ్యాఖ్యలు మీకే వదిలేస్తున్నాం. మీ వ్యాఖ్యలు వెనకకు తీసుకోకపోతే బిజెపి బండి సంజయ్ కు రాబోయే రోజుల్లో తీవ్ర గుణపాఠం తప్పదని వారు అన్నారు..

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

సిరిసిల్ల, జనవరి 29,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల .జిల్లా సిరిసిల్ల పట్టణంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ , విజ్ఞాన వర్ధిని %యూజ% 2000 బ్యాచ్ విద్యార్థుల సౌజన్యంతో సిరిసిల్ల శివారులో నివసిస్తున్న 50 నిరుపేదల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని సమాజంలోని అసమాన తలను తొలగించాలని ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీహరి కిరణ్, వేణు, దుర్గాప్రసాద్, ప్రేరణ స్వచ్చన సంస్థ ప్రతినిధులు అన్నారపు వేణుగోపాల్,నీలి సంతోష్, బూర సతీష్ ,శ్రవణ్,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్ధాలు 60 మోసాలు

**-ప్రజా పాలన సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను**
**-మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 29)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో, బీజేపీ మండల అధ్యక్షులు పరశు రామ్ ఎడపల్లి, అధ్యక్షతన కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో, " ఆరు అబద్దాలు – అరవై ఆరు మోసాలను కొనసాగిస్తూ, ప్రజా పాలన పేరుతో నయవంచన పాలన కొనసాగిస్తూ, సంక్షేమ పథకాల అమలులో తీవ్ర వైఫల్యం చెందుతున్న క్రమంలో, గ్రామసభల పేరిట ప్రజలను త్రిశంకు స్వర్గంలో కొట్టు మిట్టాడేలా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిరసనగా బోయినిపల్లి మండల కేంద్రంలో బీజేపీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగినదిలి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏడపల్లి పర్శురాం,మాట్లాడుతూ జనవరి 26న రాత్రి 12 గంటలకు డబ్బులు వేస్తామని అన్నడు రేవంత్ రెడ్డి.. కానీ ఇప్పటివరకు రూపాయి పడలేదు.రుణమాఫీ, రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు, అన్నీ బోగస్ అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2023 యాసంగి పంటకు రైతు భరోసా 2,500 బాకీ పెట్టిందని, వానాకాలం ఒక్కో ఎకరానికి 7,500 బాకీ పడ్డది.ఒక్కో రైతుకు ఎకరాకు రూ.17,500 బాకీ ఉన్నది. కాంగ్రెస్ రైతులను నిలువునా మోసం చేసింది.కాంగ్రెసోళ్లు మళ్లీ ఓట్ల కోసం వస్తారు. నిలదీయండి అని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహ చారి, అమిరిసెట్టి గంగయ్య, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, బ్రహ్మ ప్రసాద్, శరత్, రజినీకాంత్, సాయుకుమార్, స్వామి, పర్సయ్య, తిరుపతి, అనిల్, వెంకటేశ్, ప్రసాద్, ధర్మేంద్ర, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి...

# మానేరు తీర ప్రాంతంలో.. "జాతర"ల సందడి.

జన ప్రవాహంగా మారిన తీర ప్రాంతం.రాజన్న సిరిసిల్ల బ్యూరో. జనవరి 29. తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని మానేరు పరివాహక ప్రాంతంలో జాతరల శోభ సంతరించుకుంది. జన ప్రవాహంగా మారి తీర ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. మఘ అమావాస్య ను పురస్కరించుకుని బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానేరు పరివాహక ప్రాంతంలో నెలకొన్న ఆలయాల్లో జరిగిన జాతర్ల కోసం జనం భారీగా తరలివచ్చారు. జిల్లాలోని గంభీరావుపేట్ మండల కేంద్రంలో ప్రారంభమై మానేరు పరివాహ ప్రాంతాల్లోని జంగమయ్య గుట్ట ఆలయం నుంచి మొదలుకొని లింగన్నపేట్, ముస్తాబాద్ మండలం, ఎల్లారెడ్డిపేట తీర ప్రాంతాల్లోని అనేక ఆలయాల్లో జరిగిన జాతర్ల కోసం జనం భారీగా తరలి వచ్చారు. ప్రధానంగా సిరిసిల్ల జిల్లా కేంద్రాలు మానేరు పరివాహక ప్రాంతంలోని గంగాభవాని ఆలయంతో పాటు మడేలేశ్వర స్వామి, శాంతినగర్ బైపాస్ శివారులోని శ్రీ రామప్ప రామలింగేశ్వర ఆలయాలను సందర్శించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానేరు ప్రవాహనులు కలిసే మూల వాగు ను ఆనుకొని ఉన్న కోనరావుపేట్ మామిడి పల్లి శివారు అటవీ ప్రాంతంలోని రామాలయం, నాగారం ప్రాంతంలోని జాతర ప్రత్యేకంగా నిలిచాయి. ఆయా ఆలయాలలో ప్రముఖులు,ప్రజలు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దాడి చేసిన వారిపై స్థానిక ఎమ్మెల్యే క్రమశిక్షణ చర్యలు

పార్టీల పేరుతో దాడులు చేసుకోవడం హేయమైన చర్య. దాడిని ఖండించిన ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర..చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 2 గణతంత్ర దినోత్సవం రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో పార్టీల పేరుతో ఆదివాసీలు ఆదివాసీలపై దాడులు చేసుకోవడం సరికాదని, ఇలాంటి సంస్కృతి ప్రోత్సహించడం మంచిది కాదని, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర పేర్కొన్నారు. తలకు తీవ్రమైన గాయమై ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న పొడియం రవిని బుధవారం పరామర్శించి,వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి దాడులు ప్రోత్సహించే ఆదివాసులపై సంఘ పరమైన చర్యలు తీసుకుంటామని, అధికార పార్టీకి చెందిన వ్యక్తులపై స్థానిక ఎమ్మెల్యే



వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని , దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఉన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయం లో అన్నదానం.

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 29 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరి హరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అమావాస్య పురస్కరించుకొని బుధవారం అన్నదాన కార్యక్రమం దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశి క్రిష్ణ రెడ్డి నిర్వహించారు.ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.భక్తులు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదాత కోసం భాగస్వామ్యం కావాలని కోరారు.స్వామి కృప,శుభాలు కలగాలని బుధవారం అయ్యప్ప పూజలు చేయడం జరుగుతుంది.ఆలయం లో గోమాత గ్రాసం కు సహకరించాలని



ఆయన అన్నారు.

# లిఖిత'కువిలేజ్ ఇన్నోవేషన్ అవార్డు.

**-పేరెంట్స్ కు అందజేసిన జి.పి కార్యదర్శి శరత్**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 29: గ్రామాల్లో ఆవిష్కరణల పై అవగాహన కోసం ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ఆన్ లైన్ పోటీ ప్రదర్శన లో మహబూబాబాద్ జిల్లా నుంచి నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన రుద్రారపు లిఖిత ఎంపికై విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు గెలుచుకుంది. బిటెక్ 3వ,సంవత్సరం చదువుతున్న లిఖిత అధునాతన గుప్తీకరణ ప్రమాణం ప్రాజెక్టును విజయవంతంగా ప్రదర్శించడంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్( టి జి ఐ సి) విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు ప్రకటించి గౌరవించింది.గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి శరత్ గ్రామస్తుల మధ్య లిఖిత పేరెంట్స్ కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు అందజేశారు.దీంతో



గ్రామస్తులు లిఖితను అభినందించారు.కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, పెరుమాండ్ల మల్లేశం,వీరెంకులు అంగన్వాడి టీచర్లు ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిఎంఈ ని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

జనవరి 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంతెలంగాణ రాష్ట్ర డిఎంఈ డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ ని వారి కార్యాలయంలో కలిసి జగిత్యాలలో ఎంసిఎచ్, జిజిఎచ్ లకు సూపరిండెంట్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా మారిందని జగిత్యాల హాస్పిటల్ కు ప్రజల శ్రేయస్సు కోసం సూపరిండెంట్ నియామకం త్వరితగతిన చేపట్టాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట డిఎంఈ అకాడమిక్ శివరామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# మామిడిపల్లిలో మొదలైన మాఘమాసం జాతర

కోనరావుపేట, జనవరి 29,(తెలంగాణ పత్రిక)మాఘ మాసం జాతర రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి సీతారాముల సన్నిధిలో కనుల పండుగగా జరుగుతుందని అర్చకులు కృష్ణ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించి సీతారాములను దర్శించుకోవడం ద్వారా సకల శుభాలు కలుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం మాఘ మాస జాతర అత్యంత వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ముందుగా కొనరావుపేట ఎమ్మార్వో కుటుంబ సమేతంగా వచ్చి సన్నిధిలో జాతర ప్రారంభ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. క్యూలైన్ల లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ అధికారులు,ఎస్సై ప్రశాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.ఆలయ ఏఈఓ లు గుట్ట శ్రావణ్, బ్రాహ్మణ



శ్రీనివాస్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామకృష్ణారావు, ఆలయ పర్యవేక్షకులు వెంకటప్రసాద్, ఇన్స్పెక్టర్ నాగురి నరేందర్, పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలందించాలి.





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. బుధవారం వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాత వర్నిలో ప్రాథమిక పాఠశాల, గురుకులాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సీహెచ్?సీలో లేబరేటరీ రూమ్, ఇన్?పేషెంట్? వార్డు, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్?లను పరిశీలించారు. రోగులందరికీ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని.. మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, గురుకులాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూమ్?లో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదుల కొరత ఉందని హెచ్ఎం కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. అదనపు గదుల మంజూరుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. బుధవారం వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాత వర్నిలో ప్రాథమిక పాఠశాల, గురుకులాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సీహెచ్?సీలో లేబరేటరీ రూమ్, ఇన్?పేషెంట్? వార్డు, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్?లను పరిశీలించారు. రోగులందరికీ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని.. మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, గురుకులాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూమ్?లో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదుల కొరత ఉందని హెచ్ఎం కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. అదనపు గదుల మంజూరుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# లక్ష్మణ్ కు స్వాగతం పలికిన బిజెపి నేత నెమలికొండ వేణుమాధవ్.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 29)బిజెపి ఎంపీలు లక్ష్మణ్ కొండా విశ్వేశ్వర రెడ్డి లు జహీరాబాద్లో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా సదాశివపేటలో బిజెపి నేత నెమలికొండ వేణుమాధవ్ ఆధ్వర్యంలో ముంబై నేషనల్ హైవేపై బిజెపి నాయకులు స్వాగతం పలికారు. బిజెపి రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నేత మర్రి శశిధర్ రెడ్డిలకు స్వాగతం పలికి శాలువాలతో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్ తో పాటు బిజెపి నేతలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆదిత్య, జిల్లా జనరల్ సెక్రటరీ మాణిక్ రావు మెదక్ పార్లమెంట్ కన్వీనర్ సంగమేశ్వర్ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ శేఖర్ శ్రీకాంత్ క్రిష్ణ శ్రీశైలం ఉప సర్పంచ్ శ్రీశైలం శేఖర్ ప్రశాంత్ శివలింగం ప్రసాద్ సుభాష్ నగేష్ నాగన్న కాశినాథ్



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

జగిత్యాల జనవరి 29(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘము లో సభ్యులందరు కలిసి అధ్యక్షులుగా చందనగిరి రమేష్, వైస్ ప్రెసిడెంట్ గాలిపెల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్,కోశాధికారిగా ఎదురు గట్ల రవీందర్, గౌరవసలహాదారులుగా కొడిమ్యాల లింగమూర్తి, మండలోజి శ్రీనివాస్, కొడిమ్యాల శంకరయ్య,చందనగిరి మనోహర్, కొడుమ్యాల శంకర్, శ్రీపాద లక్ష్మీనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల కోసం నా వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని, నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో



విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, యువకులు, సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైలులో భారీగా నల్లబెల్లం పట్టివేత...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 రైలులో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. నిజామాబాద్? రైల్వే స్టేషన్?లో దేవగిరి, నాందేడ్? %-% సంబల్?పూర్? ఎక్స్?ప్రెస్? రైళ్లలో తనిఖీలు చేపట్టామన్నారు. జనరల్ కోచ్?లలో సీట్ల కింద పెట్టిన 19 నల్ల బెల్లం సంచులు, పటిక స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అవి ఎవరు తరలిస్తున్నారనే వివరాలు తెలియరాలేదన్నారు. నల్లబెల్లం విలువ రూ.3.80లక్షలు, పటిక విలువ రూ.11,900 ఉంటుందని తెలిపారు. వాటిని బుధవారం ఎక్సైజ్? పోలీసులకు అప్పగించామని చెప్పారు.



# తాను నాయక్ ఆశయాలు కొనసాగిద్దాం: బంజారా నాయకులు

తాను నాయక్ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ పాలకుర్తి జనవరి 29(తెలంగాణ పత్రిక):బుధవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో నియోజకవర్గ బంజారా నాయకుల ఆధ్వర్యంలో భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం రజాకార్లకు ఎదురోడ్డి తన ధీరత్వాన్ని ప్రదర్శించిన తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధుడు, బంజారా జాతి ఆదర్శప్రాయుడు జాటోత్ తాను నాయక్ విగ్రహ ఆవిష్కరణ స్థలం దగ్గర భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గంలోని వివిధ మండలాల బంజారా ముఖ్య నాయకులు తాను నాయక్ఆశయాలను,లక్ష్యాలను కొనసాగిస్తామని,తాను నాయక్ పోరాట స్ఫూర్తిని కొనియా డుతూ భవిష్యత్ తరాలకు తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తామని,వారి ఆశయ సాధనకు కావలసిన కార్యాచరణను నిర్దేశించుకొని ఎల్లవేళలా కృషి చేస్తామని ముక్తకంఠంతో తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్ , ధరావత్ రాంసింగ్ నాయక్,ధరావత్ యాకుబ్ నాయక్ బోడ గోవర్ధన్ నాయక్



, ధరావత్ మహేష్ నాయక్, గుగులోత్ లక్ పతి , బానోత్ రమేష్ నాయక్ , భూక్యా కిషన్ నాయక్ ,ధరావత్ రాజ్ కుమార్ నాయక్ బానోత్ మహేందర్ నాయక్ లకావత్ రవి నాయక్ ,భూక్యా సురేష్ నాయక్, ధరావత్ ప్రవీణ్ నాయక్,,హాపవత్ నరేష్ నాయక్, ధరావత్ సోమన్న నాయక్ బంజారా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి...

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 29. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు మీర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో నిరాసన ధర్నా కార్యక్రమం చేపడుతూ పంజాబ్ లోని అమృత్సర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. పంజాబ్ రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను రక్షణ లేకుండా పోతుందని మండిపడ్డారు. ఆయన విగ్రహాన్ని పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. ఆ వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకిని మాజీ ఎంపిటిసి సాయిలు మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు పుప్పల సైదయ్య ఖాలే సాయిలు అంబేద్కర్



సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు పాల గంగారాం జీవన్ నిమ్మల రమేష్ మారుతీ శివ శంకర్ గోపాల్ కృష్ణ తుకారాం జ్యోతిపాల్ వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమార్, దిష్టి బొమ్మను దహనం చేసేందుకు యత్నించిన వారిపై కేసు నమోదు చేయాలని పిటిషన్ ఇచ్చిన బీజేపీ నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 29)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో, బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వర్యులు,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, దిష్టి బొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఈరోజు బోయినిపల్లి ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్, కు దరఖాస్తు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహ చారి, అమిరిసెట్టి గంగయ్య, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, గంగాధర్



చారి, బ్రహ్మ ప్రసాద్, శరత్, రజినీకాంత్, సాయికుమార్, స్వామి, పర్శయ్య, తిరుపతి, అనిల్, వెంకటేశ్, ప్రసాద్, ధర్మేంద్ర, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్లకు కుటుంబ భరోసా తప్పనిసరి.

**-అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్.**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 29) ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు కుటుంబ భరోసా సభ్యత్వం తప్పనిసరి అని సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సూఫాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు సదాశివపేట పట్టణంలో అసోసిన్ అధ్యక్షుడు నాగుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ధరల పెరుగుదల కోసం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లలా పరిస్థితి గోరంగా ఉందని. అందుకు ఐక్యత లోపమే అన్నారు. అందుకోసం మనమందరం కలిసికట్టుగా ఓకే తాటిపై నడిచినప్పుడు అందరు ఆర్థికంగా ఎదుగుతారు అన్నారు అందుకోసం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ధరలు పెంచుకోవాలన్నారు. జిల్లా లోని ఫోటోగ్రాఫర్ల సమస్యల కోసం జిల్లాలో పర్యటించడం జరుగుతుందన్నారు. పర్యటన యొక్క ముఖ్య అజెండా... గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫోటోగ్రాఫర్లకు ఐక్యత చేకూర్చటం గురించి.మండల స్థాయి, జిల్లా స్థాయి సంఘాల గురించి అవగాహన వాటి యొక్క ప్రాముఖ్యత. కుటుంబ భరోసా కోసం మీకు అవగాహన మరియు దాని ప్రాముఖ్యత.. జిల్లా బాడీ పూర్తి కూర్పు గురించి మండలాల నుండి సభ్యుల సేకరణ నిర్ణయం గురించి. జిల్లా సభ్యత్వం, మండల సభ్యత్వం, రాష్ట్ర సభ్యత్వం తో ఫోటోగ్రాఫర్ కి చేకూరే ప్రయోజనం. జిల్లాస్థాయిలో ఒకే ధరల పట్టిక మరియు ఐడి కార్డ్ కోసం. జిల్లా నుండి రాష్ట్రానికి ఇద్దరు సభ్యులను పంపడం కోసం మీ ఆసక్తిని బట్టి నిర్ణయించడం. మీ అందరి అభిప్రాయం మేరకు జిల్లా ప్రమాణ స్వీకారం ఎలా చేస్తే బాగుంటుంది.ఇకనుంచి ఏ పోస్ట్ కు తగ్గ ఆ



బాధ్యత నిర్వహించాల్సింది ఆ పోస్ట్ కు స్వీకరించిన వ్యక్తులదే.కుటుంబ భరోసా కు సంబంధించి జిల్లా ప్రతినిధిని ఎన్నుకోవడం గురించి ఇప్పటివరకు జిల్లాకు ఏ మండలాలు గానీ, ఏ పట్టణాలు గానీ, సభ్యులు గాని, ఎలాంటి రుసుము గాని, చెల్లించలేదు. కావున జిల్లా మనుగడ సాధ్యం కాదు. కాబట్టి జిల్లా సభ్యత్వ నమోదు మరియు మండలాల నుండి నెలకు కొంత అమౌంట్ గురించి.పై విధమైన నిర్ణయాలను మీ అందరి సమక్షంలో చర్చించి నిర్ణయం తీసుకోవడానికి జిల్లా పర్యటన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఫోటో వీడియో గ్రాఫర్ సంగం ఆధ్వర్యంలో శాలువాతో జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండాపూర్ అధ్యక్ష కార్యదర్శులు కరణం నాగేశ్వరరావు, అనిల్ గౌడ్,గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, ప్రధానకార్యదర్శిజయచింతన్,జై చరణ్, శ్రీనివాస్, నరేష్, వీరేశం, అశోక్,సంగమేశ్, కృష్ణ, రాజు, తదితర ఫోటోగ్రాఫర్లుఫోటో రైట్ అప్. పట్టణ సమావేశానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కుసన్మానిస్తున్న దృశ్యం

# ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29లంచం తీసుకుంటూ కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్సై సుధాకర్? ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారి వద్ద నుంచి రూ. 12,500 తీసుకుంటూ పట్టుబడ్డాడు. బుధవారం నిజామాబాద్? నగరంలోని వినాయక్ నగర్?లో డబ్బులు తీసుకుంటూ రెండ్?హ్యాండెడ్?గా దొరికాడు. కాగా.. ఎస్సై సుధాకర్? లీవ్?పై నిజామాబాద్?కు వచ్చినట్లు సమాచారం. గత రెండు నెలల క్రితం ఇదే స్టేషన్?లో పనిచేసిన ఎస్సై అరుణ్? కుమార్? ఓ కేసు విషయంలో రూ. 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన విషయం తెలిసిందే.




# అలీసాగర్? ప్రాంతంలో చిరుత కలకలం...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 నగర శివారులోని అలీసాగర్? ప్రాజెక్ట్? సమీపంలో చిరుత సంచారం కలకలం రేపింది. బుధవారం స్థానిక బెరుకు గుట్ట వద్ద చిరుత కనిపించదని సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు బుధవారం పాదముద్రలు సేకరించారు. ఈ ముద్రలు చిరుతవేనా కావా అని తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే గతంలోనూ ఈ ప్రాంతంలో చిరుత సంచరించినట్లు ఆధారాలున్నాయని.. స్థానికులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్? బీట్? ఆఫీసర్లు ప్రతాప్?, ప్రవీణ్?లు పేర్కొన్నారు.



# బొమ్మ కంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 29వ్యవసాయ కార్మిక సంఘం మండల ముఖ్య సభ్యులతో ఎస్ రెడ్డి భవన్ లో బొమ్మ కంటే లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి కార్మికులను భరోసాగా ఉండేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అధికారులు హస్తం నేతల పాలు చేస్తున్నారని ఆరోపణ చేశారు.ఆయా జిల్లా కలెక్టర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో జరిగిన అవకతోకలపై విచారణ జరిపి పూర్తిస్థాయిలో గ్రామాలలో కడు నిరుపేదలకు ఇవ్వాలనివారు డిమాండ్ చేశారు. ప్రతి గ్రామాన్ని మరల సర్వే చేయాలని, గతంలో పటేల్ గూడెం ఉన్నవారికి ఇండ్లు ఇవ్వడం జరిగింది.దీనికి సంబంధించిన అధికారి సరియైన సమయంలో ఎంక్వయిరీ చేయలేదని,అన్ని గ్రామాల్లో ఉన్నవారికి ఇల్లు వచ్చాయని,ఉన్నవారికే రేషన్ కార్డులు వచ్చాయని,ఉపాధి హామీ పనిలో వచ్చే పని చేసిన వారికి సెంటు భూమిలేని వారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని,దీనితో పాటు భూములు ఉన్న వారికి కూడా ఈ పథకంలో పేర్లు జోడించారు.వెంటనే అర్హులను గుర్తించి వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గ్యార అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు గ్యార భాస్కర్ పొన్నం లక్ష్మయ్య లాజరస్ ఇసాక్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఏ క్యాలెండర్ ఆవిష్కరణ ...

ఏటూరునాగారం జనవరి29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న ఆదేశాల మేరకు,ఏటూరు నాగారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సంవత్సర -2025 క్యాలెండర్ ను టీడబ్ల్యూజేఏ ఏటూరు నాగారం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారంసీఐశ్రీనివాస్,ఎస్సైతాజుద్దీన్,సిబ్బందితోఆవిష్కరించారు.క్యాలెండర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధ్యక్షుడు రవీంద్రనాథ్ ఠాగూర్ , టీడబ్ల్యూజేఏ జిల్లా జనరల్ సెక్రటరీ శివలింగంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థుల ర్యాలీ

**-ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థులకు వివరణ**

**-ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు**

పాలకుర్తి జనవరి 29(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ మానవహారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ , విద్యాశాఖ సంయుక్తంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎం ఎల్ ఏ యశస్విని రెడ్డి చేతులమీదుగా డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్, సీఐ మహేందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య, ట్రస్మా జనగామ జిల్లా సెక్రటరీ, సుధా హై స్కూల్ కరస్పాండెంట్ కం ప్రిన్సిపాల్ రాపాక విజయ్, ప్రగతి విద్యా నిలయం కరెస్పాండంట్ వెంకటేశ్వర్ రావు, సిద్ధార్థ విద్యా నిలయం కరస్పాండెంట్ రవీందర్,



మహర్షి విద్యా నిలయం డైరెక్టర్ నరేందర్ రెడ్డి, పోలీస్ శాఖ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుకల చిన్నమ్మ జాతర..

మల్లాపూర్ జనవరి 29 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని సంగేమ్ -శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీ శ్రీ చిలుకల చిన్నమ్మ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దీనిలో భక్తులు ప్రతి సంవత్సరం అమ్మవారి గుడి దగ్గరికి అధిక సంఖ్యలో వెళ్లి మొక్కలు చెల్లించుకుంటారు.ఈ దేవతను మొక్కడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అందుకే చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి తమ తమ కోరికలను దేవత ముందు ఉంచి భక్తితో కొలుస్తారు.దీనికి గాను ముందుగా పవిత్రమైన గోదావరి నది తీరాన గంగ స్నానం చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలతో సంగేమ్ గ్రామం నుండి ఊరేగింపుగా బయలు దేరి గుడి కి చేరుకొని భక్తులు



పూలదండలు వేయడంతో ఇట్టి కార్యక్రమం ముగుస్తుంది .

# శ్రీ సీతారాముల 12వ వార్షికోత్సవాలు ప్రారంభం

మఠంపల్లి, జనవరి30,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి సమీపంలో గల సాగర్ సిమెంట్స్ పరిశ్రమ సము దాయంలో ఉన్న శ్రీసీతా రామ చంద్రస్వామి దేవాలయ 12వ వార్షికోత్సవం బుధవారం నుండి వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం విశ్వక్సేనఆరాధన , పుణ్యహవచనం,అంకురార్పణ,అగ్నిముఖం,గరుడద్వాజారోణం,గరుడ ప్రసాదం,సాయంత్రం విశేష హెూమములు, వార్షిక కళ్యాణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిశ్రమ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 టాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. పోలీసు, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని శ్రీరామ గార్డెన్?లో? అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో పాటు కాలనీలో వాహనదారులకు హెల్మెట్?పై అవగాహన కల్పించాలన్నారు. కొందరు పాఠశాల స్థాయిలోనే నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు




నడుపుతున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, డీసీపీ బస్వారెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు రూల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీసీ ఉమామహేశ్వరరావు, ఎంవీఐ కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11 మంది నకిలీ వైద్యులపై కేసు నమోదు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రభుత్వం జనవరి 29 ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 11 మంది నకిలీ వైద్యులపై టీజీఎంసీ కేసు నమోదు చేసింది. నిజామాబాద్, కామారెడ్డిలో గత నెల తెలంగాణ వైద్య మండలి అధికారులు తనిఖీలు నిర్వహించారు. వైద్యులుగా చలామణి అవుతున్న 11 మంది ఆర్ఎంపీలను గుర్తించి 319(2), 318(4), బి ఎన్ ఎస్, 20(%ఱఱ%), ఆర్ / డబ్ల్యూ 22 టీఎంపీఆర్, ఎన్ఎంసీ చట్టం 34, 54 ప్రకారం కేసు నమోదు చేశారు. డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు నకిలీ వైద్యులను రిమాండ్ చేశారు.ఎంబీబీఎస్ ఉండాల్సిందే..అల్లోపతి వైద్యం చేయాలంటే కనీస విద్యార్హత ఎంబీబీఎస్ చేసి ఉండాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ డా: శ్రీనివాస్ స్పష్టం చేశారు చేశారు. అలా కాకుండా ఎవరు అల్లోపతి/మోడర్న్ మెడిసిన్ ప్రాక్టీస్ చేసినా ఎన్ఎంసీ చట్ట ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానాకు శిక్షార్హులని పేర్కొన్నారు.కేసు నమోదు అయిన నకిలీ వైద్యుల వివరాలు..బాన్సువాడ పోలీస్ స్టేషన్ :1.బొడ్డు వెంకట్ రెడ్డి -శ్రీ సాయి శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్2.వి.సురేష్ -గౌరీ శంకర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్3.ఎం.ప్రకాష్ %-% వెంకట సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్డిచ్




పల్లిపోలీస్ స్టేషన్ :4.ఆర్.రాజశేఖర్ -మానస హాస్పిటల్5.ఎం.వెంకటేశ్వర్ %-% మణికంఠ ఫస్ట్ ఎయిడ్ సెంటర్6. ఎస్.దత్తాద్రి %-% ప్రశాంత్ క్లినిక్7. ?గోలి సందీప్ %-% శ్రీ లక్ష్మి నరసింహ క్లినిక్(రిమాండ్ చేయబడ్డారు)ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ :8.కానుల గంగాధర్ -శ్రీ సాయి గంగ క్లినిక్మాక్లూర్ పోలీస్ స్టేషన్ :(మంచిప్ప గ్రామం)9.సూర మహేష్ కుమార్ %-% సూర ఫస్ట్ ఎయిడ్ సెంటర్10.ఎం. విట్టల్ సింగ్ -ప్రగతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్.నిజామాబాద్ 5%ష్ట్ర% టౌన్ పోలీస్ స్టేషన్ :నిజామాబాద్ 5%ష్ట్ర% టౌన్ పోలీస్ స్టేషన్

# అనాధాశ్రమానికి చేయూతను అందించిన శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్

జగిత్యాల జనవరి 29(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): ఒకరికి సహాయం చేస్తే ఆ సహాయం మళ్ళీ మనకు తిరిగి చేరుతుందనేమో అనుకున్నారేమో ఆ స్కూలు పిల్లలంతా కలిసి ఒక్కొక్క రూపాయి పోగు చేసి తల్లి తండ్రులేని అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం అందించారు. రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్వుడ్ పాఠశాలకు చెందిన మూడవ తరగతి నుండి 8వ తరగతికి చెందిన విద్యార్థులు అందరూ ఒక్కటిగా ఏకమై మొత్తం 16100 గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఎండి హెచ్ డబ్ల్యు ఎస్ అర్ఫన్స్ హెూమ్ అనాధ పిల్లల ఆశ్రమానికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని,



పిల్లలు పాల్గొన్నారు.

# లిఫ్స్ సంస్థ అధ్వర్యంలో...

భూ భారతి చట్ట అవగాహన -సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారుపాలకుర్తి జనవరి 29(తెలంగాణ పత్రిక): పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో భూభారతి చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ , భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు..సదస్సులో ప్రతినిధులు విరివిగా ప్రసంగించారు. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రైతుల హక్కులు మరియు భూ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భూమి సునీల్ భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ చర్యలను వివరించారు..లిఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహాయపడు తుందని తెలిపారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని వివరించారు.రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల హక్కులు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలరని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు న్యాయ పరంగా ఎంతగానో సహాయపడుతుందని వివరించారు.భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ, భూ హక్కుల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారం వంటి అంశాలు ఎలా సులభతరం అవుతాయో వివరించారు. రైతులు ఈ



చట్టం ద్వారా పొందగల ప్రయోజనాలను వివరించారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టాలలో మార్పులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భూ భారతి చట్టం ఈ మార్పులకు దోహదం చేస్తుందని తెలిపారు.నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భూ భారతి చట్టం అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవో లు, ఎమార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు, సీనియర్ నాయకులు, రైతు సోదరులు, యువ నాయకులు, యువ రైతులు, మహిళ రైతులు, తదితరులు, పాల్గొన్నారు..

# జాతీయ స్థాయి టెన్నికోట్ కు సైనిక్ విద్యార్థి ఎంపిక

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 29 కరీంనగర్ లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో జరిగిన టెన్నికోట్ రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు చెన్నై లో జరిగే నేషనల్ లెవెల్ టెన్నీకోట్ జూనియర్ ఛాంపియన్ షిప్ కు చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన 12వ గ్రేడ్ విద్యార్థి మాస్టర్ కె.బలరాం ఎంపికయ్యాడు . ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, శ్రీనివాస్ ఎస్వీపీ , ప్రమోద్ రాజు జేవీపీ , ఇనాక్ బాలసుందర్రావు పీడీ , విక్రమ్ పి ఈ టి మరియు సిబ్బంది అభినందించారు .



# ఊరుకొండపేట ఆంజనేయ స్వామి సన్నిధిలో యూత్ కాంగ్రెస్ నాయకులు

ఊరుకొండ జనవరి 29 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీశ్రీశ్రీ పబ్బాతి ఆంజనేయ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం స్వామివారి అభిషేక పూజలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు తూడి అనిల్ రెడ్డి, జడ్చర్ల అసెంబ్లీ యువజన మాజీ అధ్యక్షులు గంట వంశీధర్ రెడ్డి,యువజన నాయకులు వంశీచారి ప్రత్యేక పూజలో పాల్గొని అభయుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఉరుకొండ మండలం కాంగ్రెస్ మాజీ యువజన అధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుంజ ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను సన్మానించారు.

# గ్రామాల్లో ఉండలేక పోతున్నాం...



జగిత్యాల జనవరి 29(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో ను కలిసి మేము గ్రామాల్లో ఉండలేక పోతున్నామని,తమను ఉపాధి కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో మమ్ములను ఎందుకు ఎంపిక చేయలేదని ఎక్కడ కనబడితే అక్కడ దూషిస్తున్నారని వినతిపత్రం అందజేశారు.మీకు ఇష్టమైన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేశారని,మేము కూడా ఉపాధిహామీ కూలీకి వచ్చామని,ఎందుకు తమను ఎంపిక చేయలేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసి గుంట వ్యవసాయ భూమిలేని నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులను గ్రామీణాభివృద్ధి శాఖ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేశారని,ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లను,మేట్లను ఎవరైనా దూషించిన ఇబ్బందులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు భూక్యా తిరుపతి,మహమ్మద్ నజీర్, కనికరపు లక్ష్మణ్, మామిడిపెల్లి మహేష్, మల్లేశం,శ్రీనివాస్,నర్సయ్య, తిరుపతి,రవి తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారానికి ఆర్థిక సహాయం...



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 29: వెటర్నరీ వైద్యురాలు డా.సౌమ్య మండలంలోని కోమటిపల్లి జడ్పీహెచ్ఎస్ 10వ, తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పురస్కరించుకొని స్నాక్స్ కోసం బుధవారం రూ.2000ల ఆర్థిక సహాయం అందించారు.అదే పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు రంగయ్య సార్ కూతురు డా.సౌమ్య ను ఆ పాఠశాల ఏఏపిసి చైర్మన్ కొట్టం చామంతి ఉపాధ్యాయులు ఇల్లెందులనరేందర్,మాధవ్,రాజయ్య,బలరాం,శ్రీనివాసరెడ్డి,మధు,ద యాకర్ లు డా.సౌమ్య, రంగయ్యలను అభినందించారు.

# శ్రీ సీతారాముల 12వ వార్షికోత్సవాలు ప్రారంభం



మఠంపల్లి, జనవరి29(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి సమీపంలో గల సాగర్ సిమెంట్స్ పరిశ్రమ సము దాయంలో ఉన్న శ్రీసీతా రామ చంద్రస్వామి దేవాలయ 12వ వార్షికోత్సవం బుధవారం నుండి వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం విశ్వక్సేనఆరాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ, అగ్నిముఖం,గరుడద్వాజారోణం,గరుడ ప్రసాదం,సాయంత్రం విశేష హెూమములు, వార్షిక కళ్యాణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిశ్రమ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి చెన్నై పాలెం 13వ బొడ్రాయి ముత్యాలమ్మ ఎల్లమ్మ వార్షికోత్సవం



మఠంపల్లి, జనవరి 29,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఉమ్మడి చెన్నాయి పాలెం లో ముత్యాలమ్మ, యల్లమ్మ, బొడ్రాయి 13వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్, మాజీ జడ్పిటిసి నీలా మంజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు తులసి రామ్ నాయక్మండల, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాలోతు ప్రేమ్ కుమార్,మాజీ సర్పంచులు భూక్య నాగు నాయక్,బానోతు నాగు నాయక్,మాలోతు నాగు నాయక్,భూక్య భరత్, సిరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బానోతు నాగు నాయక్,మాలోతు జ్యోతి శ్రీను నాయక్,భూక్య సీతా రవీందర్ నాయక్,పున్నా నాయక్,వీరన్న నాయక్,నాగేశ్వరరావు,భూక్య లోకనాథం నాయక్,భూక్య గోవర్ధన్ నాయక్,కుక్కడపు హనుమాన్ సింగ్,భూక్య రాహుల్ నాయక్,మాలోతు చింటూ నాయక్, మాలోతు రవీందర్ నాయక్, మాలోతూ దశరథశంకర్ నాయక్, సక్రు నాయక్,మాంగు నాయక్,బానోతు లచ్చిరాం,బాణోతు ఆలీ,మలోతు భజ్జు రామచంద్రు,యూత్ అధ్యక్షులు బానోతు సతీష్ నాయక్,స్వామి ఈశ్వర్,అభిరామ్ భూక్యా సత్యనారాయణ డెభ నంద మొదలైన వారు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ కరపత్రాలావిష్కరణ..



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 29:సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ)ఆధ్వర్యంలో మండలంలోని శనగకుంట తండాలో ఆ పార్టీ నాయకులు గిరిజనులతో కలిసి ఫిబ్రవరి 20న,చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు.ఆ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి, మూడుగుల్ల లింగన్న మాట్లాడుతూ.. ప్రభుత్వం 420 హామీలిచ్చి ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. కార్యక్రమంలో తొట్టి హరీష్,చిర్ర యాకన్న,నక్క యాకన్న,యుగంధర్ మైబు సోమల శ్రీను లక్ష్మణ్ రాములు బాలాజీ అమ్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మందమర్రి టౌన్ జనవరి 29 (తెలంగాణ పత్రిక) మందమర్రిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు పిట్ట లక్ష్మణ్ పటేల్,చీట్ల సత్యనారాయణ,ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి,యువజన అధ్యక్ష కార్యదర్శులు రాకం సంతోష్, గాండ్ల సంజీవ్,ఉపాధ్యక్షులు మిట్ట సూర్యనారాయణ,దాసరి జనార్ధన్,తేండ్ర శ్యామ్,మాదాసు కుమార్,నల్లుల వెంకటేష్, రామిడి కుమార్, కోల శ్రీనివాస్, పోలు శ్రీనివాస్,పదారి శ్రీధర్, సకినాల శంకర్,గాండ్ల రవి,గాండ్ల సదానందం, తోట సురేందర్, ఆర్టిపి వేణు, సంతోష్ తుపాకుల శ్రీనివాస్,సాతిని శ్రీనివాస్, బొలిశెట్టి రాజన్న,ఎం శ్రీనివాస్, మేడిపల్లి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు

# పొమ్మంటారా చెప్పు.. ఊరు ఖాళీ చేసి పోతం...





**- అధికారుల తీరుపై బిఆర్ఎస్ నాయకుని ఆగ్రహం.**

**- ఉద్రిక్తతల మధ్య"చిత్ర" బార్ సీజ్.-జిల్లాలో చర్చనీయం.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. జనవరి 29. (తెలంగాణ పత్రిక). రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులు చిత్ర బార్ సీట్ చేయడం ఉద్రిక్తతలకు దారి తీసింది. "ఊళ్లో ఉండమంటారా ఖాళీ చేసి పొమ్మంటారా అంటూ బిఆర్ఎస్ నాయకులు చక్రపాణి అధికారుల వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ బైపాస్ సమీపంలోని చిత్ర బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు మున్సిపల్ డ్రైనేజీ కాలువను కబ్జా చేసి వాడుతున్నారని మున్సిపల్ అధికారులు బార్ ను సీట్ చేసేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో మునిసిపల్ అధికారులతో నోటీసులు ఇవ్వకుండా ఎలా సీజ్ చేస్తారంటూ బిఆర్ఎస్ నాయకులు చక్రపాణి వాగ్వాదానికి దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఇరు వర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. టిఆర్ఎస్ నాయకులు చక్రపాణి కుమారుని పేరుపై ఉన్న చిత్ర బార్ సీజ్ చేసిన విషయం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# ఇర్విన్ లో మేకలు అపహరణ..

మాడ్గుల : మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య ఇంటి ముందు ఉన్న మేకల దొడ్డిలో ఒక మేక రెండు పిల్లలు మంగళవారం రాత్రి అపహరణకు గురైనట్టు బాధితుడు తెలిపాడు.ఆయన తెలిపిన వివరాల మేరకు రోజు మాదిరిగా మేకలను ఇంటి ముందు ఉన్న దొడ్డిలో ఉంచి రాత్రి సమయంలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ఒక మేక రెండు పిల్లలను సుమారు 25 వేల విలువగల మేకలు అపహరణకు గురైనట్టు బాధితులు వాపోయారు.ఈ విషయంపై మాడ్గుల పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేసినట్టు ఆయన చెప్పారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహస్థాపనకు హామీ ఇచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్,జనవరి 29(తెలంగాణ పత్రిక)నూతనకల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి 2,50,000రూపాయలు అందిస్తానని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, గౌడ సొసైటీ సంఘ సభ్యులతో అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ సంఘం సభ్యులుబండపల్లి శ్రీనివాస్ గౌడ్ బూడిద మల్లయ్య గౌడ్ మొగుళ్ల శ్రీరాములు గౌడ్ బండ పెల్లి లింగయ్య గౌడ్ మొగుళ్ళ వెంకన్న బండపల్లి సాయిలు బండపల్లి సాగర్ బండపల్లి యాదగిరి మొగుళ్ళ రమేష్ బండ పెల్లి శ్రీరాములు బత్తిని నారాయణ బండపల్లి చంద్రయ్య బండపల్లి చందు బండి సోమయ్య బండి మహేష్ ఉడుగుల బుల్లిస్ బండపల్లి సంపత్ బండపల్లి మహేష్ బొల్లెపల్లి ఉపేందర్ పూజల సైదులు బూడిద వాసు మారగాని నిఖిల్ పాల్గొన్నారు..

# "ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు" అనే అంశము పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 29ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు లో బుధవారము ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు అనే అంశము పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు,అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గూర్చి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు వివిధ ఆహారపు అలవాట్లపై క్విజ్ కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎర్ర లక్ష్మీ,కాంప్లెక్స్ హెచ్ఎం దాసరి మంజుల,ఐ జి డి కోఆర్డినేటర్ ప్రవీణ్,డాక్టర్ ప్రదీప్,సత్యానంద్, ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బీజేపీకి పని చేస్తేనే అవార్డులు ఇస్తారా...

**- బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**- తెలంగాణ నుంచి తరిమికొట్టాలి**

**- జిల్లా కాంగ్రెస్ నేత కోనాపూర్ బక్కప్ప**



(తెలంగాణ పత్రిక ప్రతినిది సాదశివాపేట జనవరి 29)తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్రమంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడారు,బండి సంజయ్ మాటలు గల్లీ లిడార్ కంటే హీనంగా ఉన్నాయని అన్నారు,తన పాటలతో ఉద్యమన్నీ ఆగ్రుతలుగించారని అన్నారు,ఆయన జీవితం మొత్తం పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం,తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు,ఒక గొప్ప తెలంగాణ అమరుడిని పట్టుకొని కించపరిచేలా మాట్లాడడం బండి సంజయ్ కుసంస్కారనికి నిదర్శనం అన్నారు,తెలంగాణ ఉద్యమంలో గద్దర్ గారి పాత్ర మారువలేనిదని తెలంగాణ సంస్కృతి,కళలు గద్దర్ పాటలు,కవితల్లో ప్రతిబింబిస్తాయని దగ్గర గారు మరణించినప్పుడు ప్రధాని మోదీ గారు పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారని గుర్తు చేశారు,అలాగే బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్నా సమస్యలు,బాధలు గద్దర్ తల కవితలతో,పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు,కళలు కవితలను పునర్జిపచేయడంలో గద్దర్ పాత్ర కీలకం,ఆయన కృషి ఎప్పటికి నిలిచిపోతుందని కొనియాడారు, దేశ ప్రదానే గద్దర్ సేవలను గుర్తు చేస్తే,తెలంగాణలో పుట్టి,తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బండి సంజయ్ గద్దర్ గురించి దురుసుగా అవమానించి దుర్మాగంగా మాట్లాడటం సరికాదన్నారు, తెలంగాణను అవనించిన బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు,తెలంగాణలో ఉండాలంటే గద్దర్ గారికి అలాగే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు....

# దళితుల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..





- రేవంత్ రెడ్డి పొన్నం మరియు ప్రణవ్ లకు పాలాభిషేకం.
- దళిత బంధు రెండో విడత ఆపిన దుర్మార్గుడు కౌశిక్ రెడ్డి..
- దళిత పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర..
- యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు..

హుజురాబాద్ జనవరి 29 (తెలంగాణ పత్రిక)దళిత బంధు రెండో విడత ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని బుధవారం రోజు గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళిత బంధు రెండో విడత ఆపిన దుర్మార్గుడు గత ప్రభుత్వంలో ప్రభుత్వ విప్పుగా ఉన్న కౌశిక్ రెడ్డి అని అన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా కార్యక్రమాలు చేపిస్తూ తప్పుడు ప్రచారం చేపిస్తూ దళితులను తప్పుదోవ పట్టించే కార్యక్రమలు చేశాడని అన్నారు ఈ కుట్రలను తిప్పి కుట్టే విధంగా కౌశిక్ రెడ్డికి తన అనుచర వర్గానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి రెండో విడత ఇవ్వడానికి అవకాశం వచ్చిందని అన్నారు. అంతేకాకుండా గ్రామ గ్రామల లో దళితుల కుటుంబాలలో పండగ వాతావరణం ఏర్పడ్డదని అన్నారు. దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడు రాచపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ఆకనపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి పంజాల మహేష్, పాతకాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డే సదానందం, బోయిని రాజ్ కుమార్, పాతకాల అనిల్, ముద్దమల్ల రవి, కోలుగురి శ్రీనివాస్, కల్లేపల్లి జంపయ్య, అంబాలా రజినీకాంత్, అంబాలా రాజు, సలిగంటి సతీష్, దొడ్డే నవీన్, దొడ్డే అనిల్,సలిగంటి వెంకటేష్, రాచపల్లి జగన్, రాచపల్లి రాజు, రామ్ రాజేందర్, రాచపల్లి సురేష్, పుల్లూరి కుమారస్వామి, మల్లయ్య, భోగం ప్రశాంత్, దొడ్డే కిషోర్, శ్రీనివాస్, అకినపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని భర్త రఫ్ చేయాలి..



- నీలాగా గుట్కా మట్కాలు అమ్ముకొని అందలమెక్కినోడు కాదు గద్దర్
- తెలంగాణ అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి గద్దర్
- గద్దర్ కాలి గోటికి సరిపోడు బండి సంజయ్
- భాజపా ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడ్డ కంత్రి గాడు బండి సంజయ్
- ఎంపీ పదవీ నుండి బర్తరఫ్ చేయాలని పాలకుర్తిలో ప్రజా సంఘాల, గద్దర్ అభిమానుల ఆందోళన

పాలకుర్తి జనవరి 29(తెలంగాణ పత్రిక):తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని ప్రపంచ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలబెట్టిన మహోన్నత వ్యక్తి గద్దరని అట్లాంటి వ్యక్తిని అత్యంత అవమానకరంగా వ్యాఖ్యానించిన బిజెపి ఎంపీ బండి సంజయ్ ని తక్షణమే ఎంపీ పదవి నుండి బర్తరఫ్ చేసి భాజపా పార్టీ నుండి బహిష్కరణ చేయాలని గద్దర్ అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు పాలకుర్తిలో నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రాజీవ్ చౌరస్తాలో గద్దర్ అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విప్లవ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల సాంబయ్య. సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూమా రంగయ్య .చిలువేరు కృష్ణమూర్తి .సంగి వెంకన్న .దేవరాయ సాయిలు.తెలంగాణ ఉద్యమకారుడు పనికిరా మోహన్ రాజ్. నలమాస రమేష్ లు మాట్లాడుతూ బండి సంజయ్ గుట్కాలు, మట్కాలు దొంగతనంగా అమ్మి జైలు జీవితం గడిపి తొండి మొండి మాటలతో బిజెపి అవకాశవాద రాజకీయాలతో కరీంనగర్ పార్లమెంటు నుండి గెలిచిన బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక, శ్రమ సంస్కృతికి, శ్రమైక జీవన సౌందర్యం సమాజాన్ని శాసించాలని నమ్మిన మహోన్నత భావాజాలం వంట పట్టించుకున్న తెలంగాణ మట్టి మాగానం ప్రజా యుద్ధనౌక గద్దర్ పట్ల అహంకార ధోరణితో, అవహేళనతో, అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వ్యాఖ్యలు నిరసనగా అతనిని వెంటనే ఎంపీ పదవి నుండి భర్తగారఫ్ చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పేదాకా గద్దర్ అభిమానులు పోరాడుతూనే ఉంటారని వారన్నారు. గద్దర్ అంటే ప్రపంచ చరిత్ర పుటల్లో తెలంగాణ చరిత్రను అతి తక్కువ మాటలతో అన్ని రకాల, అన్ని భాషల వ్యక్తులకు అర్థమయ్యే విధంగా భావుకతను వ్యక్తం చేసిన గొప్ప భావకవి అని వారన్నారు. వెన్నుల్లో తూటాలు నింపిన మొక్కవో నీ దీక్షతో 80 ఏళ్లు పైబడిన ఎప్పుడూ ప్రజల పక్షాన్నే పాట పాడిన, మాట మాట్లాడిన అణగారిన వర్గాల హక్కుల గుంతైన తెలంగాణ యుగపురుషుడు గద్దరని వారు కొనియాడారు. అలాంటి గద్దర్ను ఒక అవగాహన లేని, చదువురాని దద్దన్న, మూర?పు రాజకీయ నాయకుడు, సంచలనాల కోసమే వార్తా ప్రకటనలు చేసే బండి సంజయ్ తక్షణమే యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో బండి సంజయ్ మీద కేసులు నమోదు చేస్తామని వారన్నారు. తక్షణమే బండి సంజయ్ గద్దర్ కుటుంబానికి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలన్నారు. నిజంగానే గద్దర్ హంతకుడు అయితే భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గద్దర్ కుటుంబానికి సంతాపలేఖను ఎలా పంపాడు అని వారు ప్రశ్నించారు. కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా మాట్లాడడం సంజయ్ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు .గద్దర్ ఏనాడు అవార్డుల కోసం పనిచేయలేదనే సంగతి తెలంగాణలో పసి పిల్లవాడిని అడుగున చెబుతారన్న సంగతి ఎరగని ఒక మూర?పు అనామకుడు బండి సంజయ్ అని వారు దుయ్యబట్టారు. అవార్డులు ఏమైనా భాజాపా సొంత ఆస్తి? జాగీరా ?భాజపా ప్రభుత్వం రాజ్యాంగం పరిధిలో పని చేయదా? రాజ్యాంగాన్ని అతిక్రమించి పనిచేసిన ఏ పాలకుడు చరిత్రలో నిలువ లేదన్న సత్యాన్ని ఇప్పటికైనా గుర్తించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా చైర్మన్ నారగోని ఎల్లయ్య. కొనకటి కళింగరాజు. జోగు పరశురాములు. గోగుల దేవరాయ వెంకన్న.సంపత్ .బండిపెల్లి వెంకన్న. గోనె మహేందర్ రెడ్డి.దొపాటి రవి.గొనె కిరణ్. విరమల్ల వెంకన్న.విరమనేని నర్సింహారావు.సుధాకర్.తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలి



- సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సెస్, చేనేత జౌళి అధికారులతో సమీక్ష సమావేశం
- హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల ,జనవరి29(తెలంగాణ పత్రిక)చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలని వ్యవసాయ,సహకార %ఽ% చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. సెస్,చేనేత శాఖ అధికారులతో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల (సెస్)నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు, పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.చేనేత జౌళి శాఖ చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలన్నారు.ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 %న్రా% వరకు 50% విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని,యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు.ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. %+. ూ. వీం. చీశీ%. 1, తేదీ: 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కోకు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు,చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిరిసిల్ల సెస్ , చేనేత అంశాలపైన మంత్రికి కేకే మహేందర్ రెడ్డి వినతి పత్రం అందించారు..సమావేశాలలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ రఘునందన్ రావు , సహకారశాఖ డైరెక్టర్ శ్రీ ఉదయ్ కుమార్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, సెస్ అధికరాలు,ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ విధులను ప్రతి అధికారి పకడ్బందీగా నిర్వహించాలి...



- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సిరిసిల్ల మున్సిపాల్టీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, జనవరి 29,(తెలంగాణ పత్రిక)మున్సిపాలిటీలలో ప్రతి ఒక్క అధికారి తన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల మున్సిపాల్టీల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీ లలో పని చేస్తున్న సిబ్బంది, అధికారుల వివరాలు, వారు నిర్వహిస్తున్న విధులు, సానిటరీ డోర్ కలెక్షన్ , ఎన్ని చెత్త బుట్టలు పంపిణీ చేసారు, వాహనాలు వివరాలు, వర్కింగ్ నాన్ వర్కింగ్, ట్రేడ్ లైసెన్సు లు, వాటి ఆదాయ వివరాలు బిల్డింగ్ పెర్మిషన్స్, వి.ఎల్.టి, ఆస్తి పన్ను వసూళ్లు, స్లీపింగ్ యంత్రాలు, వాటర్ ట్యాంక్ ,డోజేర్స్, బ్లేడ్స్,వర్మి కాంపోస్ట్, ఎస్.టి.పి ప్లాంట్ పని తీరు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మున్సిపాలిటీ సిబ్బంది కి అనుమతి లేనిదే సెలవులు మంజూరు చేయరాదని అన్నారు. సిరిసిల్ల పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య సిబ్బంది హాజరు అటెండెన్స్ పక్కాగా నమోదు జరగాలని, ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా చేయాలని అన్నారు. మున్సిపల్ వాహనాలకు ప్రభుత్వ పెట్రోల్ బంక్ లో మాత్రమే డీజిల్ వాడాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ వాహనాలకు జి.పి.ఎస్. ట్రాకర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు ఆ వాహనాల మూమెంట్ ను మానిటరింగ్ చేయాలని అన్నారు. మున్సిపాలిటీ లలో జారీ చేసిన ట్రేడ్ లైసెన్స్, వాటి రిన్యువల్స్, వసూలు చేస్తున్న లైసెన్స్ ఫీజు పునః పరిశీలించాలని, పూర్తి స్థాయిలో ప్రతి వ్యాపారి నుంచి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని, కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100% ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. నూతన భవన నిర్మాణాల అనుమతులు, నూతన లేఔట్ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. నూతన లేఔట్ లలో ఓపెన్ ప్లేస్, ఇతర నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అన్నారు. పట్టణాలలో మొక్కల పెంపకం, త్రాగు నీటి సరఫరా సంబంధిత వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద బ్లేడ్ యంత్రాలతో మిడియన్, రొడ్డు పక్కన ఉండే పిచ్చి మొక్కల తొలగిస్తూ శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీ లలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి గతులు తెలుసుకున్న కలెక్టర్ ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. పట్టణాలలో అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని నిర్మాణాలకు ఆస్కారం ఇవ్వవద్దని, వాటర్ బాడిస్ ఆక్రమణకు గురి కాకుండా కాపాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిరిసిల్ల మునిసిపల్ కమీషనర్ లావణ్య, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వారి కన్నీరు తుడవాలనే రైతు రుణమాఫీ చేశాం: తుమ్మల నాగేశ్వర రావు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను చూశామని, అందుకే వారి కన్నీరు తుడవాలనే ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశామని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి సంబంధం ఉందో, రైతులకు కాంగ్రెస్ పార్టీతో అదే విధమైన సంబంధం ఉందన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రకటించిన రూ.1 లక్ష రుణమాఫీని కూడా ఒకేసారి చేయలేదన్నారు. దీంతో రైతులపై రూ.11,145 కోట్ల మేర భారం పడిందని విమర్శించారు. గతంలో కోతల సమయానికి కూడా రైతుబంధు అందేది కాదని, కానీ తమది రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ప్రభుత్వమన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 35 శాతం నిధులు కేటాయించినట్లు చెప్పారు.వరికి బోనస్ ఇస్తామని చెప్పి దానిని విజయవంతంగా అమలు చేశామన్నారు. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## కేంద్ర కేబినెట్

# కీలక నిర్ణయాలు..!



(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి29 ఢిల్లీ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగి కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముఖ్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఈ పథకం కోసం రూ.16,300 కోట్లు కేటాయించారు.ఇందులో భాగంగా 24 విలువైన ఖనిజాల తవ్వకాలకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు.16,300 కోట్ల విలువైన మినరల్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.దీంతో పాటు సీ కేటగిరీ హెవీ బెల్లం నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ఎక్స్ మిల్ ధరను లీటరుకు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ప్రకటనలో తెలిపారు.

# వరంగల్ లో పాక్ ఉగ్రవాది కలకలం..!?



( తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి29 వరంగల్ వరంగల్ లో ఉగ్రవాది కదలికలు కలకలం రేపుతున్నాయి.నగరానికి చెందిన ఓ వ్యక్తికి పాక్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.వరంగల్ జానిపీరీల కు చెందిన జక్రియా అనే వ్యక్తిని ఇటీవల చెన్నై ఎయిర్ పోర్ట్ లో అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. జక్రియా గత కొద్దికాలంగా శివనగర్ అండర్ బ్రిడ్జ వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఇతనికి పాక్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లుగా అనుమానించిన పోలీసులు 2025 జనవరి 25వ తేదీన శ్రీలంకకు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు.జక్రియా అసలు స్వస్థలం పాకిస్తాన్.

32 సంవత్సరాల క్రితం ఇండియాకు వచ్చి గుంటూరులో స్థిరపడ్డాడు. 25 సంవత్సరాల క్రితం వరంగల్ కు వచ్చి జానిపీరీలో స్థిరపడ్డాడు. ఇక్కడ రాయల్ బావర్చి బిర్యాని పాయింట్ ఏర్పాటు చేసి జీవనం కొనసాగిస్తున్నారు.జనవరి 25న ఖలీఫా ఎన్నిక కోసం శ్రీలంకకు వెళ్తుండగా,మద్రాస్ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు.అతనిని పోలీసుల బృందం విచారిస్తోంది. నిజంగానే అతనికి ఉగ్రవాదులతో సంబంధం ఉందా లేక కేవలం అనుమానమేనా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. వరంగల్?లో ఉగ్రవాదులు కదలికలు ఉన్నాయని పోలీసులు ఓ వ్యక్తిని అరెస్ట్ చేయడంతో స్థానికంగా ప్రజలు భయాందళోనలకు గురవుతన్నారు.పోలీసులు కూడా అలెర్ట్ అయి నిఘాను మరింతగా పెంచారు.

## గ్రామంలోని భూముల కబ్జాపై ఫిర్యాదు చేసిన పట్టించుకొని అధికారులు..

# తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన గర్రెపల్లే గ్రామస్తులు..



సైదాపూర్,జనవరి29(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామంలోని స్థానిక పోచమ్మ ఆలయం వద్ద ఉన్న భూమిని ఓ కుటుంబం అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని గర్రెపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కబ్జాకు గురవుతున్న భూమిపై సైదాపూర్ తహసిల్దార్ కు గ్రామస్తులు బుధవారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.అయితే ఆ భూమి గ్రామ కంటానికి సంబంధించిందని,ఇప్పటికే సర్వేయర్ కొలతలు వేసి తమకు చెప్పారని అన్నారు.అయితే సర్వేర్ చెప్పినప్పటికీ గ్రామస్తులు ఆధారాలు చూపించినప్పటికీ సదురు తహసిల్దార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,దీనిపై గ్రామస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుం దాన్నారు.ఇప్పటికైనా కబ్జా చేయాలనుకుంటున్న వారిపై తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు రెవిన్యూ అధికారులను కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం భూములు కబ్జా కాకుండా చర్యలు చేపడుతుంటే అధికారులు మాత్రం సరైన విధంగా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వేముల కొమురయ్య,మోకిడి తిరుపతి,తిప్పిరిశెట్టి మహేష్,మోకిడి శ్రీనివాస్,కొడగాని కిషన్ రావు,అమరగొండ రాజయ్య, వేముల చందు,వేముల రమేష్,వేముల నాగార్జున్,బెల్లి శ్రీధర్,మోకిడి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నాగార




(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి29: రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది.ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది.ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు.ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా ఎన్నికల సంఘం పేర్కొంది.కాగా,ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది.

## కోరుట్ల లో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే.





కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 29.ప్రభుత్వ వారు అమృత్ 2.0 క్రింద కోరుట్ల పట్టణములో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ ద్వారా సర్వే నిర్వహించాలని అదేశించినారు వారి ఆదేశాల మేరకు పట్టణములో మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీ బి గౌతమ్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ ఇట్టి సర్వే ను ప్రారంభించి నారు. పట్టణములో 48 సర్వే పాయింట్ గుర్తించామని అని తెలియజేస్తూ ఇట్టి సర్వే కు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బి.తిరుపతి, ప్రవీణ్ టీ పి ఓ,మేనేజర్ శ్రీనివాస్, రమ్య,గోపాల్ రావుడ్రోన్ సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా నెమ్మాది



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 29సిపిఎం రాష్ట్ర 4వ మహా సభ లో రాష్ట్ర కమిటి సభ్యులు గా నెమ్మాది వేంకటేశ్వర్లు నీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలు సంగారెడ్డి లో జనవరి 25-28 వరకు జరిగాయి.రాష్ట్ర కార్యదర్శి గా జాన్ వెస్లీ నీ మహా సభలో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సం ధర్భంగా సుదీర్ఘ కాలంగా సూర్యాపేట జిల్లా లో సిపిఎం నాయకునిగా ఉన్న నెమ్మాది నీ రాష్ట్ర కమిటి లోకి తీసుకోవడం ఆయన చేసిన పోరాటాలు నిర్వహించిన ప్రజా ఉద్యమాలు కారణమని చెప్పవచ్చు... పెన్ పహాడ్ మండలంలోని భక్తాళ్ళపురం గ్రామం లో ఒక నిరుపేద దళిత కుటుంబం లో పుట్టి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ సమాజ మార్పు కొరకు వామ పక్ష భావాలకు ఆకర్షతుడై వామ పక్ష ఉద్యమాలకు కేంద్రం గా ఉన్న కె ఆర్ ఆర్ కళాశాల లో డిగ్రీ చదువుతూనే ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం లో చురుకైన కార్యకర్త నుండి కోదాడ తాలుక అధ్యక్ష కార్యదర్శులు గా పని చేసారు. స్కాలర్స్ షిప్స్ సకాలం లో చెల్లించాలని, ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయటం వల్ల విద్యార్థి సంఘం నాయకుడి గా గుర్తింపు లోకి వచ్చారు... డిగ్రీ పూర్తీ చేసుకుని పై చదువుల కోసం ఉస్మానియా యూనివర్శిటీ లో పీజీ రాజనీతి శాస్త్రంలో 1993 నుండి 1995 లో పట్టాపుచ్చుకున్నాడు..పగడాల రామిరెడ్డి లా కాలేజీలో చేరిన కానీ మధ్యలోనే వదిలి వేసి కామ్రేడ్ మల్లు వెంకట నర్సింహ రెడ్డి అదేశాను సారం సిపిఎం కు 1999లో పూర్తీ కాలం కార్య కర్తగా సూర్యాపేట కు వచ్చారు.. అప్పటి ఉమ్మడి తాలుక కార్యదర్శి గా పని చేసిన దనియాకుల గురవయ్య గారినీ 1999 ఫిబ్రవరి 11 న శత్రువులు దారి కాసి అతి కిరాతంగా ఉదయం 7 గంటలకే చంపారు... ఆ సంధర్భంగా పెన్ పహాడ్ మండల పార్టీ నీ నిలబెట్టే కార్యకర్త గా నన్ను గుర్తించి మల్లు వెంకట నర్సింహ రెడ్డి పూర్తీ కాలం కార్య కర్తగా సూర్యాపేట కు రప్పించాడు.. ఆ నాటి నుండి ఈ రోజు వరకు పెన్ పహాడ్ మండల కా ర్యదర్శి గా , సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా మూడు పర్యాయాలు సుమారు 11 సవంత్సరాలు పని చేసి చేశారు..1999 లో సూర్యాపేట నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా సిపిఎం నుండీ పోటీ చేశారు... పదివేల ఓట్లు సాధించారు... ఆ గుర్తింపు తో తాలూకాలో ఇండ్ల స్థలాలు పోరాటం, త్రాగు నీరు పోరాటాలు, ప్రభుత్వ భూములు పంచాలని ఆనేక ఉద్యమాలు నిర్మించాడు... సూర్యాపేట పట్టణం లో సుందరయ్య నగర్ లో 72,73 సర్వే నెంబర్ లో 18 ఎకరాల ప్రభుత్వ భూమి లో జెండాలు పాటి ఆనేక నిర్బంధాలు ఎదుర్కొని 320 మంది నిరుపేదలకు పట్టాలు ఇప్పించే దానిలో నెమ్మాది పాత్ర ముందు వరుసలో ఉంది... ఆ సంధర్భంగా సూర్యాపేట తాలూకాలో 22 గ్రామాల్లో 93 కేంద్రాల్లో జరిగిన భూ పోరాటాలకు నెమ్మాది నాయకత్వం వహించారు... ఆనాటి నుండి ఈ నాటి వరకు సిపిఎం అనుభంద ప్రజా సంఘాల్లో పని చేస్తూ ఉమ్మడి నల్లగొండ సిపిఎం జిల్లా కమిటి సభ్యుని గా పని చేస్తూ వచ్చారు... తన వంతు గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేసి జిల్లాలో అత్యధిక మెజార్టీ తో గెలిచారు...సర్పంచ్ గెలిచి తన స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా గ్రామ అభివృద్ధికి అధికారము లో ఎవ్వరు ఉన్నా కానీ పోరాటం చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారు...గ్రామానికీ బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాదయాత్రలు , ఆమరణ దీక్షలు చేసి కోటి డబ్బై లక్షలు నిధులు మంజూరు చేయించి సాధించారు..2014 లో సూర్యాపేట జిల్లా ఏర్పడిన తర్వాత సీఐటీయూ జిల్లా కార్యదర్శి గా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గా పని చేస్తూ వచ్చారు...ఆ రోజూ నుండీ రోజూ వరకు పీడిత తాడిత ప్రజల పక్షాన నిలిచారు.. అన్నీ రాజకీయ పక్షాలలో ప్రత్యేక మైన గుర్తింపు పొందారు...సీఐటీయూ జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు తీసుకున్న తరువాత జిల్లాల్లో స్కీం వర్కర్ల సమస్యలపై, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను ఐక్యం చేసి పోరాటాలు చేయడం , హమాలీ, మున్సిపల్, గ్రామ పంచాయితీ వర్కర్స్ , ఆశ, అంగనీ వాడి, స్కీం వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారు.. జిల్లాలో కార్మిక సంఘాన్నీ ముందు వరుసలో ఉంచారు... ఈ సంధర్భంగా ప్రజలకు ఏ సమస్యా వచ్చీనా కబురు పంపగానే వెళ్ళి సమస్య వచ్చినా కూడా ముందు వరుసలో ఉన్నారు... ఈ సందర్భంగానే మూడు ఏండ్ల కొక సారి జరిగే రాష్ట్ర మహా సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు... ఈ సందర్భంగా అన్నీ రాజకీయ, సామాజిక సంఘాల నేతలు నెమ్మాదికి శుభాకాంక్షలు తెలియ జేశారు..రానున్న రోజుల్లో సూర్యాపేట జిల్లా లో సిపిఎం నిర్మానానికి ప్రత్యేక కార్యాచరణ రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తానని నెమ్మాదిప్రజకు తెలిపారు.. తెలంగాణ అరు గ్యారంటీ లు అమలు కొరకు సిపిఎం ఆధ్వర్యంలో రాజీలేని చేస్తామని, కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక కర్షక వ్యతి రేక విధానాలపైపోరాడుదాం అని నూతంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు గా ఎన్నికైన నెమ్మాది తెలిపారు.. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటి కి అభినందనలు తెలియ జేశారు....

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలకు కట్టుబడి ఉండాలి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( తెలంగాణ పత్రిక)రాచకోండ కమిషనర్ రహదారి భద్రత మాస ఉత్సవాలను ఏ సి ఈ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ, విజ్ఞాన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ, సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, కళాశాల బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఈ రహదారి భద్రతా శిక్షణా అవగాహన కార్యక్రమంలో సుమారు 1200 వరకు పాల్గొన్నారు

డిసిపి రోడ్డు భద్రత కె మనోహర్, డిసిపి ట్రాఫిక్ ఎస్. మల్లా రెడ్డి, డిసిపి ట్రాఫిక్- యి వి శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు విద్యార్థులలు వారు తండ్రులను ఇష్టమైన వారిని గుర్తు చేసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్ యాక్సిడెంట్ బాధితుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు, రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రేక్షకులను కోరారు. రహదారి భద్రతను నిర్ధారించడంలో డ్రైవర్లు విద్యార్థుల కీలక పాత్రను పోలీసు కమిషనర్ జి సుధీర్ బాబు ఐపిఎస్ చెప్పారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ "ట్రాఫిక్ యోధులు" కావాలని ఆయన వారిని ప్రోత్సహించారు. వివిధ భద్రతా సమస్యలపై అవగాహనను ప్రోత్సహించడంలో రాచకోండ సెక్యూరిటీ కౌన్సిల్ చేసిన ప్రయత్నాలను కమిషనర్ ప్రశంసించారు. బాధ్యతాయుతమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు, విద్యార్థులు డ్రైవర్లు నడుస్తున్నప్పుడు, సైక్లింగ్ లేదా రహదారిపై ద్విచక్ర వాహనాలను నడుపుతున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంకా, అతను రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటానికి ప్రతి ఒక్కరి నుండి ప్రతిజ్ఞ చేయించారు ఏ సి ఈ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ యొక్క మద్దతును అభినందించారు ట్రాఫిక్ మార్షల్స్ యొక్క స్వచ్ఛంద సేవలను మెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్ సావిత్రి ముథయాలా, రోడ్ సేఫ్టీ- కోఆర్డినేటర్లు ఎం ఆర్. ఘాట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు. అదనంగా, ఈ కార్యక్రమంలో అర్చాన ఇన్స్పెక్టర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## సబ్ ఇన్స్పెక్టర్ నీ సన్మానించిన

# కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 29 (తెలంగాణ పత్రిక):పోలీసుల అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో తెలంగాణ రాష్ట్రంలోనే అన్నపురెడ్డిపల్లి ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారు.హైదరాబాదులో నిర్వహించిన సభ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు బహుమతిని, అందుకున్నారు ఈసందర్భంగా అన్నపురెడ్డి పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ ఆర్యవైశ్య సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం మర్యాదపూర్వకంగా ఆయన ను కలిసి స్వీట్ తినిపించి,శాలువాకప్పి, అభినందించారు. మీరూ జీవితంలో ఇంకా మరెన్నో ఉన్నత అవార్డులు, పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో , దోసపాడు రాంబాబు, దోసపాటి శంకర్రావు, కేశెట్టి ముక్తేశ్వరరావు, దారా ప్రదీప్, ధారా మహేష్, గోళ్ళ పుల్లారావు, వనమా శీను, ధారా ప్రవీణ్, చల్లా పుల్లయ్య, కటారి రాజబాబు, కల్లోది నరసింహారావు,నడిపి, ఆచంట ఆంజనేయ, కోడుమూరి మోహన్ రావు, పసుమర్తి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## దూళికట్ట పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి - మాధవి



ఎలిగేడు, జనవరి29, (తెలంగాణ పత్రిక)– దూళికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం రోజున సందర్శించిన జిల్లా విద్యాధికారి మాధవి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టులోని ప్రశ్నలు ప్రాక్టీస్ చేయాలని ఇంటి వద్ద చరవాణి వాడకూడదని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిదిరి సదయ్య, పిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పగిలిన టిప్పర్ లారీ టైరు సౌండ్‌కు ధ్వంసమైన స్కూల్ బస్సు అద్దాలు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 :టిప్పర్ ?లారీ టైర్? పగిలి స్కూల్‌బస్సు అద్దాలు ధ్వంసమైన ఘటన నిజామాబాద్? నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం సాయంత్రం నగరంలోని వినాయక్‌నగర్‌లో రోడ్డుపై టిప్పర్ లారీ టైరు పగిలింది. ఈ శబ్దానికి ఇదే సమయంలో పక్క నుంచి వెళ్తున్న ప్రైవేటు స్కూల్? అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. భారీ శబ్దానికి విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.

## టూ వీలర్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి

### - జిల్లా రవాణా అధికారి, కామారెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29. కామారెడ్డి జిల్లా లో రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల సంఖ్యను తగ్గించే లక్ష్యం తో, కళాబృందం ఆధ్వర్యంలో ఆర్ టి ఏ కామారెడ్డి ఆర్మూరు కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ఆర్జిదారులను ఉద్దేశించి జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తు హెల్మెట్ దారణ, సీట్ బెల్ట్ అవష్యాకతను వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట్ గ్రామం, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలనందు సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రీఛార్డసన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి విద్యార్థి తల్లితండ్రులుకు రహదారి నియమాలు చెప్పి వాటిని ఆచరణలో పెట్టేలా చేయాలి అని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ చేపడుతున్న రహదారి భద్రత అవగాహనా కార్యక్రమలను చూసి పలువురు ప్రజాప్రతినిధులు మరియు పౌరులు హర్షిస్తున్నారనీ జిల్లా రవాణాశాఖ అధికారుల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## గూడూరు మాజీ ఎంఈఓ. శ్రీదేవిని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో ఎంఈఓ గా గత ఐదు సంవత్సరాల నుండి పనిచేసిన డి. శ్రీదేవి ని, నేడు బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధాన ఉపాధ్యాయుల సమావేశంలో ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం జరిగిన బదిలీలలో శ్రీదేవి వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం అశోక్ నగర్ పాఠశాలకు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రవిచంద్ర, వెంకన్న, ఆదినారాయణ, మల్లేష్, ఉదయ్, కిరణ్, రమేష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత, మంగీలాల్, ఫరూక్, సదాశివ, లలిత కుమారి, ఎంఆర్సి సిబ్బంది సుధాకర్, సంపత్, రవికుమార్, శోభన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నమ్మల్వార్, షాహిద్ అలీ, గోపి, నిర్మల, రాజు, మమత, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు తాజా ఎంఈఓ. రవి కుమార్ మాట్లాడుతూ.. గత ఎంఈఓ శ్రీదేవి సేవలను కొనియాడారు.



## కొలనుపాక వాగు ఉధృతితో వాగులో పడిన భార్యభర్తలకు గాయాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 29:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొల్లంపాక గ్రామంలో ఆలేరు నియోజకవర్గ పరిధిలో పంటల కోసం నీటిని వదులుగా కొలనుపాక వాగు ఉధృతంగా మారడంతో ఆలేరుకు చెందిన సందెన రామనర్సయ్య లక్ష్మి దంపతులు పొచ్చన్నపేటలో లక్ష్మి వల్ల చిన్నాన్న మూడురోజుల దినము కార్యక్రమం లో పాల్గొని తిరిగి హాజరుకు స్కూటర్ పై వస్తున్న క్రమంలో కొలనుపాక వాగు ఉధృతంగా రావడంతో సంజన రాం నర్సయ్య లక్ష్మీ దంపతులు కోలనుపాక వాగులో పడిపోయారు అక్కడే వున్నా కొంతమంది యువకులు ఆటోలో వారి ఇంటికి చేర్చినరు, అక్కడి నుండి 108 అంబులెన్సులో జనగామ ఏరియా హాస్పిటల్లో చికిత్స కొరకు తీసుకొని వెళ్లగా రామనర్సయ్యకు ఎడమచెయ్ మణికట్టు విరిగింది, లక్ష్మికి గాయాలు అయినాయి అని వారి కుటుంబ సభ్యులు తెలుపారు.

## శ్రీచౌడేశ్వరిదేవిజాతరసందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన తెలంగాణ ప్రణాళిక ఉపాధ్యక్షుడు

పెబ్బేరు వనపర్తి జిల్లా జనవరి 29( తెలంగాణ పత్రిక):పెబ్బేరుపట్టణ కేంద్రంలో బుధవారం రోజుఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం వైభవంగా జరుపుకునే శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా జాతీయ బండలాగుల పోటీలను పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా జాతీయ బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, పట్టణ మండల రైతు సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లాభాల బాటలో 'డెయిరీ' నడిపించాలి



ఎర్రుపాలెం, : పాల వ్యాపారాన్ని విస్తృతం చేస్తూ ఇందిరా మహిళా డెయిరీని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరీని గురువారం సందర్శించిన కలెక్టర్.. పాల వ్యాపారం, రోజువారీ అమ్మకాల గురించి మహిళా రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డెయిరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మంచి లాభాలు వస్తేనే స్వయం సహాయక సంఘాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సంఘ సభ్యులకు ఆదాయం పెంచాలనే ఆలోచనతో సమన్వయంతో పనిచేయాలన్నారు. స్వయం సంఘాల పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్‌లో శిక్షణ ఇస్తామన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలన్నారు. పాల వ్యాపారంతో ప్రతి మహిళ నెలకు దాదాపు రూ. 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా సమాఖ్య నుంచి కొందరు సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలోనే గుజరాత్ అమూల్ డెయిరీ పరిశీలనకు పంపిస్తామన్నారు. అక్కడ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఇంగ్లిష్ మీడియంలో కూడా బోధన జరుగుతున్నదని, తల్లిదండ్రు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కలెక్టర్ మహిళలను కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, తహసీల్దార్ ఉషాశారద, ఇందిరా మహిళా డెయిరీ మేనేజర్ సిద్ధేశ్వర్, ఏపీఎం కే.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రవీందర్, డీపీఎం డీ.శ్రీనివాస్, ఏపీఎం కే.వెంకటేశ్వర్లు, డెయిరీ పీఎం జే.లక్ష్మణరావు, ఇందిరా డెయిరీ అధ్యక్షురాలు కే.అన్నపూర్ణలలిత, రమణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జే.అనిత తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల ఆసుపత్రుల్లో అరకొర సేవలు

సూర్యాపేట :వైద్యుల, సిబ్బంది కొరతతో ఉదయం పూటకే సేవలు పరిమితమవుతున్నాయి. సాయంత్రమైతే కొన్నిచోట్ల కిందిస్థాయి సిబ్బంది సేవలు అందిస్తున్నారు. సౌకర్యాల లేమి, సిబ్బంది కొరత వెరసి పేరుగొప్ప ఊరు దిబ్బలా మారింది ప్రభుత్వ 24 గంటల ఆసుపత్రుల పనితీరు. జాతీయ రహదారిపై ఉన్న ప్రధానమైన కోదాడ పట్టణంలోని ఆసుపత్రిలో ఎక్స్‌రే కూడా లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో మధ్యాహ్నం వరకు వైద్యులు ఉంటున్నారు. ఆ తర్వాత వారి కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని 24 గంటల ఆసుపత్రుల్లో వైద్యసేవల కొరత నెలకొంది. ఉన్నతాధికారుల అధికారుల అలసత్వం, సిబ్బంది నిర్లక్ష్యం వెరసి రోగులకు సరైన సేవలు అందడం లేదు. దీనికి తోడు మందులు, వైద్యసిబ్బంది కొరత ఉండనే ఉంది. దీంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ –విజయవాడ, సూర్యాపేట–ఖమ్మం రహదారులపై ప్రమాదాలు జరుగుతుంటాయి. క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందించేందుకు కోదాడ, మోతె ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేవు. సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటలు దాటితే సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో ఒక్క డాక్టర్ కూడా కనిపించకపోవడంతో రోగులకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులందరికీ సూర్యాపేట పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులు ఉండటమే ప్రధాన కారణమని రోగులు ఆరోపిస్తున్నారు. జనరల్ ఆసుపత్రిలోనే పూర్తి సమయం వైద్యం చేయాల్సి ఉండగా కేవలం చుట్టపు చూపుగా ఆసుపత్రికి వచ్చి పోతున్నారని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ ఆసుపత్రిలో ఉదయం వచ్చిన రోగులకే వైద్యం అందుతుంది. సుదూర ప్రాంతాల నుంచి ఆలస్యంగా వచ్చిన రోగులకు వైద్యం అందడంలేదు. డాక్టర్ వెళ్లిపోయాడు, మరుసటి రోజు రండి అనే సమాధానం ఎదురవుతోంది. డాక్టర్లు ఏ సమయంలో వస్తారో? ఎప్పుడు



వెళ్లిపోతారో తెలియని అయోమయ స్థితి నెలకొంది. వైద్యులపై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో సేవలు అందడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రశ్నించిన రోగులను విసిగించవద్దని హెచ్చరిస్తున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రధానమైన ఆరుగురు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఇందులో ముగ్గురు గైనకాలజిస్టులతో పాటు ఇద్దరు జనరల్ మెడిసిన, ఒక న్యూటీషన పోస్టు ఖాళీ ఉన్నట్లు సమాచారం. తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల ఆసుపత్రి ఉన్నా ఉదయం పూట మాత్రమే సేవలందుతున్నాయి. ప్రతి రోజూ సుమారు 60 నుంచి 70 మంది రోగుల ఆసుపత్రికి వస్తుంటారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత తాళం వేస్తున్నారు. దీంతో రోగులు తాళం వేసి ఉండటంతో వెనుదిరుగుతున్నారు. స్థోమత లేకపోయినా తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. తిరుమలగిరి మండలంలో 108 వాహనం లేదు. ఎవరికైనా ఆపద వస్తే సమీపంలోని అర్వపల్లి మండలం నుంచి రావాల్సి ఉంటుంది.

# మున్సిపాలిటీ' ఏర్పాటుకు గ్రామాల విలీనం..?

ములుగు:మున్సిపాలిటీగా కార్యరూపం దాల్చనున్న ములుగులో మరిన్ని గ్రామాలను విలీనం చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఇందులో భాగంగా అధికారులు గ్రామసభలు నిర్వహించి మరిన్ని గ్రామాల విలీనానికి మార్గం సుగమం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2023లో శాసనసభ, 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగడం, అప్పుడు గవర్నర్‌గా ఉన్నటువంటి తమిళిసై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె తన గవర్నర్ పదవికి రాజీనామా చేయడం, కొత్త గవర్నర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో పాటు సుమారు రెండు నెలలు ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. మున్సిపాలిటీ ఏర్పాటులో ఆలస్యం కావడంతో.. జిల్లా ప్రజల్లో అపోహలు పెరిగిపోయాయి. జిల్లా కలెక్టర్ దివాకర బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, ఇటీవల ఓ ప్రకటన ద్వారా వెల్లడించి ప్రజల అనుమానాలకు తెర దించారు. 2019 ఫిబ్రవరి 17నములుగు జిల్లా ఏర్పడింది. మున్సిపాలిటీ చేయడానికి ములుగు పట్టణం జనాభా తక్కువగా ఉందనే కారణంతో జాప్యం చేశారు. జిల్లా ఏర్పాటు తర్వాత కూడా ములుగు పంచాయతీగానే కొనసాగడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మున్సిపాలిటీ కోసం కసరత్తు చేసిన జిల్లా ఉన్నతాధికారులు ఓ నిర్ణయానికి వచ్చి 2022 సెప్టెంబరు 6న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు ప్రతిపాదించారు. ములుగు పంచాయతీ జనాభా, ఓటర్లు, వార్డులు, ఆదాయం, వ్యయం, విలీనం చేయనున్న పంచాయతీలు, వాటి గణాంకాలు మొదలగు వివరాలను సేకరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. మరిన్ని పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని కొత్త ప్రతిపాదన చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ములుగు మండల పరిధిలోని జాకారం పంచాయతీని విలీనం చేసే ప్రక్రియలో భాగంగా ఈనెల 21వ తేదీన జాకారంలో గ్రామసభ నిర్వహించారు. విలీనం చేయాలనే ప్రతిపా



దనను కొందరూ తిరస్కరిస్తూ.. అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఈ నెల 22న మళ్లీ గ్రామసభ నిర్వహించగా.. నిర్ణయానికి గ్రామపెద్దలు ఒకరోజు సమయం కావాలని అడిగారు. తిరిగి ఈనెల 23న గ్రామసభ ఏర్పాటు చేసి పంచాయతీ విలీనానికి అందరి సమక్షంలో తీర్మానించారు. ప్రస్తుతం బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న సమయంలో కొత్త పంచాయతీలను ఎలా విలీనం చేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొత్త పంచాయతీల విలీనంతో మళ్లీ కొత్తగా మున్సిపాలిటీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడతారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇన్నిరకాల సందేహాల నేపథ్యంలో కొత్త గ్రామాల విలీనంపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ములుగు మున్సిపాలిటీకి సంబంధించి గత ప్రభుత్వంలో ములుగు పట్టణంతో పాటు బండారుపల్లి, జివంతరావుపల్లి గ్రామాలతో అప్పటి భారాస ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ ఆమోదానికి పంపించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మును రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిసిన సమయంలో పెండింగ్‌లో ఉన్న ములుగు మున్సిపాలిటీ బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

## గుగులోతు అమ్మ నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మందుల సామిల్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 29: సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో నిలిబండ తండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు అమ్మ నాయక్ మరణించగా వారి కుటుంబాని పరామర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి మీ కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ బగాయత్ అభివృద్ధి పనులకై జెడ్సీ ను కలిసిన కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 (తెలంగాణ పత్రిక): రామంతపూర్ డివిజన్లోని భగాయత్ కాలనీలలో అభివృద్ధి పనుల కొరకై పెండింగ్ లో ఉన్న పనులకై అలాగే బాలకృష్ణ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రోటోకాల్ ప్రకారము ప్రతి జయంతి వర్ధంతి కార్యక్రమానికి పూలమాలలతో అలంకరణ చేయాలని ఈరోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు గారు, ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ గారు స్పందిస్తూ వీలైనంత త్వరగా మీ యొక్క సమస్యలను అభివృద్ధికై అన్నివేళలా సహకరిస్తానని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కొలిమిచేలిమి స్వామి, పడిగం నాగేష్, గొలుసుల స్వామి, నాగరాజ్, రామచందర్ సిహెచ్ రాములు, తదితర కాలనీవాసులు పాల్గొనడం జరిగింది,

## బి ఆర్ ఎస్ కు రాజీనామా, బిజెపిలో చేరిక



పెద్ద గూడూరు కొత్తగూడ గంగారం జనవరి 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి ):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రానికి చెందిన, బి ఆర్ఎస్ పార్టీ కి చెందిన కత్తి వెంకన్న పార్టీకి తన సభ్యత్వాన్ని కి రాజీనామా చేసి, బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ సమక్షంలో, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బీజేపీ పార్టీలో చేరాడు. బిజెపి పార్టీ కండువాను కత్తి వెంకన్న పై కప్పి కార్డులోనికి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి , గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న ,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## తల్లిని చంపిన తనయుడు రిమాండ్

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 29:పోతంగల్ మండలంలో తల్లిని చంపిన తనయుడు కేసు విచారణలో మరో హత్య కేసు వెలుగులోకి వచ్చింది. తల్లితోపాటు మరో మహిళను మూడు నెలల క్రితం చంపినట్టు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. కన్న తల్లిని చంపిన తనయుడు జల్లపల్లి ఫారంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే తల్లి వద్ద ఉన్న డబ్బులు వెండి ఆభరణాల కొరకు రాములు హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడు రాములును పట్టుకొని విచారించరు. విషయం పై మండలంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం సిఐ కృష్ణ, విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. నిందితుడు నినావత్ రాములను విచారించగా మరో మహి ళను చంపినట్లు వెలువడ్డాయని. తల్లి మాంగ్లి బాయి (72)ని జల్లపల్లి ఫారం శివారులో డంపిగ్ యార్డ్ వద్ద ఉన్న నీటి కుంటలో ముంచి చంపి వెండి అబరణలు తీసుకున్న విషయం ఒప్పుకున్న నిందితుడు మూడు నెలల క్రితం కోటగిరి మండలంలోని నాగేంద్ర పూర్ గ్రామానికి చెందిన గైని మాదవ్వ (65)ను బీర్కూరుమండలం బరేంగేడ్గి గ్రామ శివారులో గల కాలువ లో ముంచి చంపి వెండి, బంగారం ఆభరణాలు కాజేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వస్తువులను, 4200 రూ..నగదును స్వాధీనపరుచుకుని నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ ఎస్ఐ సందీప్, పోలీసులు ఉన్నారు.



# ఉప్పల్ డిగ్రీ కళాశాలకి స్థలం మంజూరు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( తెలంగాణ పత్రిక) ఫలించిన ఉప్పల్ ఎమ్మెల్యే కృషి ఉప్పల్ డివిజన్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చాలా రోజుల నుండి స్వంత స్థలం లేక ప్రభుత్వ పాఠశాల లో డిగ్రీ కళాశాల నడుస్తుంది. కళాశాల కి స్థలం మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అడగగా వెంటనే ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు వద్ద స్థలం కేటాయించాలని కోరడం జరిగింది.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీధర్ బాబు స్థలం మంజూరు చేయడం జరిగింది.కళాశాల యాజమన్యం మంత్రి శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ ప్రిన్సిపల్, డాక్టర్ రవి ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ తిరుపతి అసోసియేట్ ప్రొఫెసర్, గీత



అసిస్టెంట్ ప్రొఫెసర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, అన్న బాల కృష్ణ, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్ , జెట్ట కిషోర్, సుక్క కిరణ్, ఇంద్రయ్య, బింగి భరత్ ,కడిగ శేఖర్, రాజు ,ఐలేష్ మహేందర్, శ్రీనివాస్ చారి, లింగం పల్లి ప్రభాకర్, యుగెందేర్ రెడ్డి, రోశయ్య మనీష్, రాజు లింగాయత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో విశేష పూజలు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 29 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ భగాయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో పుష్య మాస చివరి రోజు మౌని అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంభమేళా జరుగుతున్న సందర్భంగా మౌని అమావాస్య పురస్కరించుకొని భక్తులు అత్యధికంగా పుణ్య స్థానాలకు వెళ్తారు, కుంభమేళాలో జరిగే పుణ్య స్థానాలకు బదులు ఉప్పల్ కాలభైరవ స్వామి ఆలయంలో ఉష్ణందాదీపాలను వెలిగించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ పుణ్యస్నానాలు చేసినంత పుణ్యం దక్కుతుందని అన్నారు ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు రామకృష్ణ పద్ధతులు కన్నయ్య పంతులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు, అనంతరం ఆలయ కమిటీ కాంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి నిదన కవి సుధాకర్ ఎం రమాకాంత్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ ఈగ సంతోష్ రెడ్డి గారి సజీవరెడ్డి, చింతల నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువాతో సన్మానించారు, అనంతరము ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అశేష భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ అన్ని పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంజనాదేవి జన్మదిన కార్యక్రమం

## సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 29: లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అంజనాదేవి జన్మదిన కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు సినిమా హీరోలైన చిరంజీవి పవన్ కళ్యాణ్ కుటుంబం పైగల అభిమానంతో సినీ హీరోల తల్లి గారైన అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పందన జూనియర్ కళాశాల యందు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిలకర రామస్వామి సరికొప్పుల నాగేశ్వరావు గారు మాట్లాడుతూ సినీ రంగంలో ఈ ఇద్దరు హీరో లు చిత్ర పరిశ్రమలో సమాజానికి అందించిన సేవల కు అభిమానిని కావడం గర్వకారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ఎం జె ఎఫ్ కట్టా శ్రీనివాస్ రెడ్డిక్లబ్



కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ సీనియర్ సభ్యులు నీలా శ్రీనివాస్ బోనగిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ బుద్ధారెడ్డి కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు శ్రీధర్ ప్రభాకర్ శ్రీను మొదలగువారు పాల్గొన్నారు.

# తమిళనాడులో రౌండ్ టేబుల్ సమావేశం జాతీయ అధ్యక్షులు

## మంగళ పెళ్లి హుస్సేన్, ప్రేమ్మసాని వెంకటరత్నం, గోపాల్ రాజ్

తెలంగాణ పత్రిక /తమిళనాడు జనవరి 29 చెన్నై సెంటర్ సిటీ మంగళవారం సంగీత రెస్టారెంట్ హోటల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్ పుష్పగుచ్ఛం ఇచ్చి నియామక పత్రం ఇవ్వడం జరిగింది,కార్యవర్గ సభ్యుడు ప్రేమ సాని వెంకటరత్నం, గోపాలరాజు , తమిళనాడు లీగల్ అడ్వైజర్, రవీంద్రావు చెన్నై సోషల్ సర్వీస్ మెంబెర్స్ ఈరోజు వారిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ లోకి తీసుకోవడం జరిగింది, అనంతరం వారికి సన్మానంతో సత్కరించడం జరిగింది,రౌండ్ టేబుల్ మీట్టింగ్ లో అనేక విషయాలు వారితో చేర్చిరారు, విద్యార్థులకు ప్రజలకు సేవలు చేయడం వారికి హక్కులు కాపాడడం చట్టాలపై అవగాహన కల్పించడం, మహిళలపై జరుగుతున్న దాడులు వినియోగదారుల చట్టాలు, విద్యకు చట్టాలు, గురించి చర్చించడం జరిగింది, అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ను సత్కరించడం జరిగింది, వారు చేస్తున్న సేవలు



గుర్తించి ఈరోజు ఘనంగా సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాక ధర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

# వెలి జర్ల దేవుని భూములకు రక్షణ కరువు

## - అధికారలే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని... గ్రామస్తుల ఆరోపణ-

## అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :దేవునికి సంబంధించిన భూములపై అక్రమ కట్టడాలు కొనసాగుతుండటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేల కోట్ల రూపాయల విలువైన భూములు అక్రమార్కుల చేతుల్లో చిక్కుకుపోతుండటాన్ని వారు తప్పుబట్టారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం...వెలిజర్ల గ్రామానికి చెందిన దేవాదాయ శాఖకు సంబంధించిన భూమి సర్వే నెంబర్ 33/19లో మూడు ఎకరాల 15 గుంటల భూమి ఉంది. దీనిలో కొంత భాగం దేవునికి సంబంధించిన భూమిని ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని పక్కనే ఉన్న వారు కొంత భాగాన్ని అక్రమంగా గోడ నిర్మాణం చేపడుతున్నారు. సోమవారం గ్రామస్థులు మండల కార్యాలయానికి ఫిర్యాదు చేయగా, పనులు తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే, నేడు మళ్లీ పనులు ప్రారంభమయ్యాయని గ్రామస్థులు తెలిపారు. తాత్కాలికంగా అధికారుల చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు.గతంలోనూ ఇలాంటి సమస్యలు ఎదురైనా అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అక్రమార్కులు అండగాని నిలుస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి . ప్రభుత్వ భూములు రక్షించాల్సిన అధికారలే అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న



అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,కొందరికి అండగా నిలుస్తున్నారని వారు విమర్శించారు.తక్షణమే అక్రమ కట్టడాలను నిలిపివేయాలి,దేవుని భూములను పరిరక్షించే చర్యలు తీసుకోవాలి,సంబంధిత అధికారులను బాధ్యత నుంచి తొలగించాలని ప్రజలు కోరారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే హిందూ సంఘల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలపై స్పందించి, సమర్థమైన చర్యలు తీసుకుంటారని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటి ఏకగ్రీవం

## అధ్యక్షుని గా వరుసగా 3 వ,సారి వెంకన్న



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 29: ఎమ్మార్పీఎస్ నెల్లికుదురు మండల కమిటీ ని మండల ఇన్చార్జి పులి సోమయ్య అధ్యక్షతన,ఎంఎస్పి గుగ్గిళ్ళ పీరయ్య సమక్షంలో స్థానిక గెస్ట్ హౌస్ లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రాజుల కొత్తపల్లికి చెందిన తూల్ల వెంకన్న వరుసగా మూడవసారి ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి వంగాల ఈశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్ల చిన్న వెంకన్న,అధికార ప్రతినిధి ముసిపట్ల చంటి, ఉపాధ్యక్షులు హెచ్ అశోక్,జెల్ల మురళి, ఏర్పుల కిరణ్,మాతంగి హరీష్,కార్యదర్శులు దండెంపెల్లి వెంకట సాయిలు,గుండెపాక సోమర్సయ్య,కడారి ఉప్పలయ్య,సహాయ కార్యదర్శి హెచ్ మల్లేష్, కోశాధికారి హెచ్ చిరంజీవి,స.కోశాధికారులు గాదె మదార్,గుండెపాక వెంకన్న,గాదెకృష్ణ, ముఖ్య సలహాదారు కడారి ఐలయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీరయ్య కొత్త కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న,హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కళా ప్రదర్శన,సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ..అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తన పై నమ్మకం ఉంచి ఎన్నుకున్న,సహకరించిన నాయకులకు,కుల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బిర్రు యాకయ్య జంపయ్య అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు భానోత్ రవి కుమార్ కు పితృ వియోగం

## పరామర్శించిన మహబూబాబాద్ బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, మచ్చర్ల గ్రామ పంచాయతీలోని, రేగిడి తండాకు చెందిన, తెలంగాణ ఉద్యమ కారులు, బి ఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బానోత్ రవికుమార్ తండ్రి, బిచ్యా నాయక్ (86) అనారోగ్యంతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు,నూకల సురేందర్ యాదవ్, బోడ కిషన్ నాయక్, నరసింహ నాయక్ ,రామన్న నాయక్, చీదురు వెంకన్న , ఎదునూరి వెంకన్న, ప్రసన్న రమేష్, సంపంగి రాములు, వల్లేపు శ్రీను, సమ్మయ్య, పాపయ్య, మాన్సింగ్, రమేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో

## పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

ఊరుకొండ జనవరి 29 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి (జాతర) బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీర్వాదాలు సకల జనులు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో వెల్లి విరియాలని ప్రార్థిస్తూ స్వామి వారిని దర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.ఈ సందర్భంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ని అర్చక పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు అనంతరం ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 29 తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతూ రాష్ట్ర ప్రజలకు అన్ని సహాయ సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులైన మొలిగే దేవయ్య రూ.14,500 రోడ్డ దేవవ్వ రూ.47,500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. లబ్ధిదారులు ఇట్టి చెక్కులు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడారి సునీల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరాల శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల ప్రేమ్ కుమార్, కొండవేణి రవి, జంగం సత్తయ్య, కాసర్ల లిజపు, కొండ వేణి దేవయ్య, పురుమండ్ల బాల్ రెడ్డి, పల్లపు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శనీయుడు జర్నలిస్టు మల్లెపూల నరేందర్

## - నుడా చైర్మన్ కేశ వేణు - క్రీడాకారులకు బహుమతులు ప్రధానం ...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 29 :జర్నలిస్టు స్వర్గీయ మల్లెపూల నరేంద్ర కుమార్ నిబద్ధతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది నేటితరం జర్నలిస్టులకు ఆదర్శంగా నిల్చారని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు మల్లెపూలు నరేంద్ర కుమార్ 34 వర్థంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహశీలి 1991 జనవరి 29న ముదక్ పల్లి వద్ద పోలీస్ నక్సలైట్ల ఎదురుకాల్పులలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. చిన్న వయసులోనే వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ఉండి వార్తలను రాసేవారని అన్నారు. ఆయన గ్రామీణ ప్రాంత విలేఖరిగా పని చేస్తూ ఆ ప్రాంతాలలో ప్రభుత్వం స్పందించే రీతిలో ప్రజల సమస్యలను కండ్లకు కట్టినట్లు కథనాలు రాసేవారని అన్నారు. నాడు రవాణా సదుపాయం ఉండేది కాదు. అయినప్పటికీ తనకు ఏదైనా సమాచారం తెలిస్తే అక్కడికి తప్పకుండా వెళ్లి ఆ వార్తను కవర్ చేసేవారు. ఇందులో భాగంగానే జనవరి 29 న న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి పోలీస్ నక్సలైట్ల మధ్య జరిగిన ఎదురు కాల్పులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సంఘటన జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి ఆయనను గుర్తుంచుకొని ఆయన పేరిట కార్యక్రమాలు నిర్వహించడం నిర్వాహకులను, సహకారాలు అందిస్తున్న వారిని అభినందించారు. ఒక వ్యక్తి మృతి చెందితే ఆయన పేరిట ఐదు సంవత్సరాలు వరకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించి మర్చిపోతారు. కానీ జర్నలిస్టు నరేంద్రను 34 సంవత్సరాలుగా స్మరించుకుంటూ ఆయన పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం బహుశా ఎక్కడ లేదని అన్నారు. దీనిని ఇలాగే కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం జర్నలిజం దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. జర్నలిస్టులను కష్ట కాలంలో ఆదుకోవడానికి ఏర్పాటుచేసిన వెల్ఫేర్ కమిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్న వారి కుటుంబ పోషణ కు సరిపడే ఆదాయం రాకపోవడం శోచనీయమన్నారు. మరో అతిథి బాపూజీ వచనాలయం కమిటీ చైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ జర్నలిజంలో మంచి గుర్తింపు పొందిన జర్నలిస్టుగా నరేందర్ గుర్తింపు పొంది ఆనాటి కాలంలోనే మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అందరితో మంచి స్నేహం కలిగి ఉన్న నరేందర్ కవిగా రచనలు కూడా చేశారని గుర్తు చేశారు. ఒకప్పుడు జర్నలిజం వృత్తిలో తక్కువ మంది కొనసాగవారు. ఇప్పుడు అనేక వృత్తిలో కొనసాగుతుండడం సంతోషకరం. కానీ జర్నలిస్టులకు సరైన జీతభత్యాలు లేకపోవడం దుర్భారమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఇలా కొనసాగిస్తూనే మరింత సంపాదన కోసం మరో మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. బాపూజీ వచనాలయంలో కమిటీలో



ఐదుగురికి చోటు కల్పిస్తామని, ప్రెస్ క్లబ్ నుంచి పేర్లు అందజేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టు నరేంద్ర ను గుర్తుంచుకొని 304 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ తమలో ఐక్యత బావాన్ని కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర సోదరులను అభినందించారు.ప్రజాగళం పత్రిక సీఈవో కొక్కు రవికుమార్ ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైరా శేఖర్, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, స్పోర్ట్స్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు సాంబయ్య, కన్వీనర్ మల్లెపూల నరసయ్య, టీయు డబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షుడు రజినికాంత్, ఉపాధ్యక్షుడు బాలు కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే, సీనియర్ పాత్రికేయులు పాకాల నరసింహులు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో గెలాటాలు

## అతిష్టనం తో సంబంధం లేకుండా గ్రామ కమిటీలా !






- అంతే తానే నడిపిస్తున్నట్లు చూపుతున్న మండల అధ్యక్షులు
- ఒకే వర్గానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రచారం
- ఎవరు ఇష్టం వచ్చినట్లు నడవద్దంటూ హెచ్చరించిన జిల్లా పెద్దలు
- ఇప్పటికే గ్రామాలలో ఉనికి కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ
- గ్రామ కమిటీల ఎన్నికలలో పక్షపాతం
- ఏఐసిసి అధ్యక్షులు మందలిచ్చిన తీరు మార్చుకొని నాయకులు
- రోజురోజుకీ పార్టీలో ముసలం అంటూ ప్రచారాలు

అశ్వారావుపేట జనవరి 29 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీ పాలనతో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఇబ్బందులు గురి అయిన సందర్భం తెలిసిన విషయమే ఇటువంటి సందర్భంలో పదేళ్ల పాలన సమయం నందు కష్టకాలం కూడా పార్టీని నమ్ముకొని కార్యక్రమాలను జరుపుకుంటూ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోకుండా ఉండేందుకు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటికీ అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు గట్టి కాలమే ఎదురవుతుందని చెప్పుకోవచ్చు నిజానికి కొందరు వలసవాదుల వల్ల నేటికీ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు ఒదగలేకపోతున్నారు. నియోజకవర్గంలోని కీలక పదవులన్నీ వలసవాదులకి అంటగట్టిన కొందరు సీనియర్ నాయకులు మాత్రం మౌనంగా వహిస్తూ శాలలో అవకాశం ఎదురుచూస్తున్నారు ప్రస్తుతం నియోజకవర్గం లోని వర్గ పోరులుభారీ స్థాయిలో కొనసాగుతున్న కొందరు అంతర్గతంగా ఓ చీకటిఒప్పందాలనుకుదుర్చుకునే పనిలో ఉంటున్నారని తేటతెల్లమవుతుంది.

**నచ్చిన వారికే గ్రామ కమిటీ పదవులు**

నియోజకవర్గం లో ఉన్న ఐదు మండలాలు అయిన అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి. మండలాల్లో ఉన్న గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది ఇటువంటి గ్రామ కమిటీలను వారికి నచ్చిన వారికి మాత్రమే కట్టబెట్టడంతో కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులలో అలజడను మొదలవుతున్నాయి వలసవాదులకే గ్రామ కమిటీ సభ్యులుగా నియమించడం దురదృష్టకరంగా ఉందని కమిటీలు ఎవరు ఆధ్వర్యంలో జరుగుతున్నాయో తేల్చాలని జిల్లా ఏఐసీసీ అధ్యక్షుల వద్ద కూడా ఇటువంటి పంచాయితీ తీసుకెళ్లటం పంచాయితీపై ఆరా తీయడం వంటి కార్యక్రమాలు జరిగినప్పటికీ అన్నీ తానే అన్నట్లుగా వ్యవహరిస్తూ గ్రామాలలోని గ్రామ కమిటీలను నియమించటం నియోజకవర్గం కార్యకర్తలకు ఎలాంటి బాధితులను ఇవ్వకుండా వలస వాదులకు ఇవ్వడం కుట్రపూరితమైన అని దీనిని మంత్రులు వద్దకు తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు పనిచేయాలని సీనియర్ నాయకులు మండల వారికి పిలుపునిచ్చారు.

**గ్రామ కమిటీల పై ఆరా తీస్తున్న జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పథకాలపై కమిటీలు నిర్ణయించినట్లు పార్టీ శ్రేణులు ముందుగానే ప్రకటించినప్పటికీ పలు నియోజకవర్గంలోని నేటికీ కమిటీలను నిర్ణయించే పరిస్థితి లేకుండా పోయింది కానీ అశ్వరావుపేట నియోజకవర్గం దీనికి భిన్నంగా మారింది ఒకే వర్గానికి చెందిన వారికి గతంలో ఇందిరమ్మ కమిటీలుగా నిర్ణయించడం నియోజకవర్గంలో చర్చలకు దారి తీసినప్పటికీ ప్రస్తుతం గ్రామ కమిటీలను సైతం ఆవర్గానికే చెందిన వారికి నిర్ణయించడంతో జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సైతం గ్రామ కమిటీలపై ఆరా తీసి మండల స్థాయి అధ్యక్షులపై సీరియస్ గా హెచ్చరించి ఏ కమిటీలు వేస్తున్నారు మీరు ? ఎవరు వేస్తున్నారు ! ఎవరెవరికి ఇస్తున్నారు ఈ కమిటీలు పేరేంటి? ఒకే వర్గానికి చెందిన వారికి ఇవ్వడానికి గల కారణం ఏంటి? ఎందుకు వేస్తున్నారు పదవులు శాశ్వతం కాదు ఇటువంటి వాటిని దృష్టిలో పెట్టుకొని కమిటీలు నిర్ణయించుకోండి! అని హెచ్చరించినట్లు విశసనీయ సమాచారం. గతంలోని ఇందిరమ్మ కమిటీల పేరుతో కావాలని కొందరు పాత సీనియర్ నాయకులకు పదవులను కేటాయించకపోవడంతో ఇప్పటికే కొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా నడుచుకోవడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది ప్రస్తుతం గ్రామాలలో గ్రామ కమిటీలను ఓ రహస్యంగా తమతైన శైలిలో కమిటీలు నిర్ణయించడం నియోజకవర్గం అంతా ఆ వ్యక్తిపై గరం గా ఉన్నప్పటికీ కమిటీలు నిర్ణయించడంపై ఎవరు ఈ నిర్ణయాలు తీసుకున్నారు ఇటువంటి దానిని అతిష్టనం దృష్టికి తీసుకెళ్లే విధంగా ఉన్నట్లు సమాచారం




## సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్స్ కబడ్డీ జట్టు ఎంపిక



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:–29:సూర్యాపేట జిల్లా కబడ్డీ పురుషుల జట్టు ను ఫిబ్రవరి 2 వ తేదీన ఆదివారం నేరేడుచర్ల పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపికలు నిర్వహించనున్నట్లు సూర్యాపేట జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ భూలోక రావు కన్వీనర్ కర్తయ్య లు ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు...ఫిబ్రవరి 4 నుండి 7 తేది వరకు ఆదిలాబాద్ లో జరగనున్న సీనియర్ పురుషుల రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక చేస్తాం అన్నారు ఇందులో పాల్గొనే క్రీడాకారులు 85 కేజీలా లోపు బరువు కలిగి ఉండాలన్నారు వివరాలకు 9440363324 సంప్రదించగలరని వారు అన్నారు.

## ఊరుకొండపేట ఆంజనేయ స్వామి సన్నిధిలో యూత్ కాంగ్రెస్ నాయకులు



ఊరుకొండ జనవరి 29 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీశ్రీశ్రీ పబ్బాతి ఆంజనేయ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో బుధవారం ఉదయం స్వామివారి అభిషేక పూజలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు తూడి అనిల్ రెడ్డి, జడ్చర్ల అసెంబ్లీ యువజన మాజీ అధ్యక్షులు గంట వంశీధర్ రెడ్డి,యువజన నాయకులు వంశిచారి ప్రత్యేక పూజలో పాల్గొని అభయుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉరుకొండ మండలం కాంగ్రెస్ మాజీ యువజన అధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుంజ ఆదినారాయణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను సన్మానించారు.

## ఎబీవిపి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

చేర్యాల, జనవరి 29 (తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణం ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలో స్థానిక క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రథమ బహుమతి గెలుపొందారు. వీరిని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి మరియు అధ్యాపకులు వెంకటేశ్వర్లు మధు పరశురాములు విద్యాసాగర్ శ్రీధర్ రవి కవిత స్వప్న శ్రీదేవి శ్యాంసుందర్ చంద్రమోహన్ అనూష సంపత్ రేవతి మరియు ఆఫీస్ సిబ్బంది స్వప్న మహేందర్ బాబు అభినందించారు.



## డి టి ఎఫ్ జమ్మికుంట మండల

# నూతన కమిటీ ఎన్నిక స్థానిక..

హుజురాబాద్ జనవరి 29 (తెలంగాణ పత్రిక): జమ్మికుంట బాలుర హైస్కూల్ నందు డి టి ఎఫ్ మండల కౌన్సిల్ సమావేశము. జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు ఏభూషి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకపోతే పరిపాలన కొనసాగదని, ఉద్యోగ ఉపాధ్యాయుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని,వెంటనే పెండింగ్లో ఉన్న 5, డిఏ లను విడుదల చేయాలని, అలాగే పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే పి ఆర్ సి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎం సదానందం మాట్లాడుతూ, ఈమధ్య ఉద్యోగుల వయోపరిమితి పెంచుతున్నట్లుగా పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, అది సరైనది కాదు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచడం వలన యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని పేర్కొన్నారు.ఎన్నికల అధికారిగా డి టి ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి జమ్మికుంట జోన్ బాధ్యులు.ఏబుషి శ్రీనివాస్, మరియు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ ఎం. సదానందం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బి. వేణుమాధవ్ఎస్ ఏ యు పి ఎస్ మా చనపల్లి ప్రధాన కార్యదర్శిగా వి.రాజేందర్ ఎస్ ఏ సోషల్ జడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి ఉపాధ్యక్షులుగాపి. చంద్రశేఖర్, ఎల్ సంపత్, ఎస్ రాగిణి, కె.వెంకట్ రెడ్డి కార్యదర్శులుగా



: టి. హరీష్ కుమార్, జె. వేణుగోపాల్, డి. దేవేందర్, ఏ. తిరుపతి. ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సంపత్ఎస్ ఏ సభ్యులు బి రాజు,అశోక్ జిల్లా కౌన్సిలర్లు ఎం సదానందం, ఎస్ ఏ ,ఏ రాజిరెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ,ఏ. నరహరి ఎస్ ఏ ,బి.ఐలయ్యఎస్ ఏ ,ఎం . శ్రీనివాస్ ఎస్ ఏ ,ఏ జయప్రద ఎస్ ఏ .పి రాజయ్య ఎస్ ఏ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఇల్లందకుంట డి టి ఎఫ్ మండల అధ్యక్షులు ఎస్. సంపత్, ప్రధాన కార్యదర్శి, సి హెచ్ వేణు, జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ సదానందం, సీనియర్ కార్యకర్తలు వి.చంద్రమౌళి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మొగలిగిద్ద మండలాన్ని ఏర్పాటు చేస్తే స్వాగతిస్తాం

### - ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి-మండల డిమాండ్పై ఉధృతం అవుతున్న ప్రజా ఉద్యమం



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గంలోని మొగలిగిద్ద, చించోడు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో మొగలిగిద్ద మండల డిమాండ్ కోసం ఉద్యమించారని కానీ ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తోందని ఆయన తెలిపారు. మండలాలు ప్రకటించకపోతే ప్రజలు ఊరుకోరు,షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడిన ఎమ్మెల్సీనవీన్ రెడ్డి, "మొగలిగిద్ద, చించోడు మండలాలుగా ప్రకటించకపోతే ప్రజలు ఊరుకోరు" అని హెచ్చరించారు. మం డల డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మీడియా వ్యాఖ్యల వీడియోలను కూడా ఆయన విడుదల చేశారు."ఒకప్పుడు మండలాల కోసం ఉద్యమించిన ఎమ్మెల్యే శంకర్ ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మండలాలను ప్రకటించకపోతే ప్రజలు తప్పకుండా ప్రశ్నిస్తారు." అని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద గ్రామానికి వస్తున్న నేపథ్యంలో ఈ డిమాండ్ను నెరవేర్చాల్సిందే. మండలాలను ప్రకటిస్తే, చెరో మండలానికి రూ. 1 కోటి చొప్పున మొత్తం రూ. 2 కోట్ల చెక్కులను వేదికపైనే సీఎం చేతికి ఇస్తాను" అని ఆయన ప్రకటించారు. కళాశాల నిర్మాణంపై ఎమ్మెల్సీ విమర్శలు,షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం అంశంపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం వద్ద నిధులు లేవా? ప్రభుత్వం అనుమతి లేకుండా భవనం నిర్మాణానికి ఎలా చందాలు సేకరిస్తున్నారు?" అని ప్రశ్నించారు. చందాలు ఇస్తున్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారవర్గాలు

## నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోవాలి బిఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:29( తెలంగాణ దినపత్రిక )నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే సున్తా లక్ష్మారెడ్డి నుంచి గ్రామాల్లో తిరుగనివ్వం అంటూ అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ నాయకులు మరి ఆ రోజున కాంగ్రెస్ పార్టీలో ఉండి సునీతమ్మ ద్వారా అనేక రకాల పనులు చేయించుకున్నటువంటి నాయకులే ఈరోజున అనవసరమైన మాటలు మాట్లాడడం సమంజసం కాదని వారు సరైన దూరంలో ప్రోటోకాల్ ప్రకారం తమ హద్దుల్లో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తామీద చేస్తామని ఊళ్లో తిరగనివ్వం అంటే ఊరుకోనడానికి తామేమి గాజులు తుడుకోలేదని ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరును ఉద్దేశించి తన భావోద్వేగానికి గురయ్యారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో తమ వాపును చూసి బలుపు అనుకుంటున్నారని ఆయన దేవ చేశారు. అప్పటి సమయంలో మంత్రిగా ఉన్నప్పుడు మరి కాంగ్రెస్ నాయకులు ఎన్నో రకాల పథకాలు ఎన్నో రకాలుగా లబ్ధి తమ స్వలాభం కోసం చూసుకోలేదా ఈ రోజున మరి కుంభకోణం అంటూ సునీతమ్మ పై అనవసరమైన అబండాలు వేయడం సమంజసం కాదని తాము నోటిని అదుపులో పెట్టుకోవాలని వారు హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో నియోజకవర్గం మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వి.శ్రీకాంత్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 29 (తెలంగాణ పత్రిక): 50 ఏళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం రావడం ఇదే మొదటిసారి. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లాకు చెందిన ఎస్వీ.శ్రీకాంత్ నిన్న ఖమ్మంలో జరిగిన సంస్థ ఐక్యత సభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 నిజామాబాద్ లో జరిగిన సంస్థ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీకాంత్ కు నిన్నటి ఖమ్మం సభలో రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేసిన వారిలో శ్రీకాంత్ మొదటివాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రెండోసారి ప్రధానమైన బాధ్యతలు అప్పగించిన పీడీఎస్.యూ రాష్ట్ర కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. పీడీఎస్.యూ నిర్మాత జార్జిరెడ్డి స్ఫూర్తితో భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉదృతం చేస్తామని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన బలమైన గొంతు వినిపిస్తామని ఆయన తెలిపారు.

## ఎం.జె.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా కాంపాటి సందీప్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 29మాదిగ జర్నలిస్టులను బలోపేతం చేస్తూ లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సూర్యాపేట జిల్లా నూతన సహాయ కార్యదర్శిగా హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన కాంపాటి సందీప్ ను నియమిస్తూ.. ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకట్ రత్నం మరియు పడిశాల రఘు జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు నియామక పత్రాన్ని అందజేశారు. కాంపాటి సందీప్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేస్తానని తెలిపారు. ఎం జె ఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా నాయకుల సూచనల సలహాల మేరకు మాదిగ జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇష్ట రాజ్యాంగ ఇసుక రవాణా..

హుజురాబాద్ జనవరి 29 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలంలోని మానేరు పరివాహక ప్రాంతమైన కోర్కల్, గ్రామంలో ప్రైవేటు వ్యక్తుల ఆజామాషితో ట్రాక్టర్ యజమానులు ఇష్ట రాజ్యాంగ, మానేరు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ, మూడు పువ్వులు, ఆరుకాయలుగా, ఇసుక వ్యాపారాన్ని కన్నుల పండుగగా జరుపుతున్నారు. కోర్కల్ మానేరు తీరం నుండి మైనర్ల డ్రైవర్లుగా, ఫోన్ మాట్లాడుతూ అల్చల్ చేస్తూ, రెడ్డిపల్లి వయా, గన్ముఖల, మల్లన్న పల్లి, కల్వల, కేశపట్నం, హుజురాబాద్ కు ఇసుకను తరలిస్తూ అక్రమార్చనకు తేర లేపుతున్నారు. ఇసుక వ్యాపారం వెనుక అధికారుల కనుసన్నాలలో జరుగుతున్నట్లుగా గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మైనింగ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే మేల్కొని ఇసుక ట్రాక్టర్ల అక్రమ రవాణాను అరికట్టాలని, పకృతి సంపాదనను కాపాడి పకృతి విధ్వంసాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బిఎస్ లత

జనవరి 29 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం :బేటి బచావో%–%బేటి పడవో కార్యక్రమాన్ని ప్రారంబించి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని మిషన్ శక్తి పథకం,మహిళా సాధికారత కేంద్రం,మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద మినీ స్టేడియం పాత బస్సుస్టాండ్ నుండి జిల్లా కార్యాలయ సమూహం వరకు మహిళలు, పిల్లలతో బైక్ మరియు సైకిల్ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బేటి బచావో–బేటి పడవో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంతోపాటు జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ బాల బాలికల లింగ నిష్పత్తి సమానత్వం సాదించేల కృషి చేస్తున్నామన్నారు. బాలికలు అన్ని రంగాలలో రానించలన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ, అందరు చట్టాల పై అవగాహన తో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను తెల్సుకొని సమానత్వం తో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని వివిధ రంగాలలో రాణించిన బాలికలను మహిళలను సన్మానించడం జరిగింది. అదేవిదంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత




జిల్లా కార్యాలయ సమూహం వద్ద మొక్కలు నాటారు .ఈ సందర్భంగా సంతకాల క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు అదనపు కలెక్టర్ బి ఎస్ లత జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి బి నరేష్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ , ఎస్ సి అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కే. రాము , ఐ సి డి ఎస్ సి డి పి వోలు మరియు ఇతర అధికారులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి

# ప్రజా యుద్ధ నౌకపై విమర్శలు

### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్

కొండపాక, జనవరి 29, తెలంగాణ పత్రిక:ప్రజా గాయకులు, ప్రజా యుద్ధ నౌక, తెలంగాణ ఉద్యమకారులు స్వర్గీయ గద్దర్ పై కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన కొండపాక మండలంలోని వెలికట్ట చౌరస్తా వద్ద విలేకరులతో మాట్లాడారు. అణగారిన వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి నిత్యం పేద ప్రజల కోసం ఆట, పాట, మాటలతో ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రజలను చైతన్య పరుస్తూ తన జీవితాన్ని త్యాగం చేసిన గద్దర్ పై తీవ్ర పదజాలంతో బండి సంజయ్ మాట్లాడడం దుర్మార్గమన్నారు. గద్దర్ కు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ లాంటి అవార్డులు ఇవ్వడం ఇప్పటి పార్టీలు అదృష్టంగా భావించాలన్నారు. గద్దర్ కు అవార్డులు ఇస్తే ఆ ప్రభుత్వాలు చరిత్రలో నిలిచిపోతాయని, లేకుంటే విమర్శల పాలవుతాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గద్దర్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, ఆ స్థానాన్ని ఏ అవార్డు భర్తీ చేయలేనిది అన్నారు. ప్రపంచంలోనే గద్దర్ కు ప్రజల్లో ఉన్న స్థానం అన్ని అవార్డులకు మించినదని అన్నారు. 1990లో గద్దర్ పార్టీ స్థాపించి ప్రజల్లోకి వెళ్తే తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చేది కాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ నిర్వహించిన పాత్ర వెలకట్టలేనిది అన్నారు. గద్దర్ కు ఉన్న చరిష్మాతో ఆయన ఆట పాటలతో



ప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలో భాగస్వాములను చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు. ప్రజల్లో గద్దర్ కు ఉన్న ఆదరణ ఏ పార్టీ నాయకులకు దరిదాపుల్లో లేదన్నారు. అలాంటి ప్రజా యుద్ధ నౌకపై నక్సలైట్లతో కుమ్మక్కై బీజేపీ కార్యకర్తలను చంపించారని ఆరోపించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. గద్దర్ పై నక్సలైట్ ముద్ర వేసి పద్మశ్రీ అవార్డును గద్దర్ కు ఇవ్వవద్దని అంటావా అని నిలదీశారు. మీ పార్టీలో చేరి మీ భజన చేసే వాళ్లకే ఈ అవార్డులు ఇస్తారా అని ప్రశ్నించారు. ప్రజల కోసం పనిచేసి జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన గద్దర్ పై ఇలాంటి మాటలు మాట్లాడడాన్ని సమాజం క్షమించదని అన్నారు. ఇప్పటికైనా గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకొని ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో క్షమాపణలు చెప్పేదాకా బండి సంజయ్ ని వదిలి పెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# రాబోయే రోజులన్నీ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ప్రభంజనమే - టైగర్ పురం సంతోష్ కుమార్ సంచలన ప్రకటన..



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక జనవరి 29.ఫిబ్రవరి రెండో వారంలో హైద్రాబాద్ ఉప్పల్ ప్రాంతంలోని ఓ ఫెమాస్ ఫంక్షన్ హల్ లో పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ "మహా సభ"నిర్వహిస్తున్నామని పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ గారు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టైగర్ పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాలలో,జిల్లాలో ఉన్న యూట్యూబ్ న్యూస్ చానల్స్ సీఈఓ,ఛైర్మెన్,ఎండి లు మరియు యూట్యూబ్ న్యూస్ చానల్స్ విలేకరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,ఈ సభలో పలు విషయాలపై చర్చలు ఉంటాయని,పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ యేర్పాటు చేసి సుమారు అరు నెలలు కావస్తున్నా సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలో యూట్యూబ్ న్యూస్ చానల్స్ జర్నలిస్టుల మీద దాడులు, దౌర్జన్యాలు,బెదిరింపులు,హత్య ప్రయత్నాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టయని,జర్నలిస్టుల మీద దాడులు చేయాలంటే భయపడుతున్నారని, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల,ఇతర రాష్ట్రాల పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని జర్నలిస్టుల మీద ఎవరైనా దాడులు,చేసిన వెంటనే స్పందిస్తున్నారు అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు

# నడిపిన 15 మందికి 12,500

### గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 29, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 12,500 వేల రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 15 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి 12,500 వేల రూపాయల జరిమాన విధించారని తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి స్పష్టం చేశారు.

# రజకులపై అగ్రవర్ణ పెత్తానదారుల దాడులను ఖండించండి

## చిటికెన ముసలయ్య పై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

### పున్నం సారయ్య రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం పాల్వంచ రెవెన్యూ పరిధిలోని శ్రీనివాస కాలనీ గ్రామం పక్కన గల 817/1/2 సర్వే నెంబర్లు పట్ట కలిగి ఉన్నటువంటి చిటికెన ముసలయ్య భూమిలో అంతకు నీరు పెట్టేందుకు ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో చేను వద్దకు వెళ్లిన భూమి యజమాని చిటికెన ముసలయ్య పై పాల్వంచకు చెందిన సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, కోటి పల్లి సాయిబాబు,ఆయనకుమారులు రమేష్,మహేష్ వారి అనుసారులు 45 మందిని తీసుకువెళ్లి ముసలయ్యపై కర్రలతో ముకుమ్మడిగా దాడి చేసి కిందపడేసి తొక్కి విచక్షణ రహితంగా కొట్టి, అడ్డు వెళ్లిన కందూరి రాము,తేజ లను కూడా కర్రలతో కొట్టి చంపడానికి ప్రయత్నం చేశారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కు చెందిన వ్యవసాయ



డాక్టర్ తో పంట మొత్తం తొక్కించి ధ్వంసం చేశారు.గత రాత్రి సమయంలో సిసి కెమెరాలు కూడా సముద్రాల సైదులు, సముద్రాల రామకృష్ణ, లు తగలబెట్టినారు. అట్టి విషయమై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గాయాలు పాలైన చిటికెన ముసలయ్యనీ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని, లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని రజాక వృత్తిదారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య డిమాండ్ చేశారు.

# బ్యాంకు లింకేజీ ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలి

### - మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 29 (తెలంగాణ పత్రిక): బ్యాంకులు లింకేజ్ యొక్క టార్గెట్లను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆదేశించారు. కమిషనర్ అశ్రిత్ కుమార్ గారి ఆధ్వర్యంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ సమావేశం బుధవారం నిర్వహిం చారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజులకు సంబంధించిన టార్గెట్లు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత గల సభ్యులకి పిఎం స్వనిధి లోన్ డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. మహిళ శక్తి ద్వారా లోన్లు మన గ్రూపు మహిళలకు అధికంగా అందాయన్నారు. మహిళలు ఆర్థికంగా మరింతగా ఎదుగుటకు పెద్ద ప్రాజెక్టులుగా క్యాంటీన్ బస్సులు పెట్టవచ్చని అందుకు ఆర్టీసీ వారు బస్సులను సైతం ఇస్తారన్నారు. అందుకు కావలసినటువంటి డబ్బులను గ్రూపు సభ్యులు సర్దుబాటు చేసుకోవాలని, బ్యాంకుల నుండి కొంత మొత్తం రుణాలు బ్యాంకు వారు ఇస్తారని తెలిపారు. కేవలం ఎస్ హెచ్ జి లోన్‌లు మాత్రమే కాకుండా డిమాండ్ ఉన్నటువంటి ప్రాజెక్టులను సైతం చేస్తూ ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నారు.మహిళలకు సోలార్ మెగా ప్లాంట్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని సైతం ఇస్తామన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఒక ప్రాజెక్టు కనిపిస్తుందని అక్కడ మహిళల మీరు నూతన ఆలోచనలతో వ్యాపారాలు ప్రారంభించాలన్నారు. మల్కాజ్గిరిలో ఒక మహిళ పూల వ్యాపారంతో దాదాపు 300 మందికి ఉపాధి కల్పిస్తుందని, నాచారంలో శ్రీదేవి హోమ్ ఫుడ్స్ ద్వారా 30 మందికి ఉపాధి ఇస్తుందని ఉదాహరణ వివరించారు. నూతన గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. ఇంటి పన్ను వసూలలో సైతం



ప్రతి ఒక్క ఆర్పి పాల్గొని మీ మీ వార్డులలో పన్నువసూల్ అధిక మొత్తంలో వసూలు అయ్యేలా కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా 90 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మార్చి 31 వరకు తప్పనిసరిగా 100% పన్నువసూలు పూర్తి చేయాల్సిందేనని ఆదేశించారు. నూతన వార్డ్ ఆఫీసర్లను సమన్వయం చేసుకుంటూ ఇంటి పన్ను, నల్ల పన్ను త్వరితగతన వసూలు చేయాలన్నారు. పట్టణ ప్రజల సైతం మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ పనులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఒక్కొక్క బిల్ కలెక్టర్ వారిగా వారికి ఉన్న డిమాండ్ ను బట్టి మార్చి 31 తేదీ వరకు మనకున్నటువంటి సమయాన్నిబట్టి త్వరితగతిన పనులు వసూలు చేసేలా చూడాలన్నారు. బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ బ్యాంకుల నుండి మహిళలకు సులభతరంగా రుణాలు అందేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రేరణ (డీవైఇఇ),శ్రీనాథ్ (ఎఈ), హనుమంత్ రెడ్డి (డీఎంసీ), వెంకట్రావు (జేఏఓ), శ్రీకాంత్ (ఆర్ఓ), బాలకృష్ణ, అజ్మత్ అలీ (ఆర్ఐ లు), సాయి కృష్ణ (టిఎంసి), రమ్య,జ్యోతి(సిఓ లు), ఆర్పి లు,బిల్ కలెక్టర్ లు, వార్డు ఆఫీసర్ లు, ఎల్ఎండి , బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:29: ( తెలంగాణ దినపత్రిక ) మండల కేంద్రమైన శివంపేట లో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న అభివృద్ధిని చూసి భయపడి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక 10 సంవత్సరాలలో వారు చేయలేని పనులను కేవలం 14 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఇలా అయితే తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగైపోతుందని భయపడి వారి పార్టీ ఎమ్మెల్యే సునీత రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను అయోమయానికి గురి చేస్తూ పొంతన లేని మాటలు మాట్లాడుతూ మా నాయకుల పైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు నిజాం ప్రభుత్వంలో రజాకారుల లాగా దాడులు చేస్తాం తిరగనివ్వం అని బెదిరిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని చేతులు ముడుచుకొని కూర్చోరని ఈ సందర్భంగా హెచ్చరించారు ఒకసారి ప్రజలు వద్దని చీకొట్టిన ఇంకా వారి తీరు మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని చిల్లర మాటలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం మీ అంతు చూస్తాం ఖబర్దార్ అని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ సమావేశంలో శివంపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రవి నాయక్ శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ బిజిలిపురం సత్తయ్య కమలయ్య వెంకటేష్ డి కృష్ణ బలవంత రెడ్డి నాగభూషణం ప్రభు లింగం గౌడ్ మెతుకు మల్లేష్ ఈసారపు రాజు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సరిగారి నారాయణ లస్కర్ ఆంజనేయులు నారాయణ గారి యాదగిరి మహమ్మద్ షబ్బీర్ బొట్టు కృష్ణ మణికంఠ గౌడ్ సల్మాన్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలతో నేరాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

### ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి

పెబ్బేరు జనవరి29 ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండల పరిధి బునియాదిపురం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సీసీ కెమెరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని మరియు టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గర సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపినారు.అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సిసి కెమెరాలు బాగా ఉపయోగపడతాయని సీసీ కెమెరాలు ఫుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపినారు.సీసీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని అదే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కూడా ఉపకరిస్తాయి అన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్ తో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపినారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తదనంతరం గ్రామ పెద్దలు నాయకులు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు,విజయ్ గౌడ్,వనం మల్లేష్ యాదవ్, గ్రామ పెద్దలు బాలస్వామి,కురుమన్న, విష్ణు, నాగన్న,శివరాజు,గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్,కురుమన్న యువకులు పాల్గొన్నారు



# ఫిబ్రవరి 2న కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 29: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని . కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ. ఫిబ్రవరి రెండో తారీఖున కుంభం ట్రస్టు ఆధ్వర్యంలో. జిల్లా అందత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి,ఫౌండేషన్ ,శిబిరం లో,మండలం పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలుపాల్గొని, కంటికి సంబంధించిన ఉచిత కంటి వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకొని రావాలని, ఆపరేషన్ అవసరమైతే వెంటనే తీసుకుని వెళ్తారని . ఈ విషయం గమనించాలని, కోరినారు, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు స్థల పరిశీలన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు, కుంభం కీర్తి రెడ్డి, స్థల పరిశీలన చేసినారని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ అధ్యక్షులు కనకల కిష్టయ్య కాసుల వెంకన్న బోల శ్రీనివాస్ గరిసే రవి బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ బత్తిని లింగయ్య యూత్ నాయకులు మై సోల్లా ప్రవీణ్ బత్తిని అరుణ్ బత్తిని నాగేష్ మరియు యూత్ సభ్యులు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అందత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి,ఫౌండేషన్ ,శిబిరం లో,మండలం పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలుపాల్గొని, కంటికి సంబంధించిన ఉచిత కంటి వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత కంటి వైద్య శిబిరానికి



వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకొని రావాలని, ఆపరేషన్ అవసరమైతే వెంటనే తీసుకుని వెళ్తారని .ఈ విషయం గమనించాలని, కోరినారు, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు స్థల పరిశీలన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు, కుంభం కీర్తి రెడ్డి, స్థల పరిశీలన చేసినారని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ అధ్యక్షులు కనకల కిష్టయ్య కాసుల వెంకన్న బోల శ్రీనివాస్ గరిసే రవి బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ తుమ్మల శ్రీనివాస్ బత్తిని లింగయ్య యూత్ నాయకులు మై సోల్లా ప్రవీణ్ బత్తిని అరుణ్ బత్తిని నాగేష్ మరియు యూత్ సభ్యులు ఎన్ ఎస్ యు ఐ సభ్యులు పాల్గొన్నారు

## సోలార్ యూనిట్ స్థాపన కొరకు స్థల పరిశీలన చేసిన డిఆర్డిఓ శ్రీ వివి అప్పారావు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 29:హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామ పంచాయితీ పరిధిలో మహిళా శక్తిలో సోలార్ యూనిట్ స్థాపన స్థలాన్ని డి.ఆర్.డి.ఓ. శ్రీ.వి.వి.అప్పారావ్ పరిశీలించారు .ఇట్టి కార్యక్రమములో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి.లావణ్య ,పంచాయితీ కార్యదర్శి పి.పద్మ, డి.పి.యం.ఐ.బి. లక్ష్మినారాయణ , విధ్యుత్ శాఖ ఏ.ఈ. రాంప్రసాద్, ఏ.పి.యం. స్వరూప రాణి,సి.సి.పరిమిళ,ఆర్.ఐ.షరీఫ్ ,వి.ఆర్.ఏ.శ్రీను ,వి.ఓ.ఏ.సైదులు తదితరులు పాల్గొనారు.

## చెక్కులను పంపిణీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



దుబ్బాక ప్రతినిధి, జనవరి29(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన చాట్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రూపాయలు 60000/- వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డిపల్లి నరసింహారెడ్డికి రూపాయలు 60000/- చెక్కులను బుధవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భం గా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని పేద ప్రజల, ఆరోగ్యం కోసం ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు:పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి




పెబ్బేరు జనవరి29 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు పట్టణంలో 4 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే చౌడేశ్వరి మాత జాతర సందర్భంగా పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి వనపర్తి వెళ్ళు వాహనాల దారి మళ్లించినట్లు స్థానిక ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.పెబ్బేరు సంత బజార్ నుంచి జర్నలిస్ట్ కాలనీ మీదుగా జూరాల ప్రధాన ఎడమ కాలువ వెంట వెళ్లాలని తెలిపారు.ఉత్సవాలు కొనసాగే వరకు అమల్లో ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు

## ఎత్తోండ సహకార సంఘం పాలకవర్గం రద్దు

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 29. కోటగిరి మండల కేంద్రంలోని ఎత్తోండ సహకార సంఘ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతూ, సంఘంలోని రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆరుగురు అధికారులపై వేటు వేస్తూ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 29):రాయికోడ్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయకులు విట్టల్ రాజు పాల్గొన్నారు

## నాగ్వార్ గ్రామం ఆదర్శ గ్రామంగా ప్రకటించిన సీఎంకు,మంత్రికి పాలభిషేకం



రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 29 రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో ప్రజా పాలన 4 పథకాల అమలులో భాగంగా నాగ్వార్ గ్రామం ఆదర్శ గ్రామంగా ప్రకటించిన శుభ సందర్భగా,100 శాతం రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మంజూర్లు చేసిన సందర్భగా సీఎం కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహకు పాలభిషేకం చేయడం జరిగింది మాజీ సర్పంచ్ కళావతి పాండు మాజీ ఉప సర్పంచ్ రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ సొసైటీ డైరెక్టర్ శీను నాయకులు జ్ఞానేశ్వర్ సంగమేష్ విట్టల్ రాజు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పోరాటాల రథసారథి గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ.. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, మీరు అవార్డు ఇవ్వం అని , ఆయన ఒక నక్సలైటని వ్యాఖ్యానించడం, ఒక రాజకీయ నాయకుడిగానా ?, లేదా భారతదేశ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా వ్యాఖ్యానించారో? స్పష్టం చేయాలి. ఎలా మాట్లాడినా పద్మ శ్రీ అవార్డుని భారతదేశానికి సేవ చేసిన, కృషిని బట్టి అవార్డు ఇస్తారు అని అన్నారు. ఒక పార్టీకి అతీతంగా, మరో పార్టీ ఇస్తే తీసుకునే అవార్డు కాదది. దానిని మర్చిపోయి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అలా వ్యాఖ్యానించడం సరైనది కాదు. తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద, పోరు తెలంగాణమా అనే పాటతో, తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వ్యక్తిని, ఆయన చేసిన పోరాట ఫలితంగా, తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. దాని ఫలితమే మీరు ఇప్పుడు కేంద్ర సహాయ హెూం శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. దాన్ని మంత్రి బండి సంజయ్ మర్చిపోయారా?. గద్దర్ కవి, గాయకుడు. ఒక తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు ఉద్యమకారుడుగా, ప్రజా గాయకుడిగా ఉన్న గద్దర్ ను అవమానపరిచే




విధంగా, ఆయన ఒక నక్సలైట్ అని అనడం సిగ్గుచేటు. గద్దర్ నక్సలిజానికి రాజీనామా చేసి, 25 సంవత్సరాల క్రితం అన్ని పార్టీలకు అతీతంగా అంబేద్కర్ భావాజలంతో, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల గౌరవంతో, పోరాటం చేసిన వ్యక్తి గద్దర్. ఆ పోరాటంలో తన శరీరంలో దించిన, వెనుకడుగు వేయకుండా పోరాటం చేసిన వ్యక్తి గద్దర్. ఆయనను విమర్శించే స్థాయి మీది కాదు బండి సంజయ్ అని పేర్కొన్నారు. దీన్ని సామాజిక అధ్యయన వేదిక తరపున ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి, మండల అధ్యక్షుడు చుంచా బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30 హుజూర్ నగర్ పట్టణంలోని వాసవి క్లబ్ వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అమావాస్య రోజు రాఘవేంద్ర సూపర్ మార్కెట్ వద్ద బుధవారం 500 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అమావాస్య రోజు తమ పితృదేవతల పేరున అన్నదానం నిర్వహిస్తే వారి ఆత్మ శాంతిస్తుందని దాతలకు తెలియపరచి స్వర్గస్తులైన వారి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం నిర్వహించినారు ఇకపై ప్రతి అమావాస్య రోజు ఇలాగే పేదలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని హుజుర్నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు ( కొండలు ) కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనితా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పోలిశెట్టి ఝాన్సీ రాణి తిపిరిశెట్టి ప్రవళిక కోశాధికారి కొండాలీలా మరియు సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు పోలిశెట్టి నరసింహారావు ఉప్పల గోపాలకృష్ణ బచ్చు రామారావు మురళి కొండలరావు ప్రవీణు గోపి ఉ



ప్పల రామ్ నరేష్ లోకేష్ తెలియపరిచినారు పేదల ఆకలిని తీర్చే ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులను సామాజిక కార్యకర్త ఆకుల రాము అభినందించినారు

## బాసరలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో

# ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే...

### - రానున్న వసంత పంచమి వేడుకల దృష్ట్యా ముమ్మర ఏర్పాట్లు - భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను సూచించిన స్థానిక ఎమ్మెల్యే



నిర్మల్ జిల్లా బాసర (లోకేశ్వరం) జనవరి 29 (తెలంగాణ పత్రిక):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో త్వరలో నిర్వహించనున్న వసంత పంచమి ఉత్సవాల దృష్ట్యా అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేసారు. ఈ నేపథ్యంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో బుదవారం బాసర ఆలయానికి వెళ్లి వసంత పంచమి ఏర్పాట్లను పరిశీలించారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారి జన్మదినానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు, సిబ్బందిని కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజేష్ బాబు, సాంప్లీ రమేష్, పోగుల రాజేశ్వర్, సతీష్ రావ్, ప్రతాప్ రావు, పట్టే పురం సతీష్ రెడ్డి అన్నెల రాజేశ్వర్, సాయినాథ్, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## మట్టిలో మాణిక్యం వ్యాసరచనలో ప్రతిభ చాటిన ఎస్సై

# స్మార్క్ దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం

### అన్నపురెడ్డిపల్లి సబ్ఇన్స్పెక్టర్ సి హెచ్ చేంద్రశేఖర్


భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 29 (తెలంగాణ పత్రిక):అన్నపురెడ్డి పల్లి: పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అన్నట్లుగా పేదరికం చదువుకి ఏది అడ్డం కాదని అన్నిట్లో ముందుంటూ తనకంటూ శైలిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రజల మన్నన పొందుతూ అవార్డులు రివార్డులు తీసుకోవడంతో నాయకులు సైతం అభినందించే స్థాయికి చేరుకోవటంలో మండల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్రస్థాయిలోని సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో తన ప్రతిభను కనపరిచారు పోలీసుల అమరవీరుల స్మారక దినోత్సవం పురస్కరించుకొని గత సంవత్సరం జరిగిన వ్యాసరచనను భాగంగా హైదరాబాదు




నిర్వహించిన సభా కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు బహుమతులు సైతం అందుకోవడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పోషకాలు.. ఆరోగ్యానికి బాటలు

కరీంనగర్ :వైద్య నిపుణుల సలహా మేరకు ఆహార పద్ధతుల్లో మార్పులు చేసుకుంటున్నారు. నిత్యం భుజించే పదార్థాలకు భిన్నంగా ఆలోచిస్తున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుంటున్నారు. రోగాలతో మందులకు వెచ్చించే సగం డబ్బులతో.. అవి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నారు. 20 ఏళ్ల కిందట కరీంనగర్ టవర్ సర్కిల్లో గింజల దుకాణాలు ఒకటి, రెండు మాత్రమే ఉండేవి. ఇప్పుడు నగరంలో చాలా ప్రాంతాల్లో దుకాణాలు వెలిశాయి. కరీంనగర్, పెద్దపల్లి, గోదావరిఖని, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో దుకాణాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఒకప్పుడు జనాభాలో 5 శాతం మంది మాత్రమే వీటిని తినేవారు. ప్రస్తుతం 40 శాతం మంది ఏదో ఒకటి, రెండు రకాలు కొనుక్కొని వెళ్తున్నారని వ్యాపారి రమేష్ తెలిపారు. కార్బొహైడ్రేట్లకు బదులుగా పోషకాహారంపై దృష్టి సారిస్తున్నారు. కరోనా తర్వాత ఉమ్మడి జిల్లాలో గింజల వినియోగం పెరిగింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వీటిని తింటున్నారు. కాకపోతే ఖర్చు ఎక్కువ కావడంతో సగం మంది మాత్రమే వీటిని తీసుకుంటున్నారు. సామాన్య కుటుంబాలు మాత్రం పేదోడి గింజగా



పేరొందిన వేరుశనగను తింటున్నారు. 20 ఏళ్ల కిందట కరీంనగర్ టవర్ సర్కిల్లో గింజల దుకాణాలు ఒకటి, రెండు మాత్రమే ఉండేవి. ఇప్పుడు నగరంలో చాలా ప్రాంతాల్లో దుకాణాలు వెలిశాయి. కరీంనగర్, పెద్దపల్లి, గోదావరిఖని, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో దుకాణాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఒకప్పుడు జనాభాలో 5 శాతం మంది మాత్రమే వీటిని తినేవారు.

## ఎసిబి వలలో కి చిక్కిన లింగంపేట ఎస్సై

### 12,500 లంచం తీసుకుంటూ నిజామాబాదులో పట్టుబడిన ఎస్సై..



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29.లంచం తీసుకుంటూ లింగంపేట ఎస్సై సుధాకర్ నిజామాబాదు లో ఏసీబీ పోలీసులకు పట్టుబడ్డారు. వాహనాలు అమ్మకాలు కొనుగోలు చేసే వ్యాపారి నుంచి వాహనానికి 12000 చొప్పున లంచం అడిగిన ఎస్సై.. నిజాంబాద్ లోని రుక్మిణి ఛాంబర్ (హనుమాన్ జంక్షన్) ప్రాంతంలో బుధవారం లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా ఏసీబీ పోలీసులకు చిక్కారు. సుధాకర్ కు ముందు గతంలో పనిచేసిన ఎస్సై స్టేషన్ బెయిల్ కోసం లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడిన విషయం తెలిసిందే

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి (2,50,000) ఇచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 29.నూతనకల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయేసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి 2,50,000 రూపాయలు అందిస్తానని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిగౌడ సొసైటీ సంఘ సభ్యులతో అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ సంఘం సభ్యులు బండపల్లి శ్రీనివాస్ గౌడ్, బూడిద మల్లయ్య గౌడ్, మొగుళ్ల శ్రీరాములు గౌడ్,బండ పెల్లి లింగయ్య గౌడ్, మొగుళ్ళ వెంకన్న,బండపల్లి సాయిలు, బండపల్లి సాగర్, బండపల్లి యాదగిరి, మొగుళ్ళ రమేష్, బండ పెల్లి శ్రీరాములు, బత్తిని నారాయణ, బండపల్లి చంద్రయ్య, బండపల్లి చందు, బండి సోమయ్య, బండి మహేష్, ఉడుగుల బుల్లిస్, బండపల్లి సంపత్, బండపల్లి మహేష్,బొల్లెపల్లి ఉపేందర్, పూజల సైదులు,బూడిద వాసు, మారగాని నిఖిల్, పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆర్టీసీ బస్ డీ కొని వ్యక్తికి గాయాలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 29: ప్రయివేటు ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి గాయాలు అయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది హుజూర్ నగర్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 11.30 గంటల సమయంలో గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన సారెడ్డి వెంకట్ రెడ్డి సొంత పని నిమిత్తం మోటార్ సైకిల్ పై హుజూర్ నగర్ కు వచ్చి తిరిగి తన గ్రామానికి వెళ్లుచుండగా మార్గమధ్యలో మణుగూరు డిపోకు చెందిన టి ఎస్ 28టి బి 3324 నెంబర్ గల బస్ డ్రైవర్ గోపాలపురం గ్రామశివారులో వెనుక నుండి ఢీకొట్టగా తలకు, కాళ్ళకు,చేతులకు గాయాలు అయినాయని వెంకట్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అధిక సాంద్రత పత్తిసాగుతో లాభాలు

మంచాల: అధిక సాంద్రత విధానంలో పత్తిసాగు చేస్తే దిగుబడి పెరిగి లాభసాటిగా ఉంటుందని సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రకాంత్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఏ.ఆర్.రెడ్డి రైతులకు సూచించారు. అధిక సాంద్రత విధానంలో సాగు చేసని పత్తి సాగులో క్షేత్ర పరిశీలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ పద్ధతి సాగుతో 20-30శాతం మేర దిగుబడి పెరుగుతుందన్నారు. అనంతరం మంచాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సద స్సులో పత్తి, కంది సాగులో మెలకువలు,